# శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్ర మహామంత్రం

(ప్రతిపదార్థ వివరణ సహితం)

స్వామి కృష్ణదాసు



ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

# శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్ర మహామంత్రం

ప్రతిపదార్థ వివరణ

స్వామి కృష్ణదాస్‌జీ

ప్రచురణ
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
**2003**

**Śrī Vishnusahasranāma Stotra Mahāmantraṁ**

Commentary with Meanings

by
Swamy Krishnadasji

T.T.D. Religious Publications Series No. 118

© All Rights Reserved

First Edition : 1982

Reprints : 2002, 2003 2008

Copies : 5000

Published by
Sri K.V. Ramanachary, IAS
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati - 517 501.

Printed at:

Keerthi Offset,

# ముందుమాట

మహాభారతంలో రెండు ప్రధానమైన సన్నివేశాలు గోచరిస్తాయి. గీతోపదేశ ఘట్టం ఒకటి. విష్ణు సహస్రనామ ఉపదేశం మరొకటి.

గీతోపదేశం భగవంతుడు చేసినది. విష్ణు సహస్రనామం భక్తుడు వల్లించింది.

భగవంతుడుపదేశించిన గీతను అందరూ అర్థం చేసికోలేక పోనూవచ్చు. పాటించలేకా పోవచ్చు. కాని భక్తుడైన భీష్మాచార్యులు ఉచ్చరించిన సహస్ర నామాలను ఎవ్వరైనా, ఎప్పుడైనా, ఏవేళైనా పఠించవచ్చు -- పారాయణం చేయవచ్చు.

ఈ విష్ణుసహస్రనామాలలో ప్రతినామం ఒక్కొక్కటి ఒక మహామంత్రం. వేయినామాల ఈ మహామాలా మంత్ర ప్రయోజనం అనంతం. ఈ విష్ణుసహస్రనామ మహామంత్రాన్ని వైఖరిగా, ఉపాంశువుగా, మానసికంగా -- ఏ రకంగా జపంచేసినా అది భగవత్ శక్తిని లేశమాత్రంగానైనా మనం అర్థం చేసుకోవడానికి వీలౌతుంది. అంతేకాకుండా చిత్తశాంతి, సుఖం లభిస్తాయి.

సర్వమానవాళికీ, జీవరాశికీ, ధన్యత్వాన్ని సిద్ధింపజేసేది ఈ భగవన్నామ జపం ఒక్కటే అనేది పరాశరుల వాక్యం.

'శ్రీ విష్ణుసహస్రనామస్తోత్ర మహామంత్రం' మహాభారతంలోని అను శాసనిక పర్వంలోనిది. దీనిని సంభావించినవాడు వేదవ్యాసమహర్షి.

ప్రతినామానికి, ప్రతిపదార్థ వివరణలతో శ్రీ స్వామి కృష్ణదాస్‌జీ మహరాజ్ ఈ గ్రంథాన్ని వెలువరించారు.

ఇదే గ్రంథాన్ని ఇంతకుముందే ఒకసారి ముద్రించి వెలువరించాము. అయినా మలిముద్రణ అవసరమయింది. అదే ఇది. అందుకోండి. ఆస్వాదించండి.

కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

# స్వామిజీ పరిచయవాక్యాలు

శ్రీ మహావిష్ణువు పాదతలంనుంచి ఉద్భవించిందీ, జహ్ను మహర్షికి కుమార్తెగా పరిగణింపబడ్డదీ, పరమ పవిత్రమైనదీ 'గంగ'.

జీవితమంతా యౌవనుడుగానే ఉండేటట్టూ, తన్ను తాకిన వృద్ధులకు కూడా యౌవనం ప్రాప్తించేటట్టూ వరం పొందిన మహానుభావుడు 'శంతన' మహారాజు.

ఆ దివ్యదంపతులకు, గంగాశంతనులకు, జన్మించినవాడు దేవవ్రతుడు. ఆయనే, అనంతరకాలంలో భీష్ముడుగా, సర్వవిద్యావిశారదుడుగా, సర్వ ధర్మజ్ఞుడుగా, మహారథుడుగా, కురుపితామహుడుగా ప్రసిద్ధికెక్కాడు.

అయినా ఆయన పుట్టినప్పటినుంచి గిట్టేవరకు, ప్రపంచదృష్టిలో, ఒక్కక్షణమైనా సుఖపడలేదు; శాంతి ననుభవించలేదు.

పుట్టిన కొన్ని క్షణాలలోనే, ఆయన, తండ్రికి దూరం కావలసి వచ్చింది. పిన్నవయసులోనే, 'పెళ్ళిచేసుకోను' అని, భీషణమైన ప్రతిజ్ఞ చేయవలసివచ్చింది. యువరాజై కూడా, రాజ్యాధికారాన్ని శాశ్వతంగా త్యజించవలసి వచ్చింది.

ఆ పైన, తను కన్నవారు లేకపోయినా, తన తమ్ముల మనుమలను- నూట ఐదుగురు రాకుమారులను - పెంచి పోషించవలసిన బాధ్యత ఆయనమీద పడ్డది. వారిలో ఐదుగురు మాత్రమే తనమాట వినేవారు; ధర్మపరులు, ధర్మరాజాదులు. మిగిలిన నూరుమందీ, అవసరానికి ఆయన్ని ఉపయోగించుకునే అధర్మమూర్తులు; దుర్యోధనాదులు.

దుర్యోధనాదులు ధర్మరాజాదులను మొదటినుంచీ ద్వేషిస్తూ ఉండే వారు. అమితంగా పీడిస్తూ ఉండేవారు. అవకాశం దొరికినప్పుడల్లా అవమానిస్తూ ఉండేవారు. అంతేకాదు; వారిని హతమార్చటానికి కూడా

అనుక్షణం ప్రయత్నిస్తూనే ఉండేవారు. అదంతా గ్రహిస్తూకూడా, ఆయన యేమీ చేయలేక పోయేవాడు.

* * *

'అన్నదమ్ములు అనురాగంతో మెలగాలి' అని హితబోధ చేసినప్పుడల్లా, ఆయన్ని, దుర్యోధనాదులు అతి చులకనగా చూసేవారు. 'నువ్వు పాండవ పక్షపాతివి' అని, ముఖంయెదుటే అనేవారు.

అలాగే, అనేక సందర్భాల్లో, 'అది ధర్మం', 'ఇది అధర్మం' అని చెప్పినప్పుడల్లా, తనకంటె తక్కువ వారిచేత, పిన్నవారిచేత, ఆయన, నిశితంగా విమర్శింప బడేవాడు; దూషింపబడేవాడు.

* * *

అనురాగంవల్లా, అజ్ఞానంవల్లా, పుట్టినప్పటినుంచి 'ధర్మం' పట్ల గ్రుడ్డి వాడుగా బ్రతుకుతున్న ధృతరాష్ట్రునకు, ఆయన, అనేక ఘట్టాల్లో ధర్మప్ర బోధం చేశాడు; కాని, అదంతా 'బూడిదలో పోసిన పన్నీరు' అయింది.

* * *

పాంచాల దేశాధీశ్వరుని కుమార్తెను, పరమ పతివ్రత అయిన ద్రౌపదిని, ఆమె మరుదులు, సిగ్గూ ఎగ్గూ లేకుండా, నిండుసభలో, తన సమక్షాన, నీచాతి నీచంగా పరాభవించటానికి పూనుకున్నప్పుడు, ఆయన నిస్సహాయుని మాదిరి, నిర్వీర్యునిమాదిరి, నిర్జీవ ప్రతిమమాదిరి ఉండిపోవలసివచ్చింది.

* * *

ధర్మరాజాదులు, దుర్యోధనాదుల చేత మోసగింపబడి, తమ రాజ్యాన్ని కోల్పోయినప్పుడు, దిక్కులేనివారివలె అరణ్యవాసానికి వెళ్ళబోతున్నప్పుడు కూడా ఆయన, సాక్షిమాత్రుడుగానే ఉండిపోయినాడు. ఆ అకార్యాన్ని వారించలేక పోయినాడు.

* * *

తనకు ఆరాధ్యదేవత, తన ప్రాణానికి ప్రాణం అయిన శ్రీకృష్ణుని, తన మనుమలు, తన కళ్ళయెదుట బంధించటానికి ఉద్యుక్తులైనప్పుడు, అది ఘోరాపచారమనీ అనర్థదాయకమనీ తెలిసికూడా, వారిని విరోధించలేక పోయినాడు; సామర్థ్యం ఉండికూడా అసమర్థునిమాదిరి ఉండిపోయినాడు.

తన చేతుల్లో పెరిగిన పాండవ-కౌరవుల మధ్య - ధర్మా ధర్మ స్వరూపాల మధ్య - భీషణ సంగ్రామం జరిగినప్పుడు, ఉభయవర్గాలు మారణ హోమానికి పూనుకున్నప్పుడు, అధర్మపరుల అన్నంతిన్న కారణాన, ధర్మపరుల నెదిరించవలసిన దుర్గతి ఆయనకు సంభవించింది. ధర్మస్వ రూపుడే అయిన వాసుదేవుడు అండగాఉన్నవారితో యుద్ధం చేయవలసి వచ్చింది.

* * *

ఆ యుద్ధంలో కూడా.........

ఆయన, శక్తి వంచనలేకుండా పోరాడుతున్నా, దుర్యోధనాదు లాయన్ని అనరానిమాట లనేవారు. ఆయన హృదయాన్ని అమితంగా, గాయపరచేవారు.

* * *

'నేను పాండవ సేనను మాత్రమే నిర్మూలిస్తాను' అని, ఆయన యుద్ధారంభంలోనే దుర్యోధనునకు చెప్పాడు. తను పెంచి పోషించినవారిని నిర్జించటం ఆత్మహత్యాసదృశమని భావించటమే ఆ నిర్ణయానికి మూలం. ఆ తరువాత, సంగరరంగంలో, పాండుపుత్రులు, ఆయనమీద, ప్రాణాలు తీసే బాణాలు వదిలినా ఆయన, తన నిర్ణయాన్ని మార్చుకోలేదు; వారిమీద ఒక్క అస్త్రాన్నికూడా ప్రయోగించలేదు.

తనమీద పగబట్టిన ఒక పడుచు, శిఖండిగా మారి, తన మీద శరవర్షం కురిపిస్తుంటే, 'ఆడుదాని మీద అస్త్రం ప్రయోగించరాదు' అన్న ధర్మానికి కట్టుబడి ఆయన 'అస్త్ర సన్యాసం' చేశాడు. అదే అదనుగా తీసుకుని అర్జునుడు వదిలిన బాణాలకు తనప్రాణాలను ఒప్పచెప్పాడు.

* * *

అంతిమ క్షణాల్లో అయినా, ఆయన అనుభవించిన సుఖ మేమీలేదు. ఆయనకు బాణాలే 'పడక' అయినై. బాణాలే 'తలగడ' అయినై. అదీ ఆయన 'అదృష్టం'.

అయినా, ఆ మహానుభావుడు అన్నిటినీ సహించాడు. ఏ పరిస్థితి లోను చికాకుపడలేదు. బాధపడుతున్నట్లు కనిపించలేదు. 'ఏది ఎలా జరగాలో అలాగే జరుగుతోంది' అన్న దృఢాభిప్రాయం కలవానిమాదిరి ప్రశాంతచిత్తంతో ఉన్నాడు.

* * *

ఇదీ; భీష్మాచార్యుని గురించి, మహాభారతం మనకు చెప్పే సంగ్రహ గాథ.

భీష్మాచార్యుని పుట్టువు విశిష్టమైనది. తెలివితేటలు అపారమైనవి. పదవి గొప్పది. ఐశ్వర్యం అంతులేనిది. బలపరాక్రమాలు అసామాన్యమైనవి. అయినా, అవేవీ ఆయనకు తోడ్పడలేదు. ఆయన, ఆజన్మాంతం కష్టాల తోనే కాపురం చేయవలసి వచ్చింది. దానికి కారణం.... పూర్వజన్మలో, ఆయన, అష్ట వసువులలో పెద్ద వాడుగా - ద్రోణుడనేవాడుగా - ఉండి, వసిష్ఠమహర్షిపట్లా, ఆయనదైన నందినీ ధేనువుపట్లా సలిపిన అపచారం; దాని ఫలితంగా ఆయన పొందిన శాపం.

దీన్ని బట్టి......

'పూర్వజన్మలలో చేసిన పుణ్యపాపాలు ఆధారంగా, మనం, ప్రస్తుత జన్మలో సుఖంగాని కష్టంగాని అనుభవిస్తూ ఉంటాం' అన్న జ్ఞానం మనకు రూఢి అవుతుంది. అది, 'తిరుగులేని సత్యం' అని తేలిపోతుంది.

ఆ పైన..........

'భీష్మాచార్యుడు అంతులేని కష్టాలనుభవించాడు కదా! అవన్నీ సహించుకునే శక్తి ఆయన కెక్కడనుంచి వచ్చింది?' అది కూడా మనం తెలుసుకుతీరాలి.

భీష్మాచార్యుడు పరమభక్తుడు. శ్రీకృష్ణుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే అన్న అచంచల విశ్వాసం ఆయనకు మొదటినుంచీ ఉంది. అందుకనే, ఆయన శ్రీకృష్ణుని ఆశ్రయించాడు. శ్రీకృష్ణసేవకే తన జీవితాన్ని అంకితం చేసుకున్నాడు.

అంతే కాదు. ఆయన, శ్రీకృష్ణునిలో విశ్వమంతటినీ ప్రత్యక్షంగా చూశాడు. విశ్వమంతటా నిండిఉండే శ్రీకృష్ణతేజాన్ని అనుక్షణం దర్శించుకుంటూనే ఉన్నాడు.

ఆయన శ్రీకృష్ణుని స్మరించని ముహూర్తమంటూ లేదు. శ్రీకృష్ణుని భక్త వాత్సల్యాన్ని చవిచూడని క్షణమంటూ లేదు.

అది కారణంగానే, ఆయన ఎంతటి కష్టాన్నయినా సహించుకోగలిగాడు. అదే, ఆయనకు భగవంతుడు ప్రసాదించిన వరం.

సహనానికి ఫలితం శాంతి. అది 'పరమానంద' రూపంలో ప్రాప్తిస్తుంది. అది కూడా భీష్మాచార్యుని జీవితంలోనే మనకు కనిపిస్తుంది.

* * *

అంతిమ క్షణాల్లో, ప్రాణోత్క్రమణ సమయానికి ఎదురుచూస్తూ ఉన్న ముహూర్తంలో, ఆయనకు పరమోత్కృష్టమైన అభిలాష కలిగింది. ఏమని? 'నా హృదయాధిష్ఠాన దేవత అయిన శ్రీకృష్ణుని సన్నిధిలో ప్రాణంవదిలితే బాగుండును' అని. 'ఆయన్ని తుదిసారిగా దర్శించుకుని అమృతత్వాన్ని సిద్ధింపజేసుకోవాలి' అని. ఆ వెంటనే, ఆయన, శ్రీకృష్ణుని దివ్యతేజాన్ని మనసారా స్మరించుకున్నాడు. ఆయన మహద్విభూతి నంతనూ ఒక్కసారి తన హృదయఫలకాన చిత్రించుకున్నాడు. అనంత రూపాలతో, అనంత గుణాలతో, అనంతైశ్వర్యంతో, అనంత నామాలతో భాసించే ఆ అనాదినిధనుని, అమృతస్వరూపుని, త్రికరణ శుద్ధిగా స్తుతించటం మొదలుపెట్టాడు. చివరకు........

'వాగ్ యజ్ఞే నార్చితో దేవ ప్రీయతాం మే జనార్దన'

'తండ్రీ! నేను పలిపిన వాగ్రూప యజ్ఞాన్ని గ్రహించి, నా పట్ల ప్రసన్నుడవు కావలసింది' అని బ్రతిమాలుకున్నాడు._

అంతే. తత్‌క్షణమే, ఆ దివ్యసుందర విగ్రహుడు, పీతాంబర సుశోభితుడు, వనమాలా విభూషితుడు, శ్రీవత్స లాంఛనుడు, కరుణాసముద్రుడు, దీనజన బాంధవుడు, భక్తవత్సలుడు ఆయన యెదుట సాక్షాత్కరించాడు; ఆయనకు పరమానందాన్ని ప్రసాదించాడు.

* * *

ఆ విధమైన ఆనందాన్ని అనుభవించే అర్హత మన అందరికీ ఉంది. అది మన జన్మహక్కు. అందులో, స్త్రీ పురుష భేదంగాని, వర్ణ భేదంగాని, వయోభేదం గాని, చివరకు, శ్రీమంతులు, దరిద్రులు అన్న భేదంగాని యేమీ లేదు. కాకపోతే, దానికి ప్రధానంగా కావలసినవి భక్తి-శ్రద్ధా అనేవి రెండే. ఆ రెండూ ఉంటే, ఆత్మ సాక్షాత్కార మనేది పరమ లక్ష్యంగా ఉంటే, యెవ రేవిధమైన సాధన చేసినా కృతార్థులై తీరుతారు. నామ రూపాత్మకమై, ప్రపంచమంతటా నిండిఉండే ఆ భగవత్‌శక్తిని దర్శించ కోగలుగుతారు. పరమానందాన్ని అనుభవించ గలుగుతారు; పరమ పదాన్ని పొందగలుగుతారు. ఆ అదృష్టాన్ని మనందరికీ అందించేదే.......

'శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర మహామంత్రం'

ఓమ్ తత్ సత్.

[ఈ మహామంత్రానికి సంబంధించిన వివరాలు 'మహామంత్రావిర్భావం-మాహాత్మ్యం' అన్న శీర్షిక క్రింద ఉన్నై.]

# మహామంత్రావిర్భావం - మాహాత్మ్యం

[హైదరాబాదులోని శ్రీమన్నామ సంస్థానంలో జరిగిన
'ముక్కోటి మహామంత్ర జప యజ్ఞ' సందర్భంలో స్వామిజీ ప్రసంగం]

ఏ నామాన్ని మననం చేసుకోవటం ద్వారా మానవులు, జనన-మరణ రూపమైన సంసారసాగరాన్ని తరిస్తారో, ఆ దివ్యనామాన్ని 'మంత్రం' అంటారు. ఆటువంటి నామాలు, 'శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం'లో ఒక వెయ్యి ఉన్నై. ఇదొక మాలా మహామంత్రం.

వాగ్రూపం ధరించిన భక్తి, 'స్తోత్రం' అనిపించుకుంటుంది. శ్రీ ఆదిశంకర భగవత్పాదులు దాని లక్షణాన్ని వివరిస్తూ......

నమస్కార స్తథాశీశ్చ సిద్ధాంతోక్తిః పరాక్రమః,
విభూతిః ప్రార్థనాచేతి షడ్విధం స్తోత్రలక్షణమ్.

అని సెలవిచ్చారు. అంటే--నమస్కారం, ఆశీర్వాదం, దృఢాభిప్రాయ ప్రకటన, అనంతశక్తి నిరూపణ, దివ్యైశ్వర్య వివరణ, ప్రార్థన అనే లక్షణాలు కలదై ఉంటుంది' అని సిద్ధాంతీకరించా రన్నమాట. ఆ విధమైన అనేక లక్షణాలతో శోభించేది, 'శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రమ్'.

* * *

నామ రూపాత్మకమైన ప్రపంచాన్నంతటినీ సృష్టించి, అందులో ప్రత్యణువులోనూ ప్రవేశించి ఉండేవాడు 'విష్ణువు.' అందుకనే ఆయన్ని 'విశ్వం' అన్నారు. అసలు విష్ణువు అంటేనే, 'సర్వత్రా వ్యాపించి ఉండేవాడు' అని అర్థం. ఆ యథార్థాన్నే.....

'ఈశావాస్య మిదం సర్వమ్' అనీ, 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అనీ ఉపనిషద్వాణి ఉద్ఘోషిస్తోంది.

అదే విషయాన్ని.........

జ్యోతింషి విష్ణుర్ భువనాని విష్ణుర్,
వనాని విష్ణుర్ గిరయో దిశ శ్చ,
నద్య స్సముద్రాణి స ఏవ సర్వమ్.........

అని, విష్ణుపురాణం వివరించింది. దాన్ని బట్టి, సూర్యచంద్రాదులలోని తేజస్సు, చతుర్దశభువనాలు, వనాలు, పర్వతాలు, దశదిశలు, నదులు, సముద్రాలు ఇవీ అవీ అని యేమిటి; 'సర్వం' ఆయన రూపమే అని తేలుతోంది.

అయితే, ఆయన ప్రత్యేక లక్షణా లేమిటి?

ఆయన ప్రపంచాన్ని సృష్టిస్తాడు. పోషిస్తాడు. తిరిగి తనలో లీనం చేసుకుంటాడు.

అన్ని ప్రాణులలోను అంతర్యామిగా ఉంటాడు. సర్వజీవులకు ఆశ్రయ మిస్తాడు; సంరక్షకుడుగా ఉంటాడు.

సర్వజీవుల దోషాలను నిర్మూలిస్తాడు. వారిదైన భీతిని తొలగిస్తాడు.

సర్వధర్మాలకు ఆధారభూతుడుగా, సర్వోత్కృష్టుడుగా ఉంటాడు. ఆర్తత వార్జించుకున్న ప్రాణులకు మోక్షాన్ని ప్రసాదిస్తాడు.

సంగ్రహంగా, ఇదీ, ఆయన్ని గురించి ఉపనిషత్తులు మనకు తెలిపే విషయం. ఇన్ని మహోత్కృష్ట గుణాలు కల ఆయన్ని, మహర్షులు, 'భగవానుడు' అన్నారు. సమగ్రమైన ఐశ్వర్యం, పరాక్రమం, యశస్సు, శ్రీ, జ్ఞానం, వైరాగ్యం అన్నవి ఆయన 'సొత్తు'; అన్నారు.

విష్ణుపురాణం ఆయన్ని గురించి చెబుతూ ......

ఉత్పత్తిం ప్రళయం చైవ భూతానా మాగతిం గతిం,
వేత్తి విద్యా మవిద్యాం చ ...

అంటోంది. అంటే......ఎప్పుడు ప్రపంచాన్ని సృష్టించాలి, ఎప్పుడు ప్రళయాన్ని కల్పించాలి, భూతాల రాకపోకలు ఎప్పుడు ఎలా జరగాలి అన్న విషయాలూ,

జ్ఞానాజ్ఞానాలకు సంబంధించిన సర్వవిషయాలూ ఆయనకు తెలుసునన్న మాట. 'ఆయనకు తెలుసు' అనటంకంటె, 'ఆయనకే తెలుసు', అనటం సమంజసం. దేవికంటే, ఆయనంతవాడు మరొకడు లేడు కాబట్టి.

'ఏకమేవా(అ)ద్వితీయమ్' అని కదా శ్రుతులు ఘోషిస్తున్నది!

అటువంటివాణ్ణి దర్శించుకోవటం సామాన్యులకు సాధ్యమౌతుందా? కాదు. అలా అని ఊరుకోవటానికి వీలుందా? లేదు. దేనివల్ల?

ఎన్నికోట్ల జన్మలలోనో చేసుకున్న పుణ్యకర్మల ఫలంగా మనకు ఈ మానవ జన్మ లభించింది. దీన్ని, మనం, సద్వినియోగం చేసుకోవాలి. అంటే, ఈ మానవజన్మలోనే, మాధవుని చేరుకోవటానికి ప్రయత్నించా లన్న మాట. అలా ప్రయత్నించని పక్షంలో, మనం పశువులకంటె హీనుల మనిపించుకుంటాం. తిరిగి మానవజన్మను పొందే అర్హతను కోల్పోతాం. ఆ దుర్గతి కలగకుండా ఉండటానికే మనం శాయశక్తులా కృషిచేయాలి.

ఆ విధమైన కృషిని 'సాధన' అంటారు. ఆ సాధనకు మూలమైన ప్రేరణను 'ముముక్షుత్వం' అంటారు. అయితే, ముముక్షుత్వం అంటే యేమిటి?

అహంకారాది దేహాంతాన్ బంధా నజ్ఞాన కల్పితాన్,
స్వ స్వరూపావ బోధేన మోక్తు మిచ్ఛా ముముక్షుతా.

అన్నారు, శ్రీ శంకర భగవత్పాదులు.

మన నిజస్వరూపం యేమిటి? శాశ్వతమైన పరమానందం. కాని, అజ్ఞాన వశాత్తు, మనం దాన్ని మరచిపోయి, పాంచభౌతికమైన యీ శరీరమే 'మనం' అనుకుంటున్నాం. అది కారణంగా ఎన్నో బాధలు పడుతున్నాం. ఆ బాధలనుంచి బయటపడి, మన నిజరూపాన్ని మనం తెలుసుకోవాలని కోరటమే 'ముముక్షుత్వం'. దాని పర్యవసానమే 'మోక్షం'; అంటే, దుఃఖ నివృత్తి - శాశ్వతసుఖప్రాప్తి అన్న మాట.

ఆ విధమైన మనఃస్థితి నలవరచుకోవటానికి అనేక మార్గాలున్నై. వాటి అన్నిటిలోకి విశిష్టమయినదీ, సులభమయినదీ 'భక్తి' మార్గం. ఆ విషయాన్నే, ఆది శంకరులు....

'మోక్షకారణ సామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ' అని ఉద్ఘాటించారు.

అయితే, 'భక్తి' అంటే యేమిటో యిప్పుడు, మనం కొద్దిగా తెలుసుకోవాలి.

స్వ స్వరూపానుసంధానం భక్తి రిత్యభిధీయతే.

అని సూత్రీకరించారు; నారదమహర్షి. దాన్ని బట్టి, జీవాత్మను పరమాత్మతో చేర్చటమే 'భక్తి' అని తెలుస్తోంది.

సర్వోపాధి వినిర్ముక్తం తత్పరత్వేన నిర్మలం,
హృషీకేణ హృషీకేశ సేవనం భక్తి రుచ్యతే.

అని, నారద పాంచరాత్రంలోనూ,

అన్యాభిలాషితా శూన్యం జ్ఞానకర్మాద్యనావృతం,
ఆనుకూల్యేన కృష్ణానుశీలనం భక్తి రుత్తమా.

అని, "భక్తిరసామృత సింధువు" లోనూ విశదీకరింపబడి ఉంది.

"మన ఇంద్రియాలన్నిటి ద్వారా, ఇంద్రియాలకు అధిపతి అయిన పరమాత్మను సేవిస్తూ ఉండటమే, 'భక్తి' అనిపించుకుంటుంది. జ్ఞాన కర్మాదులవేపు మనసును పోనీయకుండా, శ్రీకృష్ణుని సంతృప్తిపరచటమే లక్ష్యంగా చేసే సాధన ఉత్తమభక్తిగా పరిగణింపబడుతుంది."

అన్నదే వాటి తాత్పర్యం.

* * *

ఉపాధిగతుడై ఉన్న పరమాత్మనే, 'జీవుడు' అంటాం. అటువంటి జీవులు అనంతంగా ఉంటై. అంటే, ఆ పరమాత్మ, ప్రపంచమం దంతటా ఉన్న అన్ని ఉపాధులలోనూ, జీవరూపంలో ఉన్నాడన్న మాట. దానివల్ల

అన్ని ప్రాణులలోనూ ఉండేవాడు ఆయన ఒక్కడే అని తేలుతోంది. ఆ సత్యాన్నే......

'ఏకో దేవః సర్వభూతేషు గూఢః' అని ఉపనిషత్తులూ,

'క్షేత్రజ్ఞం చా పి మాం విద్ధి సర్వక్షేత్రేషు......' అని శ్రీకృష్ణ పరమాత్మా వ్యక్తపరచటం జరిగింది.

ఐతే, యిప్పుడు మన కర్తవ్యమేమిటి? సర్వత్రా వ్యాపించిఉన్న ఆ పరమాత్మను, శ్రీమహావిష్ణువును, ఈ సహస్రనామ స్తోత్రరూపంలో ఉన్న 'మహా మంత్రం' ఆధారంగా గుర్తించటానికి ప్రయత్నించటం' అంతే. మనలో, భక్తి అనేది దృఢంగాఉంటే, తప్పకుండా సఫలమనోరథులమవుతాం. అందులో సందేహమేమీ లేదు.

'శ్రీ విష్ణు సహస్రనామస్తోత్రం' అనే మహామంత్రం, శ్రీమన్మహాభారతంలో, అనుశాసనపర్వంలో ఉంది. దాన్ని సంభావించినవాడు, వేద వ్యాసమహర్షిగా ప్రసిద్ధికెక్కిన శ్రీకృష్ణద్వైపాయనుడు.

మహాభారత యుద్ధకాలంలో, ఒకవంక, కురుపితామహుడైన భీష్మాచార్యుడు, ప్రాణోత్క్రమణ సమయానికి ఎదురుచూస్తూ, అంపశయ్యమీద ఉన్నాడు. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే అయిన శ్రీకృష్ణుని దర్శనంకోసం తహతహ లాడుతున్నాడు.

మరొకవంక, యుధిష్ఠిరుడు, తన రాజ్యకాంక్ష కారణంగా యుద్ధం జరిగిందనీ, అందులో, తన గురువులూ బంధువులూ మిత్రులూ అన్యాయంగా మరణించటం సంభవించిందని భావించి, అమితవేదన ననుభవిస్తున్నాడు; పాపభీతితో కుమిలిపోతున్నాడు.

అదంతా గ్రహిస్తూఉన్న శ్రీ కృష్ణభగవానుడు, తన పరమభక్తుడైన భీష్మాచార్యునకూ, ధర్మమూర్తి అయిన యుధిష్ఠిరునకూ ఏకకాలంలో మన శ్శాంతి చేకూర్చాలని నిశ్చయించుకున్నాడు. అది కారణంగానే, ధర్మజుని తీసుకుని భీష్మాచార్యుని వద్దకు వెళ్ళాడు.

శ్రీకృష్ణుని ఆగమనాన్ని గ్రహించి, భీష్ముడు ఆనందపరవశుడైనాడు. శ్రీకృష్ణుని భక్తవాత్సల్యాన్ని అమితంగా ప్రశంసించాడు. ఆపైన, ఆయన ఆదేశానుసారం, ఆయన ప్రసాదించిన శక్తి ఆధారంగా, పాండవాగ్రజునకు అనేక ధర్మాలు బోధించాడు. ఆయన ఆవేదనను ఉపశమింప చేయటానికి ప్రయత్నించాడు.

కాని, ధర్మజునకు సంపూర్ణమైన సంతృప్తి కలగలేదు. తన గురుదేవుని ద్వారా తాను తెలుసుకోవలసిన 'అసలు విషయ' మేదో మిగిలిఉన్నదన్న అభిప్రాయం ఆయన్ని బాధిస్తూనే ఉంది. అది కారణంగానే, ఆయన, సర్వధర్మజ్ఞుడైన భీష్మాచార్యుని ఉద్దేశించి ... ...

1. 'కి మేకం దైవతంలోకే' : ప్రపంచమంతటికీ యేకైక ఆరాధ్యదేవత యెవరు?
2. 'కిం వా ప్యేకం పరాయణం' : ప్రాణికోటికి యేకైక పరమలక్ష్యం యేమిటి?
3. 'స్తువంతః కం ప్రాప్నుయుః మానవాః శుభం' : ఎవరిని స్తుతించటం ద్వారా మానవులకు మేలు కలుగుతుంది?
4. 'కమర్చంతః ప్రాప్నుయుః మానవాః శుభం' : ఎవరిని అర్చించటం ద్వారా మానవులకు సుఖం-శాంతీ లభిస్తై?
5. 'కోధర్మః సర్వధర్మాణాం భవతః పరమోమతః' : మీ అభిప్రాయంలో, ధర్మాలన్నిటిలోకీ విశిష్టమైన ధర్మం ఏమిటి?
6. 'కిం జపన్ ముచ్యతే జంతుః జన్మసంసార బంధనాత్' : ఏ మంత్రాన్ని జపించడంద్వారా ప్రాణికోటి, జనన-మరణ రూపమైన సంసారం నుంచి విడివడ గలుగుతుంది?

అని, ఆరు ప్రశ్నలు వేశాడు. వాటికి సమాధానంగా భీష్మాచార్యుల వారు యిలా సెలవిచ్చారు.

మొదటి ప్రశ్న :

ప్రపంచమంతటికీ యేకైక ఆరాధ్యదేవత యెవరు?

సమాధానము :

పవిత్రాణాం పవిత్రం యో మంగళానాం చ మంగళం,
దైవతం దేవతానాం చ భూతానాం యో (అ)వ్యయః పితా.

తాత్పర్యం :

పవిత్రమైనవాటన్నిటికి పవిత్రతను చేకూర్చే పరమ పవిత్రుడూ, సర్వ శ్రేయాలకు మూలమైనవాడూ, దేవతలందరకు దైవతమైనవాడూ, ప్రాణికోటికి తండ్రీ అయిన శ్రీమహావిష్ణువే ప్రపంచమంతటికీ యేకైక దైవతం.

రెండవ ప్రశ్న :

'ప్రాణికోటికి ఏకైక పరమలక్ష్యం యేమిటి?'

సమాధానం :

పరమం యో మహత్తేజః పరమం యో మహత్తపః,
పరమం యో మహద్ బ్రహ్మ పరమం యః పరాయణమ్.

తాత్పర్యం :

పరమతేజస్స్వరూపుడూ, సర్వనియామకుడూ, సర్వవ్యాపకుడూ, సర్వేశ్వరుడూ, పరమాత్మా అయిన శ్రీ మహావిష్ణువే ప్రాణికోటి అంతటికీ ఏకైక లక్ష్యం.

మూడవ ప్రశ్న :

'ఎవరిని స్తుతించటం ద్వారా మానవులకు మేలు కలుగుతుంది?'

సమాధానం :

జగత్ ప్రభుం దేవదేవ మనంతం పురుషోత్తమం,
స్తువ న్నామ సహస్రేణ పురుషః సతతోత్థితః.

తాత్పర్యం :

ముల్లోకాలకు ప్రభుడూ, దేవతలకు కూడ దైవతమైనవాడూ, ఆది మధ్యాంతరహితుడూ అయిన పరమపురుషుని, అయనవైన అనంతనామాల ద్వారా స్తోత్రం చేయటంవల్ల జీవులకు మేలు కలుగుతుంది.

నాలుగవ ప్రశ్న :

'ఎవరిని అర్చించటంద్వారా మానవులకు సుఖం శాంతీ లభిస్తై?'

సమాధానం :

తమేవ చార్చయన్ నిత్యం భక్త్యా పురుష మవ్యయం,
స్తువన్నామ సహస్రేణ పురుషః సతతోత్థితః.

తాత్పర్యం :

భక్తితో ఆ పరమ పురుషుని ధ్యానించటం ద్వారా, పూజించటం ద్వారా సేవించటం ద్వారా మానవులకు సుఖం శాంతీ లభిస్తై.

ఐదు ఆరు ప్రశ్నలు :

'మీ అభిప్రాయంలో, ధర్మాలన్నిటిలోకీ విశిష్టమైన ధర్మం యేమిటి? ఏ మంత్రాన్ని జపించటంద్వారా ప్రాణికోటి జనన మరణ రూపమైన సంసారం నుంచి విడివడ గలుగుతుంది?'

సమాధానం :

అనాది నిధనం విష్ణుం సర్వలోక మహేశ్వరం,
లోకాధ్యక్షం స్తువ న్నిత్యం సర్వదుఃఖాతిగో భవేత్.

తాత్పర్యం :

జననమరణాలకు అతీతుడూ, సర్వవ్యాపీ, విశ్వమంతటికీ ప్రభుడూ, సర్వసాక్షి అయిన పరమాత్ముని అనంతనామాలను అనుదినం జపించటం ద్వారా మానవులు దుఃఖనివృత్తి చేసుకోగలుగుతారు.

ఆ విధంగా సమాధానమిచ్చిన మీదట, భీష్మాచార్యులవారు భగవంతుని వైన అనంతనామాలను - శ్రీ విష్ణు సహస్ర నామాలను - ధర్మజునకు వినిపించటం జరిగింది.

* * *

నిరాకారుడైనభగవంతుడు నామరూపాలుకల ప్రపంచంగా వ్యక్తంకావ టంవల్ల ఆయనకు అనంతనామాలు ఏర్పడ్డై. ఆ నామాలన్నీ ఆయనవే

అవి గ్రహించటం, ఆ రూపాలన్నీ ఆయనవిగానే భావించటం, ప్రపంచంలో, త్రికాలాలలోను శాశ్వతంగా ఉండేది ఆయన ఒక్కడే అని స్పష్టంగా తెలుసుకోవటం అన్నదే 'జ్ఞానం'. ఆ విధమైన జ్ఞాన సముపార్జనకు ఈ సహస్రనామాలు అమితంగా సహాయపడతై.

* * *

ధర్మసంరక్షణ కోసం, అధర్మనిర్మూలన కోసం, భగవంతుడు అప్పుడప్పుడు అవతరిస్తూఉంటాడు. జ్ఞానులు, భక్తులు సత్పురుషులు మున్నగు మహనీయుల రూపంలో సామాన్యంగా వ్యక్తమౌతూ ఉంటాడు. ఆ యా సమయాల్లో, ఆయన వెలువరిస్తూ ఉండే గుణాలు ఆధారంగానే మనం ఆయనదైన మహత్తరశక్తిని అర్థంచేసుకోవటానికి ప్రయత్నించాలి. అంటే, అవ్యక్తశక్తిని అవగాహన చేసుకోవటానికి, వ్యక్తరూపాలను ఆధారం చేసుకోవాలన్నమాట. ఉదాహరణకు : ఒకచిత్రపటాన్ని చూశాం. ఒక శిల్పాన్ని దర్శించుకున్నాం. ఒక మహాకావ్యాన్ని చదివాం. ఆ చిత్రపటం ద్వారా, శిల్పంద్వారా, కావ్యంద్వారా ఆయా చిత్రకారుల, శిల్పాచార్యుల, మహాకవుల శక్తిసామర్థ్యాలు కొంతవరకైనా మనకు అవగతమవుతై.

అలాగే, వివిధ రూపాలలో వ్యక్తమయ్యే భగవత్ సృష్టిని పరిశీలించటం ద్వారా ఆ భగవత్ శక్తిని లేశమాత్రమైనా అర్థంచేసుకోవటానికి మనకు వీలవుతుందన్న మాట. మనకు ఆవిధమైన అనుభూతిని కలిగించేవే, 'శ్రీ విష్ణు సహస్రనామాలు'.

* * *

'కలిదోష నివారకమైన మార్గం యేమిటి?' అని నారదమహర్షి, ఒకసారి చతుర్ముఖుని అడిగాడు. అప్పు డాయన ....

సర్వశ్రుతి రహస్యం గోప్యం తత్ శ్రుణు యేన,
కలిసంసారం తరిష్యసి, భగవతః ఆదిపురుషస్య
నారాయణస్య నామోచ్చారణ మాత్రేణ నిర్ధూత
కలిః భవతి

అని సమాధాన మిచ్చాడు. ఆ అభిప్రాయాన్నే, బృహన్నారద పురాణం......

హరేర్నామ హరేర్నామ హరేర్నామైవ కేవలం,
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతి రన్యథా.

అని ఉద్ఘోషించింది. దాన్ని బట్టి ....

కలియుగంలో మానవులకు హరినామం ఒక్కటే గతి. అది వినా వేరు గతి లేదు.

అని విస్పష్టంగా తేలుతోంది. అటువంటి మహత్తరశక్తి కల నామాలు, ఈ 'స్తోత్రమహామంత్రం' లో ఒక సహస్రం ఉన్నై.

* * *

జననధర్మంగల జీవులకు (జంతువులకు) జన్మరాహిత్యాన్ని చేకూర్చేది భగవన్నామ జపం ఒక్కటే. ఏ రూపంలో ఉన్నా, ఏ జాతికి, కులానికి, మతానికి చెందిఉన్నా, భగవన్నామాన్ని జపించే అర్హత ప్రతిప్రాణికీ ఉంది. ఆ సత్యనిరూపణకు, గజేంద్రమోక్షం ప్రబల నిదర్శనం. జడభరతుని గాథ ఒక తార్కాణం. వాల్మీకి, హరిదాసు మున్నగువారి చరితలు కొన్ని ఉదాహరణలు.

* * *

'ఈ సహస్రనామాలలో ప్రతినామం ఒకమంత్రమే. వీటిలో ఏ ఒకనామాన్ని జపించినా ధన్యత్వం సిద్ధించితీరుతుంది' అంటారు; శ్రీ పరాశరభట్టార్యులు.

* * *

జపం మూడు రకాలుగా ఉంటుంది. పదిమందికీ వినబడేటట్టు బిగ్గరగా గొంతెత్తి చేయటం 'వైఖరి' అనిపించుకుంటుంది. పెదిమలుమాత్రమే కదుపుతూ, పైకి వినబడకుండా చేసేది 'ఉపాంశువు' అనిపించుకుంటుంది. మనకు మనం లోలోపల చేసుకునేది 'మానసికం' అనిపించుకుంటుంది.

ఈ మహామంత్ర జపం, పై మూడు విధాలుగాను చేసుకోవచ్చు. ఎవరికి ఎప్పుడు ఎలా అవకాశం ఉంటే, వారప్పుడలా చేసుకోవచ్చు.

* * *

శ్రీవిష్ణుసహస్రనామాలలో శివసంబంధమైన నామాలు కూడా ఉన్నై. శివుడూ విష్ణువూ భిన్నులు కారనీ, ఒకే ఒక పరబ్రహ్మ స్వరూపానికి సంబంధించిన విభిన్నమూర్తులనీ మనకు బోధించటంకోసమే వ్యాసర్షి అలా వాడారు.

* * *

ఈ నామాలు కొన్నిచోట్ల, దేవతాపరంగా - స్త్రీలింగంలో - వాడబడ్డై. అప్పుడవి పరమేశ్వరుని అనంతైశ్వర్యాన్నీ, శక్తినీ ఉద్దేశించినవిగా భావించాలి. కొన్ని నపుంసకలింగంలో ప్రయోగింపబడటం జరిగింది. అప్పుడు అవి పరబ్రహ్మను సూచిస్తున్నవిగా అర్థం చేసుకోవాలి.

* * *

శ్రీవిష్ణు 'సహస్రనామ' స్తోత్రంలో, సహస్రానికి మించిన నామాలే ఉన్నై. అయినా, శ్రీ మహావిష్ణువునకు సంబంధించినంత వరకు, 'సహస్రం' అంటే 'అనంతం' అని శ్రీ సాయణాచార్యుల వివరణ. ఇందులో, వెయ్యికి పైగా ఉన్న నామాలు, కొన్ని నామాలకు విశేషణాలు మాత్రమే.

ఈ వెయ్యి నామాలలోను, కొన్ని నామాలు, ఒక్కొక్కటి రెండుసార్లు, మూడు సార్లు, నాలుగుసార్లు కూడా వాడటం జరిగింది. అంతేకాదు. ఒకే అర్థాన్నిచ్చేవిగా కనబడే పదాలు, 'శ్రీపతి-మాధవ'; 'కమలాక్ష - పుష్కరాక్ష' వంటివి కూడా ఇందులో కొన్ని ఉన్నై. అదీకాక, ఒకేనామం రెండు మూడు సార్లు ప్రయోగింపబడటం కూడా సంభవించింది. ఏ నామం ఎక్కడ ఎన్నిసార్లు ఏ విధంగా ప్రయోగింపబడ్డా ఆ నామానికి, ప్రతిచోటా ప్రత్యేకార్థం ఉండనే ఉంది.

ఉదాహరణకు, కృష్ణ శబ్దం తీసుకుందాం. అది ఒకచోట, 'నల్లనివాడు' అన్న అర్థంలోను, మరొకచోట 'భక్తుల హృదయాలను ప్రేమతో ఆకర్షించు కునేవాడు' అన్న అర్థంలోను, వేరొకచోట 'దేవకీ నందనుడైన శ్రీకృష్ణుడు' అన్న అర్థంలోను వాడటం జరిగింది. భక్తులకు అది తప్పకుండా అర్థమౌతుంది; ఆనందాన్ని కూడా కల్పించితీరుతుంది. ఏ దేమైనా, 'ఇది స్తోత్రం కాబట్టి, పునరుక్తి దోషం లేదు' అని సెలవిచ్చారు శ్రీ శంకర భగవత్పాదులు.

* * *

అయితే, యీ మహామంత్రజపం వల్ల కలిగే ప్రయోజన మేమిటి? అది కూడా వ్యాసమహర్షి వివరించారు.

యఇదం శృణుయా న్నిత్యం యశ్చాపి పరికీర్తయేత్,
నా శుభం ప్రాప్నుయాత్ కించిత్ సో(అ)ముత్రేహ చ మానవః.

తాత్పర్యం :

ఎవరు ఈ విష్ణుసహస్రనామాలను భక్తి శ్రద్ధలతో, సర్వదా పఠిస్తూ ఉంటారో వారికి అశుభమనేది సంభవించదు.

వేదాంతగో బ్రాహ్మణస్యాత్ క్షత్రియో విజయీ భవేత్,
వైశ్యో ధనసమృద్ధస్స్యాత్ శూద్రః సుఖ మవాప్నుయాత్.

తాత్పర్యం :

ఈ సహస్రనామ జపంవల్ల, బ్రాహ్మణుడు బ్రహ్మజ్ఞాన సంపన్నుడవు తాడు. క్షత్రియుడు శత్రువిజయం సాధించుకుంటాడు. వైశ్యుడు ధనసమృద్ధి కలవాడవుతాడు. శూద్రుడు సుఖమనుభవిస్తాడు.

[ఇక్కడ, మనం, 'చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణ కర్మ విభాగశః' అన్న భగవద్వచనాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి.]

ఆపైన.....అందరి గుణాలూ కర్మలూ శ్రేష్ఠమైనవిగా ఉంటే, అందరూ ఒకే ఒకవర్గానికి చెందినవారవుతారనీ, అంటే, బ్రాహ్మణులుగానే పరిగణింపబడతారనీ గ్రహించాలి.

'బ్రాహ్మణుడు' అంటే, బ్రహ్మజ్ఞాన ప్రపూర్ణుడై, ఆ జ్ఞానాన్ని నిస్స్వార్థంగా ప్రపంచానికి బోధించేవాడు; అని అర్థం.

'బ్రహ్మ జ్ఞానీ తు బ్రాహ్మణః'

అసలు విషయానికి వద్దాం.

ధర్మార్థీ ప్రాప్నుయాద్ ధర్మ మర్థార్థీ చార్థమాప్నుయాత్,
కామా న వాప్నుయాత్ కామీ ప్రజార్థీ చాప్నుయాత్ ప్రజాం.

తాత్పర్యం :

ఈ సహస్రనామస్తోత్రాన్ని పారాయణచేయటంవల్ల, ధర్మం కోరేవారికి ధర్మం, ధనం కోరేవారికి ధనం, భోగాలు కోరేవారికి భోగాలు, సంతానం కోరేవారికి సంతానం లభించి తీరుతై.

అంతే కాదు.

భక్తితో, పరిశుద్ధమైన మనస్సుతో, అనుదినం 'శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్రమహామంత్రం' జపించే వారికి.............

యశః ప్రాప్నోతి విపులం : అమితమైన కీర్తి లభిస్తుంది.

జ్ఞాతి ప్రాధాన్యమేవ చ : తనవారిలో పెద్దరికం కూడా సిద్ధిస్తుంది.

అచలాం శ్రియ మాప్నోతి : తరుగులేని ఐశ్వర్యం కలుగుతుంది.

శ్రేయః ప్రాప్నో త్యనుత్తమం : అమితమైన సుఖం, శాంతీ చేకూరుతై.

న భయం క్వచి దాప్నోతి : ఎటువంటి భయం కలగదు.

వీర్యం తేజస్ చ విందతి : బలపరాక్రమాలూ, తేజస్సూకూడా సిద్ధిస్తై.

వీటికి మించిన ఫలితాలు కూడా ఉన్నై. ఈ మహామంత్రాన్ని జపించే వారు.............

రోగార్తో ముచ్యతే రోగాత్ : రోగపీడితులైతే ఆరోగ్యవంతులవుతారు.

బద్ధో ముచ్యేత బంధనాత్ : అకారణంగా చెరలో పడటం జరిగితే విముక్తులవుతారు.

ముచ్యేతాపన్న ఆపదః : కష్టాలనుభవిస్తూ ఉన్నట్లయితే వాటి నుంచి బయటపడతారు.

ఎవరికైనా ఇంతకంటె కావలసిందేముంటుంది? అయినా, చివరి మాటకూడా విందాం. అది, వ్యాసమహర్షి యిచ్చిన హామీ.

వాసుదేవాశ్రయో మర్త్యో వాసుదేవ పరాయణః,
సర్వపాప విశుద్ధాత్మా యాతి బ్రహ్మ సనాతనమ్.

తాత్పర్యం :

వాసుదేవుని, అంటే సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే అయిన శ్రీకృష్ణుని ఆశ్రయించినవారు, సకలపాపాలనుంచి బయటపడి, పరిశుద్ధులై, అంతిమాన పరబ్రహ్మలో లీనమౌతారు.

న వాసుదేవ భక్తానా మశుభం విద్యతే క్వచిత్,
జన్మ మృత్యు జరా వ్యాధి భయం నైవోపజాయతే.

తాత్పర్యం :

శ్రీకృష్ణభక్తులకు 'కీడు' అనేది యెన్నడూ జరగదు. వారికి పునర్జన్మ ఉండదు. వృద్ధాప్యం, వ్యాధి, అనేవాటివల్ల కలిగే భీతిలేకుండా పోతుంది. మనందరం కోరవలసింది కూడా అదేగా.

ఓమ్ శాంతిః శాంతిః శాంతిః

# అంగన్యాస - కరన్యాసాదులు

[భీమవరంలో జరిగిన 'శతలక్ష మహామంత్ర జపయజ్ఞ'
సందర్భంలో స్వామిజీ వివరణ]

పరమేశ్వర శక్తిని, పాంచభౌతికమైన శరీరంలోని వివిధాంగాలలోనూ ప్రతిష్ఠించుకునే కర్మకాండను 'అంగన్యాసం' అంటారు. అదే శక్తిని, అరచేతుల్లో ప్రతిష్ఠించుకోవటం 'కరన్యాసం'. ఈ అంగన్యాస, కరన్యాసాల ద్వారా, సాధకులు, తమ శరీరాన్ని పవిత్రీకరించుకోవటం, ఒక దేవాలయంగా రూపొందించుకోవటం జరుగుతుంది.

భక్తుడు వేరు, భగవంతుడు వేరు, అన్న భావనతో అర్చన ప్రారంభమవుతుంది. అయినా, దాని పర్యవసానం, 'అహం బ్రహ్మాస్మి' - 'నేను పరబ్రహ్మస్వరూపాన్ని' - అని గ్రహించగల అనుభూతి. అంగన్యాస కరన్యాసాదులు ఆ దివ్యానుభూతిని కలిగిస్తై.

ప్రతి మంత్రానికీ, ఒక 'ఋషి' ఉంటాడు. ఒక 'ఛందం' ఉంటుంది. ఒక 'అధిష్ఠాన దేవత' ఉంటాడు. అలాగే, బీజం, శక్తి, కీలకం అనేవి కూడా ఉంటై.

శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర మహామంత్రానికి.......

1. ఋషి అంటే, మంత్రద్రష్ట, వేదవ్యాసుడు. అందుకనే......

అస్య శ్రీవిష్ణోః దివ్యసహస్రనామస్తోత్ర,
మహామంత్రస్య, వేదవ్యాసో భగవాన్ ఋషిః.

ఆనే మంత్రభాగాన్ని ఉచ్చరిస్తాం.

ఈ మంత్రానికి సంబంధించినంతవరకు ఆయనే మనకు గురువు. కాబట్టి, ఆయనకు, మన శిరోపరిభాగాన ఆసనం యేర్పాటు చేస్తాం. దాని చిహ్నంగానే, కుడిచేతి బొటనవ్రేలునూ, నడిమివ్రేలునూ, ఉంగరం పెట్టుకునే వ్రేలునూ కలిపి, మెదడు ఉండే భాగాన్ని స్పృశిస్తాం.

2. ఈ మహామంత్రం 'అనుష్టుప్' అనే ఛందంలో ఉంది. అది బహిర్గత మయేది ముఖం-నోరు-నుంచి కదా! అందుకనే .....

'అనుష్టుప్ ఛందః'

అనుకుంటూ, అంతవరకు శిరోపరితలాన ఉన్న వ్రేళ్ళను క్రిందికి దించి, పెదిమలను తాకుతాం.

3. ఈ మంత్రానికి అధిష్ఠాన దేవత, విశ్వరూపుడైన శ్రీమహావిష్ణువు. ఆయన ఉండేది మనహృదయాంతర్భాగంలో. అది కారణంగానే...

'శ్రీ విశ్వరూపో మహా విష్ణుర్ దేవతా'

అంటూ, పెదిమలమీది వ్రేళ్ళను క్రిందికి దించి, హృదయస్థానాన నిలుపుకుంటాం.

4. 'అమృతాంశూద్భవో భాను రితి బీజం'

5. సృష్టికర్తా ధర్మపోషకుడూ అయినవాడు 'స్రష్ట'. ఈ మంత్రానికి స్రష్ట దేవకీనందనుడైన శ్రీకృష్ణుడు.

ధర్మాన్నీ, ధర్మాచరణద్వారా లభించే శాంతినీ అనుభవింప చేసే 'శక్తి'కి నిలయం 'నాభి'. అందుకనే.

'దేవకీ నందనః స్రష్టేతి శక్తిః'

అన్న మంత్రభాగాన్ని పలుకుతూ, అంతవరకు హృదయ స్థానంలో ఉన్న వ్రేళ్ళను నాభిస్థానానికి దించుతాం.

6. 'ఉద్భవః క్షోభణో దేవ ఇతి పరమో మంత్రః'

7. నాభిస్థానంలో ప్రతిష్ఠింపబడ్డ శక్తి అవ్యక్తమయింది. కాబట్టి, దాన్ని మన భావనలోకి తెచ్చుకోవాలి. అందుకనే, ఆయన్ని, పాంచ జన్యమనే శంఖమూ, నందకమనే ఖడ్గమూ, సుదర్శనమనే చక్రమూ ధరించి ఉండేవాడుగా భావించటం జరుగుతుంది. అది కారణంగానే...

'శంఖభృ న్నందకీ చక్రీతి కీలకం'

అని 'ఉచ్చరిస్తూ, మనం ఆయనకు శరణాగతులమైన దానికి చిహ్నంగా' మన పాదాలనే మనం పట్టుకుంటాం.

8. ఇప్పటికి, ఆపాదమస్తకం పవిత్రమయింది. అంటే, మనం సంరక్షిం చుకోవలసిన ఒక 'నిధి' అయిందన్నమాట. ఆ సంరక్షించుకునే శక్తి మనకు లేదు. అది కారణంగానే, ఆ భారాన్ని వహించవలసిందిగా, ఆయనదైన అస్త్రాన్ని అర్థిస్తాం. ఆ సందర్భంలో...

'శార్ఙ్గధన్వా గదాధర ఇత్యస్త్రం'

అని చెప్పుకుంటూ, కుడిచేతి చూపుడు వ్రేలుతోనూ, నడిమి వ్రేలు తోనూ యెడమ అరచేతిని స్పృశించి తీస్తాం.

9. ఆపైన, మనకు సరైన దారి చూపవలసిందిగా ఆయన్ని కోరుకుంటాం.

'రథాంగ పాణి' అంటే, గుఱ్ఱపు పగ్గాలను పట్టుకున్నవాడు అని అర్థం. ఇంద్రియాలను 'హృషీకాలు' అంటారు. అవి గుఱ్ఱాల వంటివి. వాటిని అదుపులో పెట్టగలవాడు ఆయన ఒక్కడే. అందుకనే ఆయనకు 'హృషీకేశుడు' అన్న పేరు వచ్చింది.

ఇంద్రియాలన్నిటిలోకి ప్రధానమైనవి నేత్రాలు. వాటి చూపు సరిగా ఉన్నప్పుడే, మనం, మన గమ్యాన్ని సులువుగా చేరుకో గలుగుతాం. అందుకనే...

'రథాంగపాణి రక్షోభ్యః ఇతి నేత్రమ్'

అన్న మంత్ర భాగాన్ని ఉచ్చరిస్తూ, ఆ పరమాత్మ శక్తిని మన నేత్రా లలో ప్రతిష్ఠించుకున్నదానికి చిహ్నంగా, మన వ్రేళ్ళ అంచులతో మన నేత్రాలను స్పృశిస్తాం.

10. మన మిప్పుడు ఒక మహా యజ్ఞానికి పూనుకున్నాం. ఆ యజ్ఞ సమయంలో, ఏ విధమైన విఘాతం కలుగకుండా, మన మొక కవచాన్ని ధరించటం అవసరం. ఆయనదైన అనుగ్రహమే మనకు కవచం. అందుకనే ....

'త్రిసామా సామగ స్సామేతి కవచం'

అని చెప్పుకుంటూ, మన కుడిచేతి వ్రేళ్ళఅంచులతో కుడిభుజాన్నీ, ఎడమచేతి వ్రేళ్ళఅంచులతో ఎడమభుజాన్నీ తాకి, ఆ పైన, కుడి

చేతిని యెడమచేతి మీదుగా పోనిచ్చి, కుడిచేతితో యెడమభుజాన్నీ, యెడమచేతితో కుడిభుజాన్నీ స్పృశిస్తాం. అది కవచధారణకు చిహ్నం.

11. పరమానంద స్వరూపుడైన పరబ్రహ్మనుంచే, ఈ బ్రహ్మాండాలన్నీ ఉద్భవిస్తై. ఆ పరమానందానికి - సృజన శక్తికి - స్థానం, నాభి స్థలానికి క్రింది ప్రదేశం. అందుకనే....

'ఆనందం బ్రహ్మేతి యోనిః'

అని ఉచ్చరిస్తూ, మన మా ప్రదేశాన్ని స్పృశించటం జరుగుతుంది.

12. ఆపైన, విశ్వరూపునిగా శ్రీ మహావిష్ణువును ధ్యానంచేస్తాం. అంటే, ఆయన్ని మనమనస్సులో తాత్కాలికంగా అయినా నిలుపుకోవటానికి ప్రయత్నిస్తామన్నమాట. దానికి చిహ్నంగానే ....

'విశ్వరూప ఇతి ధ్యానం'

అంటూ, మన కుడి ఎడమ చేతుల చూపుడువ్రేళ్ళను మెలివేసు కుంటాం.

13. సత్యనిష్ఠతో, సత్యస్వరూపుడైన ఆయన్ని సర్వదా అన్వేషిస్తూ ఉన్న ప్పుడే, మనజీవితాన్ని మనంకాపాడుకున్న వాళ్ళమవుతాం. మన ఆధ్యాత్మిక జీవితపు పరిహద్దులలోకి దుశ్చింతలేవీ రాకుండా చూసు కోవాలీ అంటే, అవి రావటానికి వీలున్న మార్గాలన్నీ బంధించేయాలి. అందుకనే....

'ఋతుః సుదర్శనః కాల ఇతి దిగ్బంధః'

అన్న మంత్రభాగాన్ని ఉచ్చరిస్తూ, కుడిచేతి మధ్య వ్రేలిని బొటన వ్రేలితో కలిపి చిటికెవేసి, ఆపైన, కుడి అరచేతిని మన తలచుట్టూ త్రిప్పుకుంటాం.

14. ఐతే, ఇదంతా ఎందుకు చేస్తున్నట్టు? అదికూడా గుర్తుకు తెచ్చుకోవాలి. అందుకనే....

'శ్రీ మహావిష్ణు ప్రీత్యర్థే జపే వినియోగః'

అంటూ, 'నే నిప్పుడు శ్రీ మహావిష్ణువు ప్రీతికోసం, యీ సహస్ర నామాలను జపింపబోతున్నాను' అని, మనమనోభావాన్ని వ్యక్తపరచు కుంటాం; ఒక ఉద్ధరిణ్ణెడు నీళ్ళు అరచేతిలో పోసుకుని, మనముందు నేలమీద వదులుతాం.

ఇవీ .... అంగన్యాస కరన్యాసాదులు, వీటిని అర్థం చేసుకుంటూ ఈ పనిచేయుటంవల్ల, సాధకులకు ఒక విధమైన ఉత్సాహం ఏర్పడుతుంది. భగవంతుడు తనలోనే ఉన్నాడన్న భావం, అది కారణంగా, 'నేను పవిత్రుణ్ణి' అన్న అభిప్రాయం, కలుగుతై. వాటి ఫలితంగా లభించే విశ్వాసంతో, శక్తితో, వారు ముందుకు సాగిపోగలుగుతారు.

ఓమ్ తత్ సత్

# పూర్తి మంత్రపాఠం

అస్యశ్రీ విష్ణోః దివ్య సహస్రనామ స్తోత్ర మహామంత్రస్య శ్రీ వేద వ్యాసో భగవాన్ ఋషిః, అనుష్టుప్ ఛందః, శ్రీ మహావిష్ణుః పరమాత్మా, శ్రీమన్నారాయణో దేవతా, అమృతాంశూద్భవో భాను రితి బీజం, దేవకీ నందన స్రష్టేతి శక్తిః, ఉద్భవః క్షోభణో దేవ ఇతి పరమో మంత్రః, శంఖ భృన్ నందకీ చక్రీతి కీలకం, శార్ఙ్గధన్వా గదాధర ఇత్యస్త్రం, రథాంగపాణి రక్షోభ్యః ఇతినేత్రం, త్రిసామాసామగస్సామేతి కవచం, ఆనందం పరబ్రహ్మేతి యోనిః, ఋతుః సుదర్శనః కాల ఇతి దిగ్బంధః, విశ్వ రూపఇతి ధ్యానం, శ్రీ మహావిష్ణు ప్రీత్యర్థే శ్రీ విష్ణు సహస్రనామ జపే వినియోగః.

* * *

# శ్రీ విష్ణుసహస్రనామస్తోత్ర మహామంత్రం

శ్రీ

# మంగళశ్లోకాలు

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే.

యస్య ద్విరదవక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్,
విఘ్నం నిఘ్నంతి సతతం విష్వక్సేనం తమాశ్రయే.

వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేః పౌత్రమకల్మషం,
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్.

వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే,
నమోవై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః.

అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే,
సదైకరూపరూపాయ విష్ణవే సర్వజిష్ణవే.

యస్య స్మరణమాత్రేణ జన్మసంసారబంధనాత్,
విముచ్యతే నమస్ తస్మై విష్ణవే ప్రభవిష్ణవే.

ఓమ్ నమో విష్ణవే ప్రభవిష్ణవే.

* * *

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగమ్,
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథమ్.

మేఘశ్యామం పీతకౌశేయవాసం
శ్రీవత్సాంకం కౌస్తుభోద్భాసితాంగం,
పుణ్యోపేతం పుండరీకాయతాక్షం
విష్ణుం వందే సర్వలోకైకనాథమ్.

సశంఖచక్రం స కిరీటకుండలం
సపీతవస్త్రం సరసీరుహేక్షణమ్,
సహారవక్షస్థలశోభికౌస్తుభం
నమామి విష్ణుం శిరసా చతుర్భుజమ్.

చంద్రాననం చతుర్బాహుం శ్రీవత్సాంకితవక్షసం
రుక్మిణీ సత్యభామాభ్యాం సహితం కృష్ణ మాశ్రయే.

* * *

శ్రీ

# మహామంత్రం - మూలం

ఓమ్. విశ్వం విష్ణుర్ వషట్కారో భూతభవ్యభవత్ ప్రభుః,
భూతకృద్ భూతభృద్ భావో భూతాత్మా భూతభావనః. 1

పూతాత్మా పరమాత్మా చ ముక్తానాం పరమాగతిః,
అవ్యయః పురుషః సాక్షీ క్షేత్రజ్ఞో(అ)క్షర ఏవ చ. 2

యోగో యోగవిదాం నేతా ప్రధానపురుషేశ్వరః,
నారసింహవపుః శ్రీమాన్ కేశవః పురుషోత్తమః. 3

సర్వః శర్వః శివః స్థాణుర్ భూతాదిర్ నిధిరవ్యయః,
సంభవో భావనో భర్తా ప్రభవః ప్రభురీశ్వరః. 4

స్వయంభూః శంభురాదిత్యః పుష్కరాక్షో మహాస్వనః,
అనాదినిధనో ధాతా విధాతా ధాతురుత్తమః. 5

అప్రమేయో హృషీకేశః పద్మనాభో (అ)మరప్రభుః,
విశ్వకర్మా మనుస్ త్వష్టా స్థవిష్ఠః స్థవిరో ధ్రువః. 6

అగ్రాహ్యః శాశ్వతః కృష్ణో లోహితాక్షః ప్రతర్దనః,
ప్రభూతస్ త్రికకుబ్ధామ పవిత్రం మంగళం పరమ్. 7

ఈశానః ప్రాణదః ప్రాణో జ్యేష్ఠః శ్రేష్ఠః ప్రజాపతిః,
హిరణ్యగర్భో భూగర్భో మాధవో మధుసూదనః. 8

ఈశ్వరో విక్రమీధన్వీ మేధావీ విక్రమః క్రమః,
అనుత్తమో దురాధర్షః కృతజ్ఞః కృతిరాత్మవాన్. 9

సురేశః శరణం శర్మ విశ్వరేతాః ప్రజాభవః,
అహః సంవత్సరో వ్యాలః ప్రత్యయః సర్వదర్శనః. 10

అజః సర్వేశ్వరః [illegible] ద్ధిః సర్వాది రచ్యుతః,
వృషాకపి రమే [illegible] త్మా [illegible] ర్వయోగవినిః సృతః. 11

వసుర్ వసుమనాః సత్యః సమాత్మా సమ్మితః సమః,
అమోఘః పుండరీకాక్షో వృషకర్మా వృషాకృతిః. 12

రుద్రో బహుశిరా బభ్రుర్ విశ్వయోనిః శుచిశ్రవాః,
అమృతః శాశ్వతస్థాణుర్ వరారోహో మహాతపాః. 13

సర్వగః సర్వవిద్ భానుర్ విష్వక్ సేనో జనార్దనః,
వేదో వేదవిదవ్యంగో వేదాంగో వేదవిత్ కవిః. 14

లోకాధ్యక్షః సురాధ్యక్షో ధర్మాధ్యక్షః కృతాకృతః,
చతురాత్మా చతుర్వ్యూహశ్ చతుర్ దంష్ట్రశ్ చతుర్భుజః. 15

భ్రాజిష్ణుర్ భోజనం భోక్తా సహిష్ణుర్ జగదాదిజః,
అనఘోవిజయో జేతా విశ్వయోనిః పునర్వసుః. 16

ఉపేంద్రో వామనః ప్రాంశురమోఘః శుచిరూర్జితః,
అతీంద్రః సంగ్రహః సర్గో ధృతాత్మా నియమో యమః. 17

వేద్యో వైద్యః సదాయోగీ వీరహా మాధవో మధుః,
అతీంద్రియో మహామాయో మహోత్సాహో మహాబలః. 18

మహాబుద్ధిర్ మహావీర్యో మహాశక్తిర్ మహాద్యుతిః,
అనిర్దేశ్యవపుః శ్రీమానమేయాత్మా మహాద్రిధృక్. 19

మహేష్వాసో మహీభర్తా శ్రీనివాసః సతాంగతిః,
అనిరుద్ధః సురానందో గోవిందో గోవిదాంపతిః. 20

మరీచిర్ దమనో హంసః సుపర్ణో భుజగోత్తమః,
హిరణ్యనాభః సుతపాః పద్మనాభః ప్రజాపతిః. 21

అమృత్యుః సర్వదృక్ సింహః సంధాతా సంధిమాన్ స్థిరః,
అజో దుర్మర్షణః శాస్తా విశ్రుతాత్మా సురారిహా. 22

గురుర్ గురుతమో ధామ సత్యః సత్యపరాక్రమః,
నిమిషో (అ)నిమిషః స్రగ్వీ వాచస్పతి రుదారధీః. 23

అగ్రణీర్ గ్రామణీః శ్రీమాన్ న్యాయో నేతా సమీరణః,
సహస్రమూర్ధా విశ్వాత్మా సహస్రాక్షః సహస్రపాత్. 24

ఆవర్తనో నివృత్తాత్మా సంవృతః సంప్రమర్దనః,
అహః సంవర్తకో వహ్ని రనిలో ధరణీధరః. 25

సుప్రసాదః ప్రసన్నాత్మా విశ్వధృగ్ విశ్వభుగ్ విభుః,
సత్ కర్తా సత్ కృతః సాధుః జహ్నుర్ నారాయణో నరః. 26

అసంఖ్యేయో (అ)ప్రమేయాత్మా విశిష్టః శిష్టకృత్ శుచిః,
సిద్ధార్థః సిద్ధసంకల్పః సిద్ధిదః సిద్ధిసాధనః. 27

వృషాహీ వృషభో విష్ణుర్ వృషపర్వా వృషోదరః,
వర్ధనో వర్ధమానశ్చ వివిక్తః శ్రుతిసాగరః. 28

సుభుజో దుర్ధరో వాగ్మీ మహేంద్రో వసుదో వసుః,
నైకరూపో బృహద్రూపః శిపివిష్టః ప్రకాశనః. 29

ఓజస్తేజో ద్యుతిధరః ప్రకాశాత్మా ప్రతాపనః,
ఋద్ధః స్పష్టాక్షరో మంత్రః చంద్రాంశుర్ భాస్కరద్యుతిః. 30

అమృతాంశూద్భవో భానుః శశబిందుః సురేశ్వరః,
ఔషధం జగతస్సేతుః సత్యధర్మ పరాక్రమః. 31

భూతభవ్యభవన్నాథః పవనః పావనో (అ)నలః,
కామహా కామకృత్ కాంతః కామః కామప్రదః ప్రభుః. 32

యుగాదికృద్ యుగావర్తో నైకమాయో మహాశనః,
అదృశ్యో వ్యక్త రూపశ్ చ సహస్రజిదనంతజిత్. 33

ఇష్టో (అ)విశిష్టః శిష్టేష్టః శిఖండీ నహుషో వృషః,
క్రోధహా క్రోధకృత్ కర్తా విశ్వబాహుర్ మహీధరః. 34

అచ్యుతః ప్రథితః ప్రాణః ప్రాణదో వాసవానుజః,
అపాంనిధి రధిష్ఠాన మప్రమత్తః ప్రతిష్ఠితః. 35

స్కందః స్కందధరో ధుర్యో వరదో వాయువాహనః,
వాసుదేవో బృహద్భాను రాదిదేవః పురందరః. 36

అశోకస్ తారణస్ తారః శూరః శౌరిర్ జనేశ్వరః,
అనుకూలః శతావర్తః పద్మీ పద్మనిభేక్షణః. 37

పద్మనాభో (అ)రవిందాక్షః పద్మగర్భః శరీరభృత్,
మహర్ధిః ఋద్ధో వృద్ధాత్మా మహాక్షో గరుడధ్వజః. 38

అతులః శరభో భీమః సమయజ్ఞో హవిర్హరిః,
సర్వలక్షణలక్షణ్యో లక్ష్మీవాన్ సమితింజయః. 39

విక్షరో రోహితో మార్గో హేతుర్ దామోదరః సహః,
మహీధరో మహాభాగో వేగవానమితాశనః. 40

ఉద్భవః క్షోభణో దేవః శ్రీగర్భః పరమేశ్వరః,
కరణం కారణం కర్తా వికర్తా గహనో గుహః. 41

వ్యవసాయో వ్యవస్థానః సంస్థానః స్థానదో ధ్రువః,
పరర్ధిః పరమస్పష్టః తుష్టః పుష్టః శుభేక్షణః. 42

రామో విరామో విరజో మార్గో నేయో నయో (అ)నయః,
వీరః శక్తిమతాం శ్రేష్ఠో ధర్మో ధర్మవిదుత్తమః. 43

వైకుంఠః పురుషః ప్రాణః ప్రాణదః ప్రణవః పృథుః,
హిరణ్యగర్భః శత్రుఘ్నో వ్యాప్తో వాయు రధోక్షజః. 44

ఋతుః సుదర్శనః కాలః పరమేష్ఠీ పరిగ్రహః,
ఉగ్రః సంవత్సరో దక్షో విశ్రామో విశ్వదక్షిణః. 45

విస్తారః స్థావరః స్థాణుః ప్రమాణం బీజమవ్యయమ్,
అర్థో (అ)నర్థో మహాకోశో మహాభోగో మహాధనః. 46

అనిర్విణ్ణః స్థవిష్ఠో (అ)భూర్ ధర్మయూపో మహామఖః,
నక్షత్రనేమిర్ నక్షత్రీ క్షమః క్షామః సమీహనః. 47

యజ్ఞ ఇజ్యో మహేజ్యశ్చ క్రతుః సత్రం సతాం గతిః,
సర్వదర్శీ విముక్తాత్మా సర్వజ్ఞో జ్ఞానముత్తమమ్. 48

సువ్రతః సుముఖః సూక్ష్మః సుఘోషః సుఖదః సుహృత్,
మనోహరో జితక్రోధో వీరబాహుర్ విదారణః. 49

స్వాపనః స్వవశో వ్యాపీ నైకాత్మా నైకకర్మకృత్,
వత్సరో వత్సలో వత్సీ రత్నగర్భో ధనేశ్వరః. 50

ధర్మగుబ్ ధర్మకృద్ ధర్మీ సదసత్ క్షర మక్షరమ్,
అవిజ్ఞాతా సహస్రాంశుర్ విధాతా కృతలక్షణః. 51

గభస్తినేమిః సత్త్వస్థః సింహో భూతమహేశ్వరః,
ఆదిదేవో మహాదేవో దేవేశో దేవభృద్ గురుః. 52

ఉత్తరో గోపతిర్ గోప్తా జ్ఞానగమ్యః పురాతనః,
శరీరభూతభృద్ భోక్తా కపీంద్రో భూరిదక్షిణః. 53

సోమపో (అ)మృతపః సోమః పురుజిత్ పురుసత్తమః,
వినయో జయః సత్యసంధో దాశార్హః సాత్త్వతాంపతిః. 54

జీవో వినయితా సాక్షీ ముకుందో (అ)మితవిక్రమః,
అంభోనిధి రనంతాత్మా మహోదధిశయో (అం)తకః. 55

అజో మహార్హః స్వాభావ్యో జితామిత్రః ప్రమోదనః,
ఆనందో నందనో నందః సత్యధర్మా త్రివిక్రమః. 56

మహర్షిః కపిలాచార్యః కృతజ్ఞో మేదినీపతిః,
త్రిపదస్ త్రిదశాధ్యక్షో మహాశృంగః కృతాంతకృత్. 57

మహావరాహో గోవిందః సుషేణః కనకాంగదీ,
గుహ్యో గభీరో గహనో గుప్తశ్ చక్రగదాధరః. 58

వేధాః స్వాంగో (అ)జితః కృష్ణో దృఢః సంకర్షణో (అ)చ్యుతః,
వరుణో వారుణో వృక్షః పుష్కరాక్షో మహామనాః. 59

భగవాన్ భగహా (అ)నందీ వనమాలీ హలాయుధః,
ఆదిత్యో జ్యోతి రాదిత్యః సహిష్ణుర్ గతిసత్తమః. 60

సుధన్వా ఖండపరశుర్ దారుణో ద్రవిణప్రదః,
దివః స్పృక్ సర్వదృగ్ వ్యాసో వాచస్పతి రయోనిజః. 61

త్రిసామా సామగః సామ నిర్వాణం భేషజం భిషక్,
సంన్యాసకృత్ శమః శాంతో నిష్ఠా శాంతిః పరాయణమ్. 62

శుభాంగః శాంతిదః స్రష్టా కుముదః కువలేశయః,
గోహితో గోపతిర్ గోప్తా వృషభాక్షో వృషప్రియః. 63

అనివర్తీ నివృత్తాత్మా (అ)సంక్షేప్తా క్షేమకృత్ శివః,
శ్రీవత్సవక్షాః శ్రీవాసః శ్రీపతిః శ్రీమతాం వరః. 64

శ్రీదః శ్రీశః శ్రీనివాసః శ్రీనిధిః శ్రీవిభావనః,
శ్రీధరః శ్రీకరః శ్రేయః శ్రీమాన్ లోకత్రయాశ్రయః. 65

స్వక్షః స్వంగః శతానందో నందిర్ జ్యోతిర్గణేశ్వరః,
విజితాత్మా విధేయాత్మా సత్కీర్తిః ఛిన్నసంశయః. 66

ఉదీర్ణః సర్వతశ్ చక్షు రనీశః శాశ్వతః స్థిరః,
భూశయోభూషణో భూతిర్ విశోకః శోకనాశనః. 67

అర్చిష్మా నర్చితః కుంభో విశుద్ధాత్మా విశోధనః,
అనిరుద్ధో (అ)ప్రతిరథః ప్రద్యుమ్నో (అ)మితవిక్రమః. 68

కాలనేమినిహా వీరః శౌరిః శూరజనేశ్వరః,
త్రిలోకాత్మా త్రిలోకేశః కేశవః కేశిహా హరిః. 69

కామదేవః కామపాలః కామీకాంతః కృతాగమః,
అనిర్దేశ్యవపుర్ విష్ణుర్ వీరో (అ)నంతో ధనంజయః. 70

బ్రహ్మణ్యో బ్రహ్మకృద్ బ్రహ్మా బ్రహ్మ బ్రహ్మ వివర్ధనః,
బ్రహ్మవిద్ బ్రాహ్మణో బ్రహ్మీ బ్రహ్మజ్ఞో బ్రాహ్మణప్రియః. 71

మహాక్రమో మహాకర్మా మహాతేజా మహోరగః,
మహాక్రతుర్ మహాయజ్వా మహాయజ్ఞో మహాహవిః. 72

స్తవ్యః స్తవప్రియః స్తోత్రం స్తుతిః స్తోతా రణప్రియః,
పూర్ణః పూరయితా పుణ్యః పుణ్యకీర్తి రనామయః. 73

మనోజవస్ తీర్థకరో వసురేతా వసుప్రదః,
వసుప్రదో వాసుదేవో వసుర్ వసుమనా హవిః. 74

సద్గతిః సత్కృతిః సత్తా సద్భూతిః సత్ పరాయణః,
శూరసేనో యదుశ్రేష్ఠః సన్నివాసః సుయామునః. 75

భూతావాసో వాసుదేవః సర్వాసునిలయో (అ)నలః,
దర్పహా దర్పదో దృప్తో దుర్ధరో (అ)థా (అ)పరాజితః. 76

విశ్వమూర్తిర్ మహామూర్తిర్ దీప్తమూర్తి రమూర్తిమాన్,
అనేకమూర్తి రవ్యక్తః శతమూర్తిః శతాననః. 77

ఏకోనైకః సవః కః కిం యత్ తత్ పదమనుత్తమమ్,
లోకబంధుర్ లోకనాథో మాధవో భక్తవత్సలః. 78

సువర్ణవర్ణో హేమాంగో వరాంగశ్ చందనాంగదీ,
వీరహా విషమః శూన్యో ఘృతాశీ రచలశ్ చలః. 79

అమానీ మానదో మాన్యో లోకస్వామిత్రిలోకధృక్,
సుమేధా మేధజో ధన్యః సత్యమేధా ధరాధరః. 80

తేజో వృషో ద్యుతిధరః సర్వశస్త్రభృతాంవరః,
ప్రగ్రహో నిగ్రహో వ్యగ్రో నైకశృంగో గదాగ్రజః. 81

చతుర్ మూర్తిశ్ చతుర్బాహుశ్ చతుర్వ్యూహశ్ చతుర్గతిః,
చతురాత్మా చతుర్భావశ్ చతుర్వేదవి దేకపాత్. 82

సమావర్తో (అ) నివృత్తాత్మా దుర్జయో దురతిక్రమః,
దుర్లభో దుర్గమో దుర్గో దురావాసో దురారిహా. 83

శుభాంగో లోకసారంగః సుతంతుస్ తంతువర్ధనః,
ఇంద్రకర్మా మహాకర్మా కృతకర్మా కృతాగమః. 84

ఉద్భవః సుందరః సుందో రత్ననాభః సులోచనః,
అర్కో వాజసనః శృంగీ జయంతః సర్వవిజ్జయీ. 85

సువర్ణబిందు రక్షోభ్యః సర్వవాగీశ్వరేశ్వరః,
మహాహ్రదో మహాగర్తో మహాభూతో మహానిధిః. 86

కుముదః కుందరః కుందః పర్జన్యః పావనో (అ) నిలః,
అమృతాంశో (అ) మృతవపుః సర్వజ్ఞః సర్వతోముఖః. 87

సులభః సువ్రతః సిద్ధః శత్రుజిత్ శత్రుతాపనః,
న్యగ్రోధో (ఉ) దుంబరో (అ) శ్వత్థశ్ చాణూరాంధ్ర నిషూదనః. 88

సహస్రార్చిః సప్తజిహ్వః సప్తైధాః సప్తవాహనః,
అమూర్తి రనఘో (అ) చింత్యో భయకృద్ భయనాశనః. 89

అణుర్ బృహత్ కృశః స్థూలో గుణభృన్ నిర్గుణో మహాన్,
అధృతః స్వధృతః స్వాస్యః ప్రాగ్వంశో వంశవర్ధనః. 90

భారభృత్ కథితో యోగీ యోగీశః సర్వకామదః,
ఆశ్రమః శ్రమణః క్షామః సుపర్ణో వాయువాహనః. 91

ధనుర్ ధరో ధనుర్వేదో దండో దమయితా దమః,
అపరాజితః సర్వసహో నియంతా (అ) నియమో (అ) యమః. 92

సత్త్వవాన్ సాత్త్వికః సత్యః సత్యధర్మ పరాయణః,
అభిప్రాయః ప్రియార్హో (అ) ర్హః ప్రియకృత్ ప్రీతివర్ధనః. 93

విహాయసగతిర్ జ్యోతిః సురుచిర్ హుతభుగ్ విభుః,
రవిర్ విరోచనః సూర్యః సవితా రవిలోచనః. 94

అనంతో హుతభుగ్ భోక్తా సుఖదో నైకజో (అ) గ్రజః,
అనిర్విణ్ణః సదామర్షీ లోకాధిష్ఠాన మద్భుతః. 95

సనాత్ సనాతనతమః కపిలః కపి రవ్యయః,
స్వస్తిదః స్వస్తికృత్ స్వస్తి స్వస్తిభుక్ స్వస్తి దక్షిణః. 96

అరౌద్రః కుండలీ చక్రీ విక్ర మ్యూర్జితశాసనః,
శబ్దాతిగః శబ్దసహః శిశిరః శర్వరీకరః. 97

అక్రూరః పేశలో దక్షో దక్షిణః క్షమిణాం వరః,
విద్వత్తమో వీతభయః పుణ్యశ్రవణకీర్తనః. 98

ఉత్తారణో దుష్కృతిహా పుణ్యో దుఃస్వప్ననాశనః,
వీరహా రక్షణః సంతో జీవనః పర్యవస్థితః. 99

అనంతరూపో (అ)నంతశ్రీర్ జితమన్యుర్ భయాపహః,
చతురశ్రో గభీరాత్మా విదిశో వ్యాదిశో దిశః. 100

అనాదిర్ భూర్భువో లక్ష్మీః సువీరో రుచిరాంగదః,
జననో జనజన్మాదిర్ భీమో భీమపరాక్రమః. 101

ఆధారనిలయో (అ)ధాతా పుష్పహాసః ప్రజాగరః,
ఊర్ధ్వగః సత్పథాచారః ప్రాణదః ప్రణవః పణః. 102

ప్రమాణం ప్రాణనిలయః ప్రాణభృత్ ప్రాణజీవనః,
తత్త్వం తత్త్వవి దేకాత్మా జన్మమృత్యుజరాతిగః. 103

భూర్భువః స్వస్తరుస్ తారః సవితా ప్రపితామహః,
యజ్ఞో యజ్ఞపతిర్ యజ్వా యజ్ఞాంగో యజ్ఞవాహనః. 104

యజ్ఞభృద్ యజ్ఞకృద్ యజ్ఞీ యజ్ఞభుగ్ యజ్ఞసాధనః,
యజ్ఞాంతకృద్ యజ్ఞగుహ్య మన్న మన్నాద ఏవ చ. 105

ఆత్మయోనిః స్వయంజాతో వైఖానః సామగాయనః,
దేవకీనందనః స్రష్టా క్షితీశః పాపనాశనః. 106

శంఖభృన్ నందకీ చక్రీ శార్ఙ్గధన్వా గదాధరః,
రథాంగ పాణి రక్షోభ్యః సర్వప్రహరణాయుధః. 107

శ్రీ సర్వప్రహరణాయుధః ఓమ్ నమః ఇతి,
వనమాలీ గదీ శార్ఙ్గీ శంఖీ చక్రీ చ నందకీ,
శ్రీమన్నారాయణో విష్ణుర్ వాసుదేవో (అ)భిరక్షతు. 108

నమో స్త్వనంతాయ సహస్రమూర్తయే,
సహస్ర పాదాక్షి శిరో రు బాహవే.
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే,
సహస్రకోటి యుగధారిణే నమః.
ఆకాశాత్ పతితం తోయం యథా గచ్ఛతి సాగరం,
సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి.

కాయేన వాచా మనసేంద్రియైర్ వా,
బుధ్యాత్మనా వా ప్రకృతేః స్వభావాత్,
కరోమి యద్యత్ సకలం పరస్మై,
నారాయణాయేతి సమర్పయామి.

ఓమ్ శాంతిః శాంతిః శాంతిః

* * *

# సహస్రనామాలు

[మొదటి నామానికి ఉన్నట్టుగా, ప్రతి నామానికి ముందు, 'ఓమ్' అనీ, చివర, 'నమః' అనీ అంటూ ఉండాలి.]

ఓమ్ విశ్వస్మై నమః
విష్ణవే
వషట్కారాయ
భూతభవ్యభవత్ ప్రభవే
భూతకృతే
భూతభృతే
భావాయ
భూతాత్మనే
భూతభావనాయ
పూతాత్మనే 10
పరమాత్మనే
ముక్తానాం పరమాగతయే
అవ్యయాయ
పురుషాయ
సాక్షిణే
క్షేత్రజ్ఞాయ
అక్షరాయ
యోగాయ
యోగవిదాంనేత్రే
ప్రధానపురుషేశ్వరాయ 20
నారసింహవపుషే
శ్రీమతే
కేశవాయ
పురుషోత్తమాయ
సర్వస్మై (సర్వాయ)
శర్వాయ
శివాయ
స్థాణవే
భూతాదయే
నిధయే అవ్యయాయ 30
సంభవాయ
భావనాయ
భర్త్రే
ప్రభవాయ
ప్రభవే
ఈశ్వరాయ
స్వయంభవే
శంభవే
ఆదిత్యాయ
పుష్కరాక్షాయ 40
మహాస్వనాయ
అనాదినిధనాయ
ధాత్రే
విధాత్రే
ధాతురుత్తమాయ
అప్రమేయాయ

హృషీకేశాయ
పద్మనాభాయ
అమరప్రభవే
విశ్వకర్మణే 50
మనవే
త్వష్ట్రే
స్థవిష్ఠాయ
స్థవిరాయ ధ్రువాయ
అగ్రాహ్యాయ
శాశ్వతాయ
కృష్ణాయ
లోహితాక్షాయ
ప్రతర్దనాయ
ప్రభూతాయ 60
త్రికకుబ్ధామ్నే
పవిత్రాయ
పరస్మై మంగళాయ
ఈశానాయ
ప్రాణదాయ
ప్రాణాయ
జ్యేష్ఠాయ
శ్రేష్ఠాయ
ప్రజాపతయే
హిరణ్యగర్భాయ 70
భూగర్భాయ
మాధవాయ
మధుసూదనాయ

ఈశ్వరాయ
విక్రమిణే
ధన్వినే
మేధావినే
విక్రమాయ
క్రమాయ
అనుత్తమాయ 80
దురాధర్షాయ
కృతజ్ఞాయ
కృతయే
ఆత్మవతే
సురేశాయ
శరణాయ
శర్మణే
విశ్వరేతసే
ప్రజాభవాయ
అహ్నే 90
సంవత్సరాయ
వ్యాలాయ
ప్రత్యయాయ
సర్వదర్శనాయ
అజాయ
సర్వేశ్వరాయ
సిద్ధాయ
సిద్ధయే
సర్వాదయే
అచ్యుతాయ 100

వృషాకపయే
అమేయాత్మనే
సర్వయోగ వినిఃసృతాయ
వసవే
వసుమనసే
సత్యాయ
సమాత్మనే
సమ్మితాయ
సమాయ
అమోఘాయ 110
పుండరీకాక్షాయ
వృషకర్మణే
వృషాకృతయే
రుద్రాయ
బహుశిరసే
బభ్రవే
విశ్వయోనయే
శుచిశ్రవసే
అమృతాయ
శాశ్వతస్థాణవే 120
వరారోహాయ
మహాతపసే
సర్వగాయ
సర్వవిద్ భానవే
విష్వక్ సేనాయ
జనార్దనాయ
వేదాయ

వేదవిదే
అవ్యంగాయ
వేదాంగాయ 130
వేదవిదే
కవయే
లోకాధ్యక్షాయ
సురాధ్యక్షాయ
ధర్మాధ్యక్షాయ
కృతాకృతాయ
చతురాత్మనే
చతుర్వ్యూహాయ
చతుర్దంష్ట్రాయ
చతుర్భుజాయ 140
భ్రాజిష్ణవే
భోజనాయ
భోక్త్రే
సహిష్ణవే
జగదాదిజాయ
అనఘాయ
విజయాయ
జేత్రే
విశ్వయోనయే
పునర్వసవే 150
ఉపేంద్రాయ
వామనాయ
ప్రాంశవే
అమోఘాయ

శుచయే
ఊర్జితాయ
అతీంద్రాయ
సంగ్రహాయ
సర్గాయ
ధృతాత్మనే 160
నియమాయ
యమాయ
వేద్యాయ
వైద్యాయ
సదాయోగినే
వీరఘ్నే
మాధవాయ
మధవే
అతీంద్రియాయ
మహామాయాయ 170
మహోత్సాహాయ
మహాబలాయ
మహాబుద్ధయే
మహా వీర్యాయ
మహా శక్తయే
మహాద్యుతయే
అనిర్దేశ్యవపుషే
శ్రీమతే
అమేయాత్మనే
మహాద్రిధృతే 180
మహేష్వాసాయ

మహీభర్త్రే
శ్రీనివాసాయ
సతాంగతయే
అనిరుద్ధాయ
సురానందాయ
గోవిందాయ
గోవిదాంపతయే
మరీచయే
దమనాయ 190
హంసాయ
సుపర్ణాయ
భుజగోత్తమాయ
హిరణ్యానాభాయ
సుతపసే
పద్మనాభాయ
ప్రజాపతయే
అమృత్యవే
సర్వదృశే
సింహాయ 200
సంధాత్రే
సంధిమతే
స్థిరాయ
అజాయ
దుర్మర్షణాయ
శాస్త్రే
విశ్రుతాత్మనే
సురారిఘ్నే

గురవే
గురుతమాయ 210
ధామ్నే
సత్యాయ
సత్యపరాక్రమాయ
నిమిషాయ
అనిమిషాయ
స్రగ్విణే
వాచస్పతయే ఉదారధియే
అగ్రణ్యే
గ్రామణ్యే
శ్రీమతే 220
న్యాయాయ
నేత్రే
సమీరణాయ
సహస్రమూర్ధ్నే
విశ్వాత్మనే
సహస్రాక్షాయ
సహస్రపదే
ఆవర్తనాయ
నివృత్తాత్మనే
సంవృతాయ 230
సంప్రమర్దనాయ
అహస్సంవర్తకాయ
వహ్నయే
అనిలాయ
ధరణీధరాయ

సుప్రసాదాయ
ప్రసన్నాత్మనే
విశ్వధృషే
విశ్వభుజే
విభవే 240
సత్కర్త్రే
సత్కృతాయ
సాధవే
జహ్నవే
నారాయణాయ
నరాయ
అసంఖ్యేయాయ
అప్రమేయాత్మనే
విశిష్టాయ
శిష్టకృతే 250
శుచయే
సిద్ధార్థాయ
సిద్ధసంకల్పాయ
సిద్ధిదాయ
సిద్ధిసాధనాయ
వృషాహిణే
వృషభాయ
విష్ణవే
వృషపర్వణే
వృషోదరాయ 260
వర్ధనాయ
వర్ధమానాయ

వివిక్తాయ
శ్రుతిసాగరాయ
సుభుజాయ
దుర్ధరాయ
వాగ్మినే
మహేంద్రాయ
వసుదాయ
వసవే 270
నైకరూపాయ
బృహద్ రూపాయ
శిపివిష్టాయ
ప్రకాశనాయ
ఓజస్తేజోద్యుతిధరాయ
ప్రకాశాత్మనే
ప్రతాపనాయ
ఋద్ధాయ
స్పష్టాక్షరాయ 280
మంత్రాయ
చంద్రాంశవే
భాస్కరద్యుతయే
అమృతాంశూద్భవాయ
భానవే
శశబిందవే
సురేశ్వరాయ
ఔషధాయ
జగతస్సేతవే
సత్యధర్మపరాక్రమాయ

భూతభవ్యభవన్నాథాయ 290
పవనాయ
పావనాయ
అనలాయ
కామఘ్నే
కామకృతే
కాంతాయ
కామాయ
కామప్రదాయ
ప్రభవే
యుగాదికృతే 300
యుగావర్తాయ
నైకమాయాయ
మహాశనాయ
అదృశ్యాయ
వ్యక్తరూపాయ
సహస్రజితే
అనంతజితే
ఇష్టాయ
అవిశిష్టాయ
శిష్టేష్టాయ 310
శిఖండినే
నహుషాయ
వృషాయ
క్రోధఘ్నే
క్రోధకృత్ కర్త్రే
విశ్వబాహవే

మహీధరాయ
అచ్యుతాయ
ప్రథితాయ
ప్రాణాయ 320
ప్రాణదాయ
వాసవానుజాయ
అపాంనిధయే
అధిష్ఠానాయ
అప్రమత్తాయ
ప్రతిష్ఠితాయ
స్కందాయ
స్కందధరాయ
ధుర్యాయ
వరదాయ 330
వాయువాహనాయ
వాసుదేవాయ
బృహద్భానవే
ఆదిదేవాయ
పురందరాయ
అశోకాయ
తారణాయ
తారాయ
శూరాయ
శౌరయే 340
జనేశ్వరాయ
అనుకూలాయ
శతావర్తాయ
పద్మినే
పద్మనిభేక్షణాయ
పద్మనాభాయ
అరవిందాక్షాయ
పద్మగర్భాయ
శరీరభృతే
మహర్ధయే 350
ఋద్ధాయ
వృద్ధాత్మనే
మహాక్షాయ
గరుడధ్వజాయ
అతులాయ
శరభాయ
భీమాయ
సమయజ్ఞాయ
హవిర్హరయే
సర్వలక్షణలక్షణ్యాయ 360
లక్ష్మీపతే
సమితింజయాయ
అక్షరాయ
రోహితాయ
మార్గాయ
హేతవే
దామోదరాయ
సహాయ
మహీధరాయ
మహాభాగాయ 370

వేగవతే

అమితాశనాయ

ఉద్భవాయ

క్షోభణాయ

దేవాయ

శ్రీగర్భాయ

పరమేశ్వరాయ

కరణాయ

కారణాయ

కర్త్రే 380

వికర్త్రే

గహనాయ

గుహాయ

వ్యవసాయాయ

వ్యవస్థానాయ

సంస్థానాయ

స్థానదాయ

ధ్రువాయ

పరర్ధయే

పరమస్పష్టాయ 390

తుష్టాయ

పుష్టాయ

శుభేక్షణాయ

రామాయ

విరామాయ

విరజాయ

మార్గాయ

నేయాయ

నయాయ

అనయాయ 400

వీరాయ

శక్తిమతాంశ్రేష్ఠాయ

ధర్మాయ

ధర్మవిదుత్తమాయ

వైకుంఠాయ

పురుషాయ

ప్రాణాయ

ప్రాణదాయ

ప్రణవాయ

పృథవే 410

హిరణ్యగర్భాయ

శత్రుఘ్నాయ

వ్యాప్తాయ

వాయవే

అధోక్షజాయ

ఋతవే

సుదర్శనాయ

కాలాయ

పరమేష్ఠినే

పరిగ్రహాయ 420

ఉగ్రాయ

సంవత్సరాయ

దక్షాయ

విశ్రామాయ

విశ్వదక్షిణాయ
విస్తారాయ
స్థావర స్థాణవే
ప్రమాణాయ
బీజాయ అవ్యయాయ
అర్థాయ 430
అనర్థాయ
మహాకోశాయ
మహాభోగాయ
మహాధనాయ
అనిర్విణ్ణాయ
స్థవిష్ఠాయ
అభువే
ధర్మయూపాయ
మహామఖాయ
నక్షత్రనేమయే 440
నక్షత్రిణే
క్షమాయ
క్షామాయ
సమీహనాయ
యజ్ఞాయ
ఇజ్యాయ
మహేజ్యాయ
క్రతవే
సత్త్రాయ
సతాంగతయే 450
సర్వదర్శినే

విముక్తాత్మనే
సర్వజ్ఞాయ
జ్ఞానముత్తమాయ
సువ్రతాయ
సుముఖాయ
సూక్ష్మాయ
సుఘోషాయ
సుఖదాయ
సుహృదే 460
మనోహరాయ
జితక్రోధాయ
వీరబాహవే
విదారణాయ
స్వాపనాయ
స్వవశాయ
వ్యాపినే
నైకాత్మనే
నైకకర్మకృతే
వత్సరాయ 470
వత్సలాయ
వత్సినే
రత్నగర్భాయ
ధనేశ్వరాయ
ధర్మకృతే
ధర్మగుప్తే
ధర్మిణే
సతే

అసతే
క్షరాయ 480
అక్షరాయ
అవిజ్ఞాత్రే
సహస్రాంశవే
విధాత్రే
కృతలక్షణాయ
గభస్తినేమయే
సత్త్వస్థాయ
సింహాయ
భూతమహేశ్వరాయ
ఆదిదేవాయ 490
మహాదేవాయ
దేవేశాయ
దేవభృద్ గురవే
ఉత్తరాయ
గోపతయే
గోప్త్రే
జ్ఞానగమ్యాయ
పురాతనాయ
శరీరభూతభృతే
భోక్త్రే 500
కపీంద్రాయ
భూరిదక్షిణాయ
సోమపాయ
అమృతపాయ
సోమాయ
పురుజితే
పురుసత్తమాయ
వినయాయ
జయాయ
సత్యసంధాయ 510
దాశార్హాయ
సాత్వతాంపతయే
జీవాయ
వినయితాసాక్షిణే
ముకుందాయ
అమితవిక్రమాయ
అంభోనిధయే
అనంతాత్మనే
మహోదధిశయాయ
అంతకాయ 520
అజాయ
మహార్హాయ
స్వాభావ్యాయ
జితామిత్రాయ
ప్రమోదనాయ
ఆనందాయ
నందనాయ
నందాయ
సత్యధర్మిణే
త్రివిక్రమాయ 530
మహర్షయే కపిలాచార్యాయ
కృతాజ్ఞాయ

మేదినీపతయే
త్రిపదాయ
త్రిదశాధ్యక్షాయ
మహాశృంగాయ
కృతాంతకృతే
మహావరాహాయ
గోవిందాయ
సుషేణాయ 540
కనకాంగదినే
గుహ్యాయ
గభీరాయ
గహనాయ
గుప్తాయ
చక్రగదాధరాయ
వేధసే
స్వాంగాయ
అజితాయ
కృష్ణాయ 550
దృఢాయ
సంకర్షణాయాచ్యుతాయ
వరుణాయ
వారుణాయ
వృక్షాయ
పుష్కరాక్షాయ
మహామనసే
భగవతే
భగఘ్నే

ఆనందినే 5
వనమాలినే
హలాయుధాయ
ఆదిత్యాయ
జ్యోతిరాదిత్యాయ
సహిష్ణవే
గతిసత్తమాయ
సుధన్వనే
ఖండపరశవే
దారుణాయ
ద్రవిణప్రదాయ 5
దివఃస్పృశే
సర్వదృగ్ వ్యాసాయ
వాచస్పతయే అయోనిజాయ
త్రిసామ్నే
సామగాయ
సామ్నే
నిర్వాణాయ నమః
భేషజాయ
భిషజే
సంన్యాసకృతే 5
శమాయ
శాంతాయ
నిష్ఠాయై
శాంత్యై
పరాయణాయ
శుభాంగాయ

శాంతిదాయ
స్రష్ట్రే
కుముదాయ
కువలేశయాయ 590
గోహితాయ
గోపతయే
గోప్త్రే
వృషభాక్షాయ
వృషప్రియాయ
అనివర్తినే
నివృత్తాత్మనే
అసంక్షేప్త్రే
క్షేమకృతే
శివాయ 600
శ్రీవత్సవక్షసే
శ్రీవాసాయ
శ్రీపతయే
శ్రీమతాంవరాయ
శ్రీదాయ
శ్రీశాయ
శ్రీనివాసాయ
శ్రీనిధయే
శ్రీవిభావనాయ
శ్రీధరాయ 610
శ్రీకరాయ
శ్రేయసే
శ్రీమతే
లోకత్రయాశ్రయా
స్వక్షాయ
స్వంగాయ
శతానందాయ
నందయే
జ్యోతిర్గణేశ్వరాయ
విజితాత్మనే 620
విధేయాత్మనే
సత్కీర్తయే
ఛిన్నసంశయాయ
ఉదీర్ణాయ
సర్వతశ్చక్షుషే
అనీశాయ
శాశ్వతస్థిరాయ
భూశయాయ
భూషణాయ
భూతయే 630
విశోకాయ
శోకనాశనాయ
అర్చిష్మతే
అర్చితాయ
కుంభాయ
విశుద్ధాత్మనే
విశోధనాయ
అనిరుద్ధాయ
అప్రతిరథాయ
ప్రద్యుమ్నాయ 640

అమితవిక్రమాయ
కాలనేమినిఘ్నే
వీరాయ
శౌరయే
శూరజనేశ్వరాయ
త్రిలోకాత్మనే
త్రిలోకేశాయ
కేశవాయ
కేశిఘ్నే
హరయే 650
కామదేవాయ
కామపాలాయ
కామినే
కాంతాయ
కృతాగమాయ
అనిర్దేశ్యవపుషే
విష్ణవే
వీరాయ
అనంతాయ
ధనంజయాయ 660
బ్రహ్మణ్యాయ
బ్రహ్మకృతే
బ్రహ్మణే
బ్రహ్మణే
బ్రహ్మవివర్ధనాయ
బ్రహ్మవిదే
బ్రాహ్మణాయ
బ్రహ్మిణే
బ్రహ్మజ్ఞాయ
బ్రాహ్మణ ప్రియాయ 670
మహాక్రమాయ
మహాకర్మణే
మహాతేజసే
మహోరగాయ
మహాక్రతవే
మహాయజ్వనే
మహాయజ్ఞాయ
మహాహవిషే
స్తవ్యాయ
స్తవప్రియాయ 680
స్తోత్రాయ
స్తుతయే
స్తోత్రే
రణప్రియాయ
పూర్ణాయ
పూరయిత్రే
పుణ్యాయ
పుణ్యకీర్తయే
అనామయాయ
మనోజవాయ 690
తీర్థకరాయ
వసురేతసే
వసుప్రదాయ
వసుప్రదాయ

వాసుదేవాయ
వసవే
వసుమనసే
హవిషే
సద్గతయే
సత్కృతయే 700
సత్తాయై
సద్భూతయే
సత్పరాయణాయ
శూరసేనాయ
యదుశ్రేష్ఠాయ
సన్నివాసాయ
సుయామునాయ
భూతావాసాయ
వాసుదేవాయ
సర్వాసునిలయాయ 710
అనలాయ
దర్పఘ్నే
దర్పదాయ
దృప్తాయ
దుర్ధరాయ
అపరాజితాయ
విశ్వమూర్తయే
మహామూర్తయే
దీప్తమూర్తయే
అమూర్తిమతే 720
అనేకమూర్తయే

అవ్యక్తాయ
శతమూర్తయే
శతాననాయ
ఏకస్మై
నైకస్మై
సవాయ
కాయ
కస్మై
యస్మై 730
తస్మై
పదాయానుత్తమాయ
లోకబంధవే
లోకనాథాయ
మాధవాయ
భక్తవత్సలాయ
సువర్ణవర్ణాయ
హేమాంగాయ
వరాంగాయ
చందనాంగదినే 740
వీరఘ్నే
విషమాయ
శూన్యాయ
ఘృతాశిషే
అచలాయ
చలాయ
అమానినే
మానదాయ

మాన్యాయ
లోకస్వామినే 750
త్రిలోకధృగే
సుమేధసే
మేధజాయ
ధన్యాయ
సత్యమేధసే
ధరాధరాయ
తేజోవృషాయ
ద్యుతిధరాయ
సర్వశస్త్రభృతాంవరాయ
ప్రగ్రహాయ 760
నిగ్రహాయ
వ్యగ్రాయ
నైకశృంగాయ
గదాగ్రజాయ
చతుర్మూర్తయే
చతుర్బాహవే
చతుర్వ్యూహాయ
చతుర్గతయే
చతురాత్మనే
చతుర్భావాయ 770
చతుర్వేదవిదే
ఏకపాదే
సమావర్తాయ
అనివృత్తాత్మనే
దుర్జయాయ

దురతిక్రమాయ
దుర్లభాయ
దుర్గమాయ
దుర్గాయ
దురావాసాయ 780
దురారిఘ్నే
శుభాంగాయ
లోకసారంగాయ
సుతంతవే
తంతువర్ధనాయ
ఇంద్రకర్మణే
మహాకర్మణే
కృతకర్మణే
కృతాగమాయ
ఉద్భవాయ 790
సుందరాయ
సుందాయ
రత్ననాభాయ
సులోచనాయ
అర్కాయ
వాజసనాయ
శృంగిణే
జయంతాయ
సర్వవిజ్జయినే
సువర్ణబిందవే 800
అక్షోభ్యాయ
సర్వవాగీశ్వరేశ్వరాయ

మహాహ్రదాయ
మహాగర్తాయ
మహాభూతాయ
మహానిధయే
కుముదాయ
కుందరాయ
కుందాయ
పర్జన్యాయ 810
పావనాయ
అనిలాయ
అమృతాశాయ
అమృతవపుషే
సర్వజ్ఞాయ
సర్వతోముఖాయ
సులభాయ
సువ్రతాయ
సిద్ధాయ
శత్రుజితే 820
శత్రుతాపనాయ
న్యగ్రోధాయ
ఉదుంబరాయ
అశ్వత్థాయ
చాణూరాంధ్రనిషూదనాయ
సహస్రార్చిషే
సప్తజిహ్వాయ
సప్తైధసే
సప్తవాహనాయ

అమూర్తయే 830
అనఘాయ
అచింత్యాయ
భయకృతే
భయనాశనాయ
అణవే
బృహతే
కృశాయ
స్థూలాయ
గుణభృతే
నిర్గుణాయ 840
మహతే
అధృతాయ
స్వధృతాయ
స్వాస్యాయ
ప్రాగ్వంశాయ
వంశవర్ధనాయ
భారభృతే
కథితాయ
యోగినే
యోగీశాయ 850
సర్వకామదాయ
ఆశ్రమాయ
శ్రమణాయ
క్షామాయ
సువర్ణాయ
వాయువాహనాయ

ధమర్ధరాయ
ధమర్వేదాయ
దండాయ
దమయిత్రే 860
దమాయ
అపరాజితాయ
సర్వసహాయ
నియంత్రే
అనియమాయ
అయమాయ
సత్త్వవతే
సాత్త్వికాయ
సత్యాయ
సత్యధర్మపరాయణాయ 870
అభిప్రాయాయ
ప్రియార్హాయ
అర్హాయ
ప్రియకృతే
ప్రీతివర్ధనాయ
విహాయసగతయే
జ్యోతిషే
సురుచయే
హుతభుజే
విభవే 880
రవయే
విరోచనాయ
సూర్యాయ
సవిత్రే
రవిలోచనాయ
అనంతాయ
హుతభుజే
భోక్త్రే
సుఖదాయ
నైకజాయ 890
అగ్రజాయ
అనిర్విణ్ణాయ
సదామర్షిణే
లోకాధిష్ఠానాయ
అద్భుతాయ
సనాత్
సనాతనతమాయ
కపిలాయ
కపయే
అవ్యయాయ 900
స్వస్తిదాయ
స్వస్తికృతే
స్వస్తయే
స్వస్తిభుజే
స్వస్తిదక్షిణాయ
అరౌద్రాయ
కుండలినే
చక్రిణే
విక్రమిణే
ఊర్జితశాసనాయ 910

శబ్దాతిగాయ
శబ్దసహాయ
శిశిరాయ
శర్వరీకరాయ
అక్రూరాయ
పేశలాయ
దక్షాయ
దక్షిణాయ
క్షమిణాంవరాయ
విద్వత్తమాయ 920
వీతభయాయ
పుణ్యశ్రవణకీర్తనాయ
ఉత్తారణాయ
దుష్కృతిఘ్నే
పుణ్యాయ
దుఃస్వప్ననాశనాయ
వీరఘ్నే
రక్షణాయ
సంతాయ
జీవనాయ 930
పర్యవస్థితాయ
అనంతరూపాయ
అనంతశ్రియే
జితమన్యవే
భయాపహాయ
చతురశ్రాయ
గభీరాత్మనే

విదిశాయ
వ్యాదిశాయ
దిశాయ 940
అనాదయే
భువోభువే
లక్ష్మ్యై
సువీరాయ
రుచిరాంగదాయ
జననాయ
జనజన్మాదయే
భీమాయ
భీమపరాక్రమాయ
ఆధారనిలయాయ 950
అధాత్రే
పుష్పహాసాయ
ప్రజాగరాయ
ఊర్ధ్వగాయ
సత్పథాచారాయ
ప్రాణదాయ
ప్రణవాయ
పణాయ
ప్రమాణాయ
ప్రాణనిలయాయ 960
ప్రాణభృతే
ప్రాణజీవనాయ
తత్త్వాయ
తత్త్వవిదే

ఏకాత్మనే
జన్మమృత్యుజరాతిగాయ
భూర్భువఃస్వప్తరవే
తారాయ
సవిత్రే
ప్రపితామహాయ 970
యజ్ఞాయ
యజ్ఞపతయే
యజ్వనే
యజ్ఞాంగాయ
యజ్ఞవాహనాయ
యజ్ఞభృతే
యజ్ఞకృతే
యజ్ఞినే
యజ్ఞభుజే
యజ్ఞసాధనాయ 980
యజ్ఞాంతకృతే
యజ్ఞగుహ్యాయ

అన్నాయ
అన్నాదాయ
ఆత్మయోనయే
స్వయంజాతాయ
వైఖానాయ
సామగాయనాయ
దేవకీనందనాయ
స్రష్ట్రే 990
క్షితీశాయ
పాపనాశనాయ
శంఖభృతే
నందకినే
చక్రిణే
శార్ఙ్గధన్వనే
గదాధరాయ
రథాంగపాణయే
అక్షోభ్యాయ
సర్వప్రహరణాయుధాయ 1000

శ్రీ సర్వప్రహరణాయుధాయ ఓమ్ నమ ఇతి

* * *

# మహామంత్రం
# ప్రతిపదార్థ వివరణ సహితం

**ఓమ్. విశ్వం విష్ణుర్ వషట్కారో భూతభవ్యభవత్ ప్రభుః,**
**భూతకృద్ భూతభృద్ భావో భూతాత్మా భూతభావనః. 1**

1. విశ్వం: నామరూపాత్మకమగు ప్రపంచమంతయు తనే అయినవాడును
2. విష్ణుః : సర్వత్రా వ్యాపించియుండువాడును
3. వషట్కారః : వేదయజ్ఞ స్వరూపుడును
4. భూత భవ్య భవత్ ప్రభుః : త్రికాలములలోనుండు సర్వమునకు అధిపతియును
5. భూత కృత్ : సర్వజీవులను సృజించువాడును
6. భూత భృత్ : జీవకోటినంతను పోషించువాడును
7. భావః : చరాచర జీవరాశి యగువాడును
8. భూతాత్మా : అన్నిట నంతర్యామిగా ఉండువాడును
9. భూత భావనః : ప్రాణులు పుట్టి పెరుగుటకు కారణమగువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**పూతాత్మా పరమాత్మా చ ముక్తానాం పరమాగతిః,**
**అవ్యయః పురుషః సాక్షీ క్షేత్రజ్ఞో(అ)క్షర ఏవ చ. 2**

10. పూతాత్మా : పరిశుద్ధమైన ఆత్మ కలవాడును
11. పరమాత్మా : నిత్య శుద్ధ బుద్ధ ముక్తస్వభావుడును
12. ముక్తానాం పరమాగతిః : ముక్తజీవులకు పరమలక్ష్యమైనవాడును

13. అవ్యయః : మార్పు నెఱుగనివాడును

14. పురుషః : నవద్వారములుకల ఉపాధియందుండువాడును

15. సాక్షి : ప్రత్యక్షముగ అన్నిటిని తిలకించుచుండువాడును

16. క్షేత్రజ్ఞః : శరీరములందు జీవరూపమున నుండువాడును

17. అక్షరః : నాశరహితుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

యోగో యోగవిదాం నేతా ప్రధానపురుషేశ్వరః,
నారసింహవపుః శ్రీమాన్ కేశవః పురుషోత్తమః. 3

18. యోగః : జీవేశ్వర సంయోగమున పొందనగువాడును

19. యోగవిదాంనేతా : యోగీశ్వరులకు దారి చూపువాడును

20. ప్రధాన పురుషేశ్వరః : జీవునకు - మాయకు, అధిపతి అయినవాడును

21. నారసింహవపుః : నరసింహాకృతి ధరించినవాడును

22. శ్రీమాన్ : సర్వదా లక్ష్మిసమేతుడై యుండువాడును

23. కేశవః : ప్రశస్తమైన కేశములు కలవాడును

24. పురుషోత్తమః : జీవరాశి అంతటిలోను ఉత్తముడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సర్వః శర్వః శివః స్థాణుర్ భూతాదిర్ నిధిరవ్యయః,
సంభవో భావనో భర్తా ప్రభవః ప్రభురీశ్వరః.

25. సర్వః : సర్వము తనే అయినవాడును

26. శర్వః : తన్ను ధ్యానించుకొనువారికి సర్వశ్రేయములు చేకూర్చువాడును

27. శివః : సత్త్వ రజస్ తమోగుణములకు అతీతుడుకావున పరిశుద్ధుడును

28. స్థాణుః : సర్వవ్యాపియు శాశ్వతుడును కావున చలనము లేనివాడును

29. భూతాదిః : పృథ్వి, జలము, తేజము, వాయువు, ఆకాశము అను పంచమహాభూతములకు మూలకారణమైనవాడును

30. అవ్యయనిధిః : తఱుగులేని ఐశ్వర్యమైనవాడును

31. సంభవః : ధర్మరక్షణకొఱకు వివిధావతారములు ధరించువాడును

32. భావనః : సర్వులకు సర్వఫలముల నిచ్చువాడును

33. భర్తా : విశ్వమునంతను పోషించి పాలించువాడును

34. ప్రభవః : దివ్యమైన పుట్టువు కలవాడును

35. ప్రభుః : సర్వశక్తిసంపన్నుడైన స్వతంత్రుడును

36. ఈశ్వరః : ఏ పనినైనను స్వశక్తితో చేయగలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను].*

స్వయంభూః శంభురాదిత్యః పుష్కరాక్షో మహాస్వనః,
అనాదినిధనో ధాతా విధాతా ధాతురుత్తమః. 5

37. స్వయంభూః : తననుండి తాను స్వతంత్రుడై ఉద్భవించినవాడును

38. శంభుః : సర్వశ్రేయములకు మూలమైనవాడును

39. ఆదిత్యః : సూర్యునియందు స్వర్ణకాంతితో ప్రకాశించువాడును

40. పుష్కరాక్షః : కమలములవంటి కన్నులు కలవాడును

41. మహాస్వనః : వేదరూపమున శ్వాసించువాడును

42. అనాది నిధనః : జననమరణములు లేనివాడును

43. ధాతా : అనంతుడు మున్నగు రూపముల భూభారము వహించు వాడును

44. విధాతా : ఎవరి కర్మకు తగిన ఫలమును వారికి యిచ్చు చుండువాడును

45. ధాతురుత్తమః : సర్వధాతువులకు[1] మూలమైన చిద్రూప ధాతువు[2] అయినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అప్రమేయో హృషీకేశః పద్మనాభో (అ)మరప్రభుః,
విశ్వకర్మా మనుస్ త్వష్టా స్థవిష్ఠః స్థవిరో ధ్రువః. 6

46. అప్రమేయః : శాస్త్రప్రమాణములకు అందనివాడును

47. హృషీకేశః : సర్వేంద్రియములకు అధిపతి అయినవాడును

48. పద్మనాభః : సృష్టికి నిలయమైన పద్మమువంటి నాభికలవాడును

49. అమరప్రభుః : ఇంద్రాదిదేవతలకు ప్రభువైనవాడును

50. విశ్వకర్మా : విచిత్రమైన సృష్టి చేయగల సామర్థ్యము కలవాడును

51. మనుః : వేదమంత్ర స్వరూపుడును

---

ఎముకలు, మాంసము, క్రొవ్వు, రక్తము మున్నగువానికి
చైతన్యశక్తి

52. త్వష్టా : ప్రళయకాలమున ప్రపంచమునంతను పరమాణువుగా మార్చువాడును

53. స్థవిష్ఠః : స్థూలప్రపంచమంతయు తనే అయినవాడును

54. స్థవిరోధ్రువః : సనాతనుడు శాశ్వతుడు అయినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అగ్రాహ్యః శాశ్వతః కృష్ణో లోహితాక్షః ప్రతర్దనః,
ప్రభూతస్ త్రికకుబ్ధామ పవిత్రం మంగళం పరమ్. 7

55. అగ్రాహ్యః : కర్మేంద్రియములద్వారాగాని జ్ఞానేంద్రియములద్వారాగాని గ్రహింపరానివాడును

56. శాశ్వతః : సర్వకాలములయందు ఉండితీరువాడును

57. కృష్ణః : భక్తుల హృదయములను ప్రేమతో ఆకర్షించుకొనువాడును

58. లోహితాక్షః : జీవిత పరమావధిని గ్రహించనివారిపట్ల గ్రుడ్లెఱ్ఱచేయు వాడును

59. ప్రతర్దనః : ప్రళయకాలమున సర్వమును నశింపజేయువాడును

60. ప్రభూతః : సర్వజ్ఞత్వాదులలో పరిపూర్ణుడును

61. త్రికకుబ్ ధామ : స్వర్గ మర్త్య పాతాళాదులకు ఆధారమైనవాడును

62. పవిత్రం : భక్తుల హృదయములను పరిశుద్ధ మొనర్చువాడును

63. పరం మంగళం : స్మరణమాత్రమాననే అశుభములు తొలగించి మేలు చేకూర్చువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఈశానః ప్రాణదః ప్రాణో జ్యేష్ఠః శ్రేష్ఠః ప్రజాపతిః,
హిరణ్యగర్భో భూగర్భో మాధవో మధుసూదనః. 8

64. ఈశానః : సర్వభూతములను శాసించువాడును

65. ప్రాణదః : జీవకోటికి చైతన్యము నొడగూర్చువాడును

66. ప్రాణః : ప్రాణశక్తి స్వరూపుడును

67. జ్యేష్ఠః : సనాతనుడును

68. శ్రేష్ఠః : ఉపమింపరాని మహిమాదులు కలవాడును

69. ప్రజా పతిః : సర్వప్రాణులను సంరక్షించువాడును

70. హిరణ్య గర్భః : విశ్వగర్భమున నుందువాడును

71. భూగర్భః : ప్రపంచమునకు 'పుట్టినిల్లు' అయినవాడును

72. మాధవః : మౌన ధ్యాన యోగాదులవలన తెలియనైనవాడును

73. మధు సూదనః : కామవాసనలను నిర్మూలించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఈశ్వరో విక్రమీ ధన్వీ మేధావీ విక్రమః క్రమః,
అనుత్తమో దురాధర్షః కృతజ్ఞః కృతి రాత్మవాన్. 9

74. ఈశ్వరః : సర్వశక్తి సంపన్నుడును

75. విక్రమీ : విశేషమైన శౌర్య పరాక్రమములు కలవాడును

76. ధన్వీ : శార్ఙ్గమను ధనువును ధరించినవాడును

77. మేధావీ : సర్వవిషయగ్రహణ సామర్థ్యము కలవాడును

78. విక్రమః : సాధకులను మెల్లమెల్లగా ఉన్నతపథమున గొనిపోవువాడును

79. క్రమః : నియమానుసారము చరించువాడును

80. అనుత్తమః : తన్ను మించినవారు లేనివాడును

81. దురాధర్షః : ఎవరికిని యెదరించి గెలువరానివాడును

82. కృతజ్ఞః : ప్రాణులు సలుపు పుణ్య పాప కర్మలు గ్రహించుచుండు వాడును

83. కృతిః : సర్వవిధకర్మలకు ఆధారమైనవాడును

84. ఆత్మవాన్ : తన మహిమయందే సర్వదా సుప్రతిష్ఠితుడై యుండు వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**సురేశః శరణం శర్మ విశ్వరేతాః ప్రజాభవః,**
**అహః సంవత్సరో వ్యాలః ప్రత్యయః సర్వదర్శనః.** 10

85. సురేశః : శుభములు చేకూర్చువారిలో శ్రేష్ఠుడును

86. శరణం : ఆశ్రితులకు దుఃఖనివృత్తి కలిగించువాడును

87. శర్మ : పరమానంద స్వరూపుడును

88. విశ్వరేతాః : సర్వప్రపంచమునకు కారణభూతుడును

89. ప్రజాభవః : ప్రజోత్పత్తికి మూలమైనవాడును

90. అహః : సదా తన్ను స్మరించుకొనుచుండువారికి స్పష్టముగా గోచరించువాడును

91. సంవత్సరః : కాలతత్త్వ స్వరూపుడును

92. వ్యాలః : భక్తిహీనులకు, పామువలె పట్టుబడనివాడును

93. ప్రత్యయః : పరిశుద్ధ జ్ఞాన స్వరూపుడును

94. సర్వదర్శనః : ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుచున్నదియు గ్రహింప గలవాడును

[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]

అజః సర్వేశ్వరః సిద్ధః సిద్ధిః సర్వాది రచ్యుతః,
వృషాకపి రమేయాత్మా సర్వయోగవినిః సృతః. 11

95. అజః : 'పుట్టువు' అనునది లేనివాడును

96. సర్వేశ్వరః : ప్రభువు లందరకు ప్రభువైనవాడును

97. సిద్ధః : పొందవలసిన దంతయు పొందినవాడును

98. సిద్ధిః : కర్మఫల స్వరూపుడును

99. సర్వాదిః : సృష్టి అంతటికి మూలమైనవాడును

100. అచ్యుతః : ధర్మమార్గమునుండి తొలగనివాడును

101. వృషాకపిః : అధర్మమున మునిగియున్న భూమిని వరాహరూపమున నుద్ధ రించినవాడును

102. అమేయాత్మా : అనంతరూపముల నవతరించువాడును

103. సర్వయోగ వినిః సృతః : సర్వవిధ బంధములనుండి విడివడియుండు వాడును

[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]

వసుర్ వసుమనాః సత్యః సమాత్మా సమ్మితః సమః,
అమోఘః పుండరీకాక్షో వృషకర్మా వృషాకృతిః. 12

104. వసుః : సర్వభూతములకు ఆశ్రయుడై, వాటి అన్నిటియందు నుండువాడును

105. వసు మనాః : రాగ ద్వేషాదులచే కలుషితముకాని మనసు కలవాడును

106. సత్యః : సృష్టికి ముందు, ఆపైన, ప్రళయాంతమునందు కూడ ఉండి తీరువాడును

107. సమాత్మా : సర్వజీవులయందు ఒకే ఒక విధముగ భాసించువాడును

108. సమ్మితః : మహర్షులచే, ఏకైక 'సత్' పదార్థముగ గ్రహింపబడినవాడును

109. సమః : ఎల్లప్పుడు ఏ విధమైన వికారములు లేకయుండువాడును

110. అమోఘః : వ్యర్థముకాని సంకల్పములు కలవాడును

111. పుండరీకాక్షః : భక్తులకు హృదయపద్మమున దర్శనీయుడగువాడును

112. వృషకర్మా : ధర్మకార్యము లొనర్చుటకు ప్రేరేపించువాడును

113. వృషాకృతిః : ధర్మ స్వరూపుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

రుద్రో బహుశిరా బభ్రుర్ విశ్వయోనిః శుచిశ్రవాః,
అమృతః శాశ్వతస్థాణుర్ వరారోహో మహాతపాః. 13

114. రుద్రః : దుఃఖమును దుఃఖకారణమును తొలగించువాడును

115. బహుశిరాః : విశ్వరూపుడు కావున అనేక శిరములు కలవాడును

116. బభ్రుః : ముల్లోకములకు పోషకుడును

117. విశ్వయోనిః : సర్వవిధ భావనలకు, సర్వవిధ కర్మలకు మూలమైనవాడును

118. శుచిశ్రవాః : పుణ్యప్రదమైన పెక్కు దివ్యనామములు కలవాడును

119. అమృతః : పునర్జన్మను కోరనివారికి అమృతమువంటివాడును

120. శాశ్వతస్థాణుః : సర్వదా సమాధిస్థితుడై ఉండువాడును

121. వరారోహః : జన్మరాహిత్యమును చేకూర్చు స్థానమైనవాడును

122. మహాతపాః : సృష్టి స్థితి లయాదులకు సంబంధించిన మహాద్భుత జ్ఞానము కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సర్వగః సర్వవిద్భానుర్ విష్వక్సేనో జనార్దనః,
వేదో వేదవి దవ్యంగో వేదాంగో వేదవిత్ కవిః. 14

123. సర్వగః : అంతట నుండువాడును

124. సర్వవిద్భానుః : సర్వజ్ఞత్వముతో ప్రకాశించువాడును

125. విష్వక్సేనః : తన్ను చూసిన అసురీశక్తులు పలాయనముచిత్తగించునట్లు చేయువాడును.

126. జనార్దనః : వాంఛితార్థములకొరకు భక్తులచే ప్రార్థింపబడుచుండువాడును

127. వేదః : 'సత్పదార్థ' జ్ఞానమును ప్రసాదించు వేద మైనవాడును

128. వేదవిత్ : వేదవిజ్ఞానము ననుభవములోనికి తెచ్చుకున్నవాడును

129. అవ్యంగః : ఎందును కొఱత యనునది లేనివాడును

130. వేదాంగః : వేదవిజ్ఞానమునకు అవసరమైన వ్యాకరణాదులు అంగములుగా కలవాడును

131. వేదవిత్ : వేదసారమును అనుభవములోనికి తెచ్చుకున్నవాడును

132. కవిః : అతీంద్రియవిషయగ్రహణ శక్తి కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**లోకాధ్యక్షః సురాధ్యక్షో ధర్మాధ్యక్షః కృతాకృతః,**
**చతురాత్మా చతుర్వ్యూహశ్ చతుర్ దంష్ట్రశ్ చతుర్భుజః.** 15

133. లోకాధ్యక్షః : ప్రపంచవ్యవహారములను పర్యవేక్షించుచుండువాడును

134. సురాధ్యక్షః : దైవీసంపత్తి కలవారికి తగు రక్షణ నిచ్చుచుండువాడును

135. ధర్మాధ్యక్షః : జీవులపైన ధర్మాధర్మ కర్మలను పరిశీలించుచుండువాడును

136. కృతాకృతః : వ్యక్తావ్యక్త రూపముల నుండువాడును

137. చతురాత్మా : సృష్టి, సృష్టికర్త, పోషకుడు, లయకారకుడు తనే అయిన వాడును

138. చతుర్వ్యూహః : సంకర్షణ, వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధులుగ అవతరించినవాడును

139. చతుర్దంష్ట్రః : ఐరావత నారసింహ రూపములలో పదునైన నాలుగు కోఱలు కలవాడును

140. చతుర్ భుజః : శంఖ చక్ర గదా పద్మములు ధరించు నాలుగుచేతులు కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**భ్రాజిష్ణుర్ భోజనం భోక్తా సహిష్ణుర్ జగదాదిజః,**
**అనఘో విజయో జేతా విశ్వయోనిః పునర్వసుః.** 16

141. భ్రాజిష్ణుః : జ్ఞాన తేజో రూపముల ప్రకాశించుచుండువాడును

142. భోజనం : పురుషునకు అనుభవనీయమైన మాయారూప ప్రకృతి స్వరూపుడును

143. భోక్తా : ప్రకృతిలోని సర్వము ననుభవించువాడును

144. సహిష్ణుః : శరణాగతులైనవారి అపరాధములను క్షమింపగలవాడును

145. జగదాదిజః : సృష్టిప్రారంభమున బ్రహ్మదేవుడుగా ఆవిర్భవించిన వాడును

146. అనఘః : పాప రహితుడును

147. విజయః : ఆత్మజ్ఞానము ద్వారా విషయవాంఛ లన్నిటిని నిర్మూలించుకున్నవాడును

148. జేతా : సత్యస్వరూపుడుకావున సర్వదా జయమునే పొందువాడును

149. విశ్వయోనిః : ప్రపంచ పరిస్థితులు కారణముగా ఆవిర్భవించువాడును

150. పునర్ వసుః : క్షేత్రజ్ఞుడుగా పదేపదే ఉపాధుల నాశ్రయించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఉపేంద్రో వామనః ప్రాంశు రమోఘః శుచి రూర్జితః,
అతీంద్రః సంగ్రహః సర్గో ధృతాత్మా నియమో యమః. 17

151. ఉపేంద్రః : వామనుడుగా మహేంద్రునకు తమ్ముడైనవాడును

152. వామనః : దేవతలకు కూడా పూజనీయుడును

153. ప్రాంశుః : వామనుడయ్యు ఆకసము నంటుకున్నవాడును

154. అమోఘః : ప్రయోజనకరముకాని పనులు చేయనివాడును

155. శుచిః : తన్ను సదా స్మరించుకొనుచుందువారికి పవిత్రత చేకూర్చు వాడును

156. ఊర్జితః : తేజస్వీ బలశాలీ ఉదాత్త రూపగుణసంపన్నుడూ అయిన వాడును

157. అతీంద్రః : జ్ఞానము, ఐశ్వర్యము, పరాక్రమము, దాతృత్వము మున్నగు వానిలో మహేంద్రుని మించినవాడును

158. సంగ్రహః : యుగాంతమున నామ రూపాత్మకమగు ప్రపంచమునం తను తిరిగి తనయందు చేర్చుకొనువాడును

159. సర్గః : సృష్టియు సృష్టికారణమును తనే అయినవాడును

160. ధృతాత్మా : స్థిర చిత్తుడును

161. నియమః : సర్వప్రాణులను వాటివాటి కర్మలయందు నియమించు వాడును

162. యమః : అంతర్‌వర్తిగా ఉండి సర్వజీవులను తన ఇష్టానుసారము నడిపించు కొనువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**వేద్యో వైద్యః సదాయోగీ వీరహా మాధవో మధుః,**
**అతీంద్రియో మహామాయో మహోత్సాహో మహాబలః.** 18

163. వేద్యః : మోక్షకాములు తెలుసుకొనవలసినవాడును

164. వైద్యః : సర్వశాస్త్ర ప్రవీణుడును

165. సదాయోగీ : ఎల్లప్పుడు చిదానందుడైయుండువాడును

166. వీరహా : సాధకులలో జనించు బలీయమైన అధర్మప్రేరణలను నిర్మూలించువాడును

167. మాధవః : అర్జునునకు ఆత్మజ్ఞానము నను గ్రహించువాడును

168. మధుః : ఆశ్రితులకు అమృతమువంటివాడును

169. అతీంద్రియః : ఇంద్రియముల జ్ఞానముద్వారా గ్రహింపరానివాడును

170. మహామాయః : మాయావులను మించిన మాయావియును

171. మహోత్సాహః : భక్తుల ననుగ్రహించుటయందు నిరంతరము ఉత్సాహముతో ఉండువాడును

172. మహాబలః : బలవంతు లందరికంటె బలవంతుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

మహాబుద్ధిర్ మహావీర్యో మహాశక్తిర్ మహాద్యుతిః,
అనిర్దేశ్యవపుః శ్రీమా నమేయాత్మా మహాద్రిధృక్. 19

173. మహాబుద్ధిః : బుద్ధి వికాసము కలవారిలో శ్రేష్ఠుడును

174. మహావీర్యః : బ్రహ్మాండము లెన్నిటినైనను సృష్టింపగలవాడును

175. మహాశక్తిః : ఇచ్ఛాశక్తి క్రియాశక్తి జ్ఞానశక్తి అనునవి అమితముగా కలవాడును

176. మహాద్యుతిః : విశేషముగ శోభించుచుండువాడును

177. అనిర్దేశ్యవపుః : నిరూపింపరాని మూర్తియును

178. శ్రీమాన్ : సర్వవిధైశ్వర్యములు సమగ్రముగా కలవాడును

179. అమేయాత్మా : ఊహింపరాని బుద్ధిశాలియును

180. మహాద్రి ధృక్ : మందర గోవర్ధన పర్వతములను అవలీలగ యెత్తినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

మహేష్వాసో మహీభర్తా శ్రీనివాసః సతాంగతిః,
అనిరుద్ధః సురానందో గోవిందో గోవిదాంపతిః. 20

181. మహేష్వాసః : శార్ఙ్గమను మేటి ధనువును ధరించినవాడును

182. మహీభర్తా : భూమాతను పోషించి రక్షించుచుండువాడును

183. శ్రీనివాసః : శ్రీ మహాలక్ష్మికి స్థిరనివాసమైనవాడును

184. సతాంగతిః : శాస్త్రచోదిత మార్గమున గమించు సజ్జనులకు పరమగతి అయిన వాడును

185. అనిరుద్ధః : తన మాటకు ఎదురు లేనివాడును

186. సురానందః : సద్గుణములు కలవారిని సంతోషపెట్టువాడును

187. గోవిందః : శ్రీకృష్ణుడుగా గోవులను పోషించి రక్షించినవాడును

188. గోవిదాం పతిః : వేదవిదులలో సర్వశ్రేష్ఠుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాము]*

మరీచిర్ దమనో హంసః సుపర్ణో భుజగోత్తమః,
హిరణ్యనాభః సుతపాః పద్మనాభః ప్రజాపతిః. 21

189. మరీచిః : తేజస్సంపన్నులలో తేజస్సు అయినవాడును

190. దమనః : ఆసురీశక్తులను అదుపులో ఉంచువాడును

191. హంసః : తన్ను ధ్యానించుకొనువారికి సంసారభయము లేకుండ చేయువాడును

192. సుపర్ణః : జీవుడుగా ధర్మాధర్మరూపములైన రెక్కలు కట్టుకుని యెగురుచుండువాడును

193. భుజగోత్తమః : పరమేశ్వరునకు పడక కాగలిగిన సర్వశ్రేష్ఠుడును

194. హిరణ్యనాభః : ప్రపంచరూపమున తన విభూతిని ప్రదర్శించు చతుర్ముఖునకు పుట్టువు నిచ్చిన నాభి కలవాడును

195. సుతపాః : బదరికాశ్రమమున నరనారాయణులుగా తీవ్రతప మాచరించినవాడును

196. పద్మనాభః : హృదయపద్మమధ్యమున భాసించువాడును

197. ప్రజాపతిః : అనంత జీవరాశికి తండ్రియును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అమృత్యుః సర్వదృక్ సింహః సంధాతా సంధిమాన్ స్థిరః,
అజో దుర్మర్షణః శాస్తా విశ్రుతాత్మా సురారిహా. 22

198. అమృత్యుః : మరణముగాని మరణకారణముగాని లేనివాడును

199. సర్వదృక్ : ప్రాణుల పుణ్యపాపములను సర్వదా గ్రహించుచుండువాడును

200. సింహః : దారి తెన్నులు లేని మహారణ్యమువంటి విషయ సుఖముల నడుమవిహరించుచుండు వారికి సింహమువలె భయముగొలుపువాడును

201. సంధాతా : ఎవరి కర్మకు తగిన ఫలమును వారు అనుభవించునట్లు చేయువాడును

202. సంధిమాన్ : ఎల్లప్పుడు భక్తులకు అండగా ఉండువాడును

203. స్థిరః : సర్వకాల సర్వావస్థల యందు ఒకేవిధముగ నుండువాడును

204. అజః : భక్తుల హృదయములలో సర్వదా మెలగుచుండువాడును

205. దుర్మర్షణః : దుర్జనులకు సహింపరానివాడును

206. శాస్తా : శ్రుతులు స్మృతులు మున్నగువానిద్వారా ప్రజలను శాసించువాడును

207. విశ్రుతాత్మా : తన్ను గురించి తెలియనివారు లేనివాడును

208. సురారిహా : దివ్యత్వమునకై పాటుబడుచుండువారిని అడుగడుగున యెదుర్కొను అహంభావాది ఆసురీ శక్తుల నంతరింపజేయువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

గురుర్ గురుతమో ధామ సత్యః సత్యపరాక్రమః,
నిమిషో (అ)నిమిషః స్రగ్వీ వాచస్పతి రుదారధీః. 23

209. గురుః : ఆత్మవిద్యను బోధించువాడును

210. గురుతమః : ఆత్మవిద్యాబోధకుల కెల్లరకు గురువైనవాడును

211. ధామ : భక్తులు చేరదలచు పరమోత్కృష్టస్థానమైనవాడును

212. సత్యః : సత్య స్వరూపుడును

213. సత్యపరాక్రమః : యథార్థ నిరూపణకు యెట్టి పరిస్థితినైనను యెదుర్కొనువాడును

214. నిమిషః : సర్వవేళలా అంతర్దృష్టితో నుండువాడును

215. అనిమిషః : పరమసాక్షిగా సదా జాగరూకుడై యుండువాడును

216. స్రగ్వీ : వైజయంతి యను వాడని పూలమాలను ధరించి యుండువాడును

217. వాచస్పతి రుదారధీః : మోక్షధర్మ ప్రబోధకుడయ్యు, సాధకులలోని ధర్మాతి క్రమణమును సహింపగల ఉదారస్వభావుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**అగ్రణీర్ గ్రామణీః శ్రీమాన్ న్యాయో నేతా సమీరణః,**
**సహస్రమూర్ధా విశ్వాత్మా సహస్రాక్షః సహస్రపాత్.** 24

218. అగ్రణీః : ముముక్షువులకు ముందు నడచి దారి చూపువాడును

219. గ్రామణీః : ఆశ్రితగణమును అదుపాజ్ఞలలో ఉంచుకొనువాడును

220. శ్రీమాన్ : పరిపూర్ణమగు జ్ఞానము తేజస్సు ఐశ్వర్యము మున్నగు వానితో శోభించుచుండువాడును

221. న్యాయః : సత్ పదార్థ గ్రహణమునకు ఉపకరించు తర్కము, యుక్తి, తనే అయినవాడును

222. నేతా : భక్తులను పరమపదము దిక్కుగా తీసుకుపోవువాడును

223. సమీరణః : పంచప్రాణముల రూపమున జీవులకు చైతన్యము కలిగించుచుండువాడును

224. సహస్రమూర్ధా : వేయిపడగలు కల అనంతుని రూపమున విశ్వము నంతను మోయుచుండువాడును

225. విశ్వాత్మా : ప్రపంచమంతటా నిండియుండువాడును

226. సహస్రాక్షః : విశ్వమూర్తిగా అనంత నేత్రములు కలవాడును

227. సహస్రపాత్ : విశ్వరూపుడుగా అనంతపాదములు కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**ఆవర్తనో నివృత్తాత్మా సంవృతః సంప్రమర్దనః,**
**అహః సంవర్తకో వహ్ని రనిలో ధరణీధరః.** 25

228. ఆవర్తనః : సంసారచక్రమును సర్వదా త్రిప్పుచుండువాడును

229. నివృత్తాత్మా : ప్రపంచముతో యెట్టి సంబంధము లేనివాడును

230. సంవృతః : జీవుదుగా అవిద్యారూపమైన మాయచే ఆవరింపబడి యుండువాడును

231. సంప్రమర్దనః : రాక్షసాంశ కలవారిని నిర్దాక్షిణ్యముగా పీడించు వాడును

232. అహః సంవర్తకః : సూర్యుని రూపమున క్రమముగ రేయింబవళ్ళు కల్పించు చుండువాడును

233. వహ్నిః : యజ్ఞములయందు హోమకుండములలో అగ్నిరూపమున నుండువాడును

234. అనిలః : ప్రకృతిలో వాయురూపమున, శరీరములలో ప్రాణరూపమున నుండువాడును

235. ధరణీధరః : దిగ్గజముల రూపమున భూభారము వహించుచుండు వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సుప్రసాదః ప్రసన్నాత్మా విశ్వధృగ్ విశ్వభుగ్ విభుః,
సత్కర్తా సత్కృతః సాధుః జహ్నుర్ నారాయణో నరః. 26

236. సుప్రసాదః : శత్రుత్వము వహించినవారినికూడ అనుగ్రహించు వాడును

237. ప్రసన్నాత్మా : రాగ ద్వేషాదులచే కలుషితముకాని అంతఃకరణము కలవాడును

238. విశ్వధృక్ : తన స్వరూపమే అయిన బ్రహ్మాండమునంతను ధరించి యుండువాడును

239. విశ్వభుక్ : జీవునిరూపమున ప్రపంచములోని ద్వంద్వాదుల ననుభ వించువాడును

240. విభుః : బ్రహ్మ మొదలు గడ్డిపోచ వరకు గల విభిన్నరూపముల గోచరించుచుండువాడును

241. సత్కర్తా : సజ్జనులను సత్కరించువాడును

242. సత్కృతః : పూజనీయులచేత గూడ పూజింపబడువాడును

243. సాధుః : ధర్మమార్గమున చరించుచుండువాడును

244. జహ్నుః : ప్రేమతో సర్వజీవులను బంధించువాడును

245. నారాయణః : నరులకు ఆశ్రయుడైనవాడును

246. నరః : కర్మానుసారము జీవులను వారి వారి గమ్యములకు చేర్చువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అసంఖ్యేయో (అ)ప్రమేయాత్మా విశిష్టః శిష్టకృత్ శుచిః,
సిద్ధార్థః సిద్ధసంకల్పః సిద్ధిదః సిద్ధిసాధనః. 27

247. అసంఖ్యేయః : అనంతమైన నామరూపాదులు కలవాడును

248. అప్రమేయాత్మా : ప్రత్యక్ష అనుమానాది ప్రమాణములచే నిరూపింపరాని వాడును

249. విశిష్టః : సజ్జను లందరిలోను సర్వశ్రేష్ఠుడును

250. శిష్టకృత్ : సాధుజన సంరక్షకుడును

251. శుచిః : మాయాదూరు డగుటవలన పరిశుద్ధుడును

252. సిద్ధార్థః : పురుషార్థముల నన్నిటిని పొందినవాడును

253. సిద్ధసంకల్పః : కోరిక పుట్టుటకు మునుపే ఆ కోరిక తీరిపోయిన స్థితిలో ఉండువాడును

254. సిద్ధిదః : సాధకులకు వారి వారి కర్మల కనుగుణమైన ఫలమును ప్రసాదించువాడును

255. సిద్ధిసాధనః : కార్యము నెరవేరుటకు అనుకూలించు సాధన సంపత్తి అయినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

వృషాహీ వృషభో విష్ణుర్ వృషపర్వా వృషోదరః,
వర్ధనో వర్ధమానశ్చ వివిక్తః శ్రుతిసాగరః. 28

256. వృషాహీ : తన స్మరణ కల ప్రతిముహూర్తము పవిత్రమైనదిగా చేయువాడును

257. వృషభః : భక్తులకు, యేది అవసరమో అది కొఱతలేకుండ సమకూర్చువాడును

258. విష్ణుః : సర్వ సద్గుణములు సంపూర్ణముగా కలవాడును

259. వృషపర్వా : తన్ను చేరగోరువారికి ధర్మసోపానముల నేర్పరచిన వాడును

260. వృషోదరః : ధర్మభండారమైనవాడును

261. వర్ధనః : ఆశ్రితులవైన సర్వశ్రేయములను పెంపొందించువాడును

262. వర్ధమానః : ప్రపంచరూపమున క్షణక్షణము వృద్ధిజెందుచుండు వాడును

263. వివిక్తః : మాయామయమగు ప్రపంచముతో యెట్టి సంబంధము లేనివాడును

264. శ్రుతిసాగరః : నదులు సముద్రునివలె వేదమంత్రములు తన్ను ఆశ్రయించినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరిం~చుచున్నాను]*

సుభుజో దుర్ధరో వాగ్మీ మహేంద్రో వసుదో వసుః,
నైకరూపో బృహద్రూపః శిపివిష్టః ప్రకాశనః. 29

265. సుభుజః : వరద అభయ హస్తములు కలవాడును

266. దుర్ధరః : యోగీశ్వరులకుకూడ అతికష్టమునగాని పట్టుబడనివాడును

267. వాగ్మీ : ఆత్మజ్ఞానమును వెలువరించువాడును

268. మహేంద్రః : దేవేంద్రునకు కూడ ప్రభుదును

269. వసుదః : భక్తులకు యెప్పుడేది అవసరమో అప్పుడది సమకూర్చు వాడును

270. వసుః : భక్తిదూరులకు మఱుగుపడి యుండువాడును

271. నైకరూపః : తన మాయాశక్తి ద్వారా అనేక రూపములు ధరించు చుండువాడును

272. బృహద్రూపః : బ్రహ్మాండమంతయు తన రూపమే అయినవాడును

273. శిపివిష్టః : సూర్యకిరణముల యందలి శక్తి తనే అయినవాడును

274. ప్రకాశనః : సర్వమును ప్రకాశింపజేయువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఓజస్తేజోద్యుతిధరః ప్రకాశాత్మా ప్రతాపనః,
ఋద్ధః స్పష్టాక్షరో మంత్రః చంద్రాంశుర్ భాస్కరద్యుతిః. 30

275. ఓజస్ తేజో ద్యుతిధరః : సమగ్రమైన ఆకర్షణశక్తీ, శౌర్యసంపదా, దీప్తీకలవాడును

276. ప్రకాశాత్మా : తేజోమయ మూర్తియును

277. ప్రతాపనః : సూర్యాగ్నుల రూపమున భూమిని తపింపజేయువాడును

278. బుద్ధః : ధర్మము, జ్ఞానము, వైరాగ్యము మున్నగునవి సమగ్రముగ కలవాడును

279. స్పష్టాక్షరః : 'ఓమ్' అను దివ్యాక్షరము ద్వారా సూచింపబడువాడును

280. మంత్రః : దివ్యమంత్ర స్వరూపుడును

281. చంద్రాంశుః : చంద్రకిరణములవలె, సాధకులకు తాపోపశమనము కలిగించువాడును

282. భాస్కరద్యుతిః : సూర్యుడు చీకటినివలె భక్తుల హృదయములలోని అజ్ఞానమును తొలగించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అమృతాంశూద్భవో భానుః శశబిందుః సురేశ్వరః,
ఔషధం జగతస్సేతుః సత్యధర్మ పరాక్రమః. 31

283. అమృతాంశూద్భవః : చంద్రుని పుట్టువునకు కారణమైనవాడును

284. భానుః : సర్వత్రా ప్రకాశించుచుండువాడును

285. శశబిందుః : కుందేలువంటి సౌందర్యలాంఛనము కల చంద్రుడును

286. సురేశ్వరః : మహాదాతలలో శ్రేష్ఠుడును

287. ఔషధం : సంసార రోగ పీడితులకు శాంతి చేకూర్చు 'భగవన్నామ' మను మందు అయినవాడును

288. జగతస్సేతుః : ప్రపంచమునకూ పరమపదమునకూ మధ్య వంతెన వంటివాడును

289. సత్యధర్మ పరాక్రమః : మిథ్యకాని ధర్మమూ పరాక్రమమూ కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**భూతభవ్యభవన్నాథః పవనః పావనో (అ)నలః,**
**కామహా కామకృత్ కాంతః కామః కామప్రదః ప్రభుః.** 32

290. భూత భవ్య భవన్నాథః : సుఖశాంతులు కోరు ప్రాణులచే త్రికాలములయందు ప్రార్థింపబడువాడును

291. పవనః : సర్వమును పవిత్రీకరించు వాయురూపమున నుండువాడును

292. పావనః : వాయువునందలి చలనశక్తి అయినవాడును

293. అనలః : ప్రాణధారణకు అత్యవసరమైన అగ్నిరూపమున నుండు వాడును

294. కామహా : సాధకులలోని అశుభవాసనల నంతరింపజేయువాడును

295. కామకృత్ : భక్తుల హృదయములలో శుభంకరమైన కోరికలను, భావనలను ప్రేరణలను కలిగించువాడును

296. కాంతః : శాంతము శివము సుందరము అయిన మూర్తి కలవాడు కావున అందరిచేత ప్రేమింపబడువాడును

297. కామః : ధర్మ అర్థ కామ మోక్షముల నభిలషించువారిచే కోరబడు వాడును

298. కామప్రదః : ఎవ రేది కోరిన అది వారికి యిచ్చువాడును

299. ప్రభుః : ఏ పనినైనను చేయుటకు, చేయుకుండుటకు, లేదా, తనకు తోచినట్లు చేయుటకు సమర్థుడైనవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**యుగాదికృద్ యుగావర్తో నైకమాయో మహాశనః,**
**అదృశ్యో వ్యక్తరూపశ్ చ సహస్రజి దనంతజిత్.** 33

300. యుగాదికృత్ : కృతాది యుగములను ప్రారంభించినవాడును

301. యుగావర్తః : యుగముల తరువాత యుగములను తిరిగి తిరిగి కల్పించుచుండువాడును

302. నైకమాయః : తన మాయాశక్తిని అనేకరూపముల ప్రదర్శించు చుండువాడును

303. మహాశనః : సాధకులలోని కామవాసనలను కబళించుచుండువాడును

304. అదృశ్యః : స్థూలదృష్టితో చూచినవారికి కనిపించనివాడును

305. వ్యక్తరూపః : ధ్యానావస్థలో స్పష్టముగా గోచరించువాడును

306. సహస్రజిత్ : అనేకమంది భక్తులను ప్రేమతో జయించినవాడును

307. అనంతజిత్ : అంతులేనంతమంది భక్తులతో అనంతవిధముల క్రీడించుచు వారందరిని తనకు వశ్యులగునట్లు చేసుకొనువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఇష్టో (అ)విశిష్టః శిష్టేష్టః శిఖండీ నహుషో వృషః,
క్రోధహా క్రోధకృత్కర్తా విశ్వబాహుర్ మహీధరః. 34

308. ఇష్టః : పరమానందస్వరూపుడుకావున అందరిచేత ప్రేమింపబడు వాడును

309. అవిశిష్టః : అన్నిట నంతర్యామిగా ఉండువాడుకావున దేనికిని భిన్నుడుకానివాడును

310. శిష్టేష్టః : సజ్జనులూ, భక్తిపరులూ అగువారు యెవరు యే పేరుతో పిలిచినను యే రూపమున నారాధించినను వారి ఇష్టదేవత తనే అగువాడును

311. శిఖండీ : నెమలిపురిని భూషణముగా ధరించిన శ్రీ కృష్ణుడును

312. నహుషః : సర్వభూతములను మాయతో బంధించువాడును

313. వృషః : ధర్మస్వరూపుడును

314. క్రోధహా : సాధకులలో క్రోధము లేకుండచేయువాడును

315. క్రోధకృత్‌కర్తా : క్రోధము, పగ, వహించి చరించువారిని నిర్మూలించువాడును

316. విశ్వబాహుః : సజ్జనులను ఆదుకొనుటకు, దుర్జనులను దండించుటకు సమర్థములైన చేతులు ప్రపంచమంతటా కలవాడును

317. మహీధరః : అందరి అర్చనల నందుకొనువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అచ్యుతః ప్రథితః ప్రాణః ప్రాణదో వాసవానుజః,
అపాంనిధి రధిష్ఠాన మప్రమత్తః ప్రతిష్ఠితః. 35

318. అచ్యుతః : ఎట్టి వికారములకు లోనుకానివాడును

319. ప్రథితః : ప్రపంచమంతటా పేరుమోసినవాడును

320. ప్రాణః : అంతట గోచరించు చైతన్యస్వరూపుడును

321. ప్రాణదః : ముల్లోకములకు ప్రాణశక్తిని ప్రసాదించువాడును

322. వాసవానుజః : వామనుడుగా ఇంద్రునకు తమ్ముడును

323. అపాంనిధిః : సముద్రరూపమున నుండువాడును

324. అధిష్ఠానం : సర్వసాధనలకు మూలాధారమైన శక్తియును

325. అప్రమత్తః : సాధనలో యేమరుపాటు లేనివాడును

326. ప్రతిష్ఠితః : తన మహిమయందే దృఢముగ నెలకొనియున్నవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**స్కందః స్కందధరో ధుర్యో వరదో వాయువాహనః,**
**వాసుదేవో బృహద్భాను రాదిదేవః పురందరః. 36**

327. స్కందః : అమృత రూపమున భక్తులదిక్కుగా ప్రవహించువాడును

328. స్కందధరః : ధర్మమార్గమున గమించువారికి అండగా ఉండు వాడును

329. ధుర్యః : సృష్టి స్థితి లయాదులను అవిచ్ఛిన్నముగ నిర్వహించువాడును

330. వరదః : వివేక వైరాగ్యయుతులకు పరమ పురుషార్థమైన మోక్షమును ప్రసాదించువాడును

331. వాయు వహనః : ఏడు రకముల వాయువులను [1] బ్రహ్మాండమంతట ప్రవర్తింపచేయువాడును

332. వాసుదేవః : విశ్వమంతటా నిండియుండి, సర్వజీవులతోను క్రీడించు వాడును

333. బృహద్భానుః : సూర్య చంద్రుల రూపమున బ్రహ్మాండమునంతను ప్రకాశింపజేయువాడును

334. ఆదిదేవః : సృష్టికార్యమును ప్రారంభించినవాడును

335. పురందరః : మహేశ్వరుడుగా, తారకాక్షుడు కమలాక్షుడు విద్యున్మాలి అను అసురుల పురములను ధ్వంసముచేసినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**అశోకస్ తారణస్ తారః శూరః శౌరిర్ జనేశ్వరః,**
**అనుకూలః శతావర్తః పద్మీ పద్మనిభేక్షణః. 37**

336. **అశోకః : శోకమోహములు, ఆకలిదప్పులు, జరామరణములు లేనివాడును**

[1] అవహవ, ప్రవహవ, అనువహవ, సంవహవ, వివహవ పరమవహవ పరివహవములు.

337. తారణః : భక్తులను సంసారసాగరమునుండి ఒడ్డుకు చేర్చువాడును

338. తారః : ఆశ్రితులకు జన్మ జరాది భయములు లేకుండ చేయువాడును

339. శూరః : కామ క్రోధాదులను జయించినవాడును

340. శౌరిః : శూరసేనుని వంగడమున శ్రీకృష్ణుడుగా ఉద్భవించినవాడును

341. జనేశ్వరః : పుట్టువుకల ప్రాణు లన్నిటికి ప్రభుడును

342. అనుకూలః : అందరకు తలలోని నాలుకవలె ఉండువాడును

343. శతావర్తః : ధర్మ సంరక్షణ కొరకు అనేక పర్యాయములు ఆవిర్భవించినవాడును

344. పద్మీ : జీవితవికాసమునకు చిహ్నమైన పద్మము హస్తమున కలవాడును

345. పద్మ నిభేక్షణః : శాంత్యానందములు ప్రసరించు చల్లనిచూపులు కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

పద్మనాభో (అ)రవిందాక్షః పద్మగర్భః శరీరభృత్,
మహర్ధిర్ ఋద్ధో వృద్ధాత్మా మహాక్షో గరుడధ్వజః. 38

346. పద్మనాభః : పద్మమువలె వికసించిన హృదయమధ్యమున భాసించు వాడును

347. అరవిందాక్షః : జ్ఞానులనుచూసినప్పుడు వికసించి, మూర్ఖులను చూసినపుడు ముకుళించుకుపోవు కన్నులు కలవాడును

348. పద్మగర్భః : పద్మమువంటి హృదయమధ్యమున ఉపాసింపబడు వాడును

**349. శరీరభృత్ : ఆహారాదులతో శరీరములను పోషించుచుండువాడును**

350. మహర్షిః : అనంతైశ్వర్యము కలవాడును

351. ఋద్ధిః : విశ్వరూపమున విస్తరించినవాడును

352. వృద్ధాత్మా : సృష్టికి పూర్వమే ఉన్నవాడును

353. మహాక్షః : ఉపాధులలోని సర్వవిషయములు గ్రహింపగలవాడును

354. గరుడధ్వజః : తన పతాకమునందు గరుడ చిహ్నము కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అతులః శరభో భీమః సమయజ్ఞో హవిర్హరిః,
సర్వలక్షణలక్షణ్యో లక్ష్మీవాన్ సమితింజయః. 39

355. అతులః : తనకు సాటిలేనివాడును

356. శరభః : నశ్వరమైన శరీరములందుండి ప్రకాశించుచుండువాడును

357. భీమః : దుష్టచిత్తులకు భీతిగొలుపువాడును

358. సమయజ్ఞః : సర్వప్రాణులను సమభావముతో చూసుకొనుట తన్ను పూజించుటగా యెంచుకొనువాడును

359. హవిర్ హరిః : తన్ను స్మరించుకొనుచుండువారి పాపములను హరించువాడును

360. సర్వలక్షణ లక్షణ్యః : సర్వ శబ్దములు, నామములు, తన్ను స్ఫురింపజేయునవే అయినవాడును

361. లక్ష్మీవాన్ : సర్వదా లక్ష్మీసమేతుడై ఉండువాడును

362. సమితింజయః : ధర్మాధర్మములమధ్య జరుగు సర్వసంగ్రామముల యందు సర్వదా విజయమునే పొందువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

విక్షరో రోహితో మార్గో హేతుర్ దామోదరః సహః,
మహీధరో మహాభాగో వేగవా నమితాశనః. 40

363. విక్షరః : భక్తులపట్ల తఱుగులేని ప్రేమ కలవాడును

364. రోహితః : మత్స్యరూపము ధరించినవాడును

365. మార్గః : పరమానంద ప్రాప్తికి 'రాచబాట' యును

366. హేతుః : విశ్వోత్పత్తికి ఉపాదాన[1] నిమిత్త[2] కారణములు అయినవాడును

367. దామోదరః : ఇంద్రియ నిగ్రహము మున్నగు సద్గుణముల ద్వారా గ్రహింపనైనవాడును

368. సహః : ఎవరేమన్నను, యేమి చేసినను సహించుకొనగలవాడును

369. మహీధరః : కులపర్వతములరూపమున భూమిని మోయుచుండువాడును

370. మహాభాగః : మేటి రూపములలో మహదైశ్వర్యముల ననుభవించుచుండువాడును

371. వేగవాన్ : తన శరణు కోరిన భక్తులను తక్షణ మే ఆదుకొనువాడును

372. అమితాశనః : విశ్వమూర్తిగా పుడమిపంట నంతను అనుభవించుచుండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

[1] కుండ తయారగుటకు మట్టిమాదిరి.

[2] కుండ తయారు చేయుటకు చక్రము మాదిరి.

ఉద్భవః క్షోభణో దేవః శ్రీగర్భః పరమేశ్వరః,
కరణం కారణం కర్తా వికర్తా గహనో గుహః. 41

373. ఉద్భవః : భక్తుల సంసారబంధములు త్రెంచివేయువాడును

374. క్షోభణః : అధర్మపరులలో కల్లోలము కలిగించువాడును

375. దేవః : జీవులను మాయతో బంధించి, వారిని తన ఇచ్ఛవచ్చినట్లు బొమ్మలవలె ఆడించువాడును

376. శ్రీగర్భః : సర్వైశ్వర్యములు తనయందు కలవాడును

377. పరమేశ్వరః : సర్వభూతహితము నభిలషించుచుండువాడును

378. కరణం : తన్ను చేరుటకు తనమీది భక్తియే సాధనముగా కలవాడును

379. కారణం : భక్తికి మూలాధారమైనవాడును

380. కర్తా : సర్వ స్వతంత్రుడును

381. వికర్తా : నానావిధములైన 'సృష్టి' చేయువాడును

382. గహనః : భక్తుడుగా, దేహాభిమానులకు గ్రహింపరాని చేతలు, శక్తి సామర్థ్యములు కలవాడును

383. గుహః : గుండెగుహయం దుండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

వ్యవసాయో వ్యవస్థానః సంస్థానః స్థానదో ధ్రువః,
పరర్థిః పరమస్పష్టః తుష్టః పుష్టః శుభేక్షణః. 42

384. వ్యవసాయః : తలపెట్టిన పనిని నిర్విఘ్నముగ నెరవేర్చుకొను శక్తికలవాడును

385. వ్యవస్థానః : వ్యవహారము లన్నియు యథాక్రమముగ నిర్వహించు వాడును

386. సంస్థానః : అంతిమమున సర్వజీవులకు విశ్రమస్థానమగువాడును

387. స్థానదః : ఎవరి అర్హతకు తగిన స్థానమున వారిని ఉంచువాడును

388. ధ్రువః : మార్పు సహజమైన ప్రపంచమున మార్పు లేకుండువాడును

389. పరర్ధిః : సర్వోత్కృష్టమైన వైభవము కలవాడును

390. పరమస్పష్టః : మనోవిజయముసాధించినవారికి కట్టెదుట కనిపించు వాడును

391. తుష్టః : భక్తులు యెప్పుడు యేమి సమర్పించుకున్నను పరమానంద ముతో స్వీకరించువాడును

392. పుష్టః : సర్వదా సర్వవిధముల పరిపూర్ణుడైయుండువాడును

393. శుభేక్షణః : తన దృష్టి నాకర్షించుకున్నవారికి సర్వశ్రేయములు చేకూర్చువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

రామో విరామో విరజో మార్గో నేయో నయో (అ)నయః,
వీరః శక్తిమతాం శ్రేష్ఠో ధర్మో ధర్మవిదుత్తమః. 43

394. రామః : యోగులకు ధ్యేయమైన పరమానంద స్వరూపుడును

395. విరామః : పరమశాంతికి నిలయమైనవాడును

396. విరజః : విషయవాంఛలు లేనివాడును

397. మార్గః : అమృతత్వ సిద్ధికి యేకైకమార్గమైనవాడును

398. నేయః : ఆత్మజ్ఞానము ద్వారా, జీవుని పరమాత్మతో చేర్చువాడును

399. నయః : విషయవాసనలనుండి జీవుని పరమపదముదిక్కుగా తీసుకు పోవువాడును

400. అనయః : తనకు దారిచూపవలసినవారు వేరొకరు లేనివాడును

401. వీరః : తన్ను తలచుకున్నంతనే తన విరోధుల గుండెలు నీరగునట్లు చేయువాడును

402. శక్తిమతాం శ్రేష్ఠః : శక్తి సంపన్నులలో[1] శ్రేష్ఠుడును

403. ధర్మః : సుఖశాంతులు పొందుటకు సాధనమైనవాడును

404. ధర్మవిదుత్తమః : ధర్మము నెరిగిచరించువారిలో ప్రధానుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

వైకుంఠః పురుషః ప్రాణః ప్రాణదః ప్రణవః పృథుః,
హిరణ్యగర్భః శత్రుఘ్నో వ్యాప్తో వాయు రధోక్షజః. 44

405. వైకుంఠః : సృష్ట్యారంభమున పంచమహాభూతములను సం..ంము కలిపినవాడును

406. పురుషః : సర్వవిధ పాపములను నశింపజేయువాడును

407. ప్రాణః : సర్వేంద్రియములయందు చైతన్యశక్తిగా ఉండువాడును

408. ప్రాణదః : సృష్ట్యారంభమున సర్వజీవులకు ప్రాణము కల్పించువాడును

409. ప్రణవః : దేవతలచేతగూడ స్తుతింపబడు 'ఓమ్‌కార' స్వరూపుడును

410. పృథుః : విశ్వశ్రేయముకొఱకు వేనుని కుమారుడైన పృథువుగా జనించినవాడును

1 ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తి, అనునవి అమితము గా కలవారిలో....

411. హిరణ్యగర్భః : సర్వైశ్వర్యసంపన్నములైన బ్రహ్మాండములన్నియు తన యందు కలవాడును

412. శత్రుఘ్నః : సాధకులకు పతనముచేకూర్చదలచు అంతఃశత్రువులను నిర్మూలించువాడును[1]

413. వ్యాప్తః : సర్వప్రాణులపట్ల సుముఖుడైయుండువాడును

414. వాయుః : భక్తులను వెదకుకొనుచు పోవువాడును

415. అధోక్షజః : సర్వదా అంతర్ముఖుడై ఉండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఋతుః సుదర్శనః కాలః పరమేష్ఠీ పరిగ్రహః,
ఉగ్రః సంవత్సరో దక్షో విశ్రామో విశ్వదక్షిణః. 45

416. ఋతుః : ఋతువుల రూపమున శోభించువాడును

417. సుదర్శనః : భక్తులకు మంగళప్రదమైన రూపమున గోచరించు వాడును

418. కాలః : తనతో విరోధించినవారిని మృత్యురూపమున నిర్మూలించు వాడును

419. పరమేష్ఠీ : విస్తరించిన తన మహిమచే సర్వదా పరివేష్ఠింపబడి యుండువాడును

420. పరిగ్రహః : భక్తులకు సర్వత్రా గోచరించువాడును

421. ఉగ్రః : విధి నిర్వహణమునందు అలసత్వముచూపిన యెంతటివారి నైనను కఠినముగ శిక్షించువాడును

కామక్రోధాదులను...

422. సంవత్సరః : కాలాత్మకుడైన తనలో సర్వభూతములు కొంతకాలము వసించునట్లు చేయువాడును

423. దక్షః : ఎంతటి మహత్కార్యమునైనను సమర్థతతో సత్వరముగ నిర్వహించువాడును

424. విశ్రామః : కర్మఫల మనుభవించిన ప్రాణులకు విశ్రమస్థానమగు వాడును

425. విశ్వదక్షిణః : మంచి చెడ్డ లాలోచింపక, అందరిని దయతోచూచు చుండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

విస్తారః స్థావరః స్థాణుః ప్రమాణం బీజమవ్యయమ్,
అర్థో (అ)నర్థో మహాకోశో మహాభోగో మహాధనః. 46

426. విస్తారః : తనయందు ప్రపంచమంతయు విస్తరించియుండువాడును

427. స్థావరఃస్థాణుః : సర్వత్రా నిండియుండుటవలన, కదలుటగాని మెదలుటగాని లేనివాడును

428. ప్రమాణం : జ్ఞానస్వరూపుడుకావున సర్వధర్మములకు ఆధారభూతుడును

429. బీజమవ్యయం : నశించుట అనునదిలేని ధర్మబీజమైనవాడును

430. అర్థః : పరమానందస్వరూపుడుకావున అందరిచేత కోరబడువాడును

431. అనర్థః : ఆత్మజ్ఞానస్వరూపుడుకావున తను కోరదగినది యేదియు లేని వాడును

432. మహాకోశః : అన్నమయాది పంచమహాకోశములచే[1] ఆవరింపబడి యుండు వాడును

433. మహాభోగః : భక్తులకు పరమసుఖమును ప్రసాదించువాడును

434. మహాధనః : ఎంతగా పంచిపెట్టినను తఱగని పరమానందరూపమైన ఐశ్వర్యముకలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అనిర్విణ్ణః స్థవిష్ఠో (అ) భూర్ ధర్మయూపో మహామఖః,
నక్షత్రనేమిర్ నక్షత్రీ క్షమః క్షామః సమీహనః. 47

435. అనిర్విణ్ణః : ఎల్లప్పుడు సంతుష్టితో ఉండువాడు కావున వేదనలేని వాడును

436. స్థవిష్ఠః : విశ్వరూపమున భూమ్యాకాశములందు దట్టముగా నిండి యుండువాడును

437. అభూః : ఆత్మసాక్షాత్కారమునంది యుండుటవలన పునర్జన్మ లేనివాడును

438. ధర్మయూపః : యజ్ఞపశువులు యూపమునకువలె, పరమార్థసిద్ధికి సాధనములైన ధర్మములన్నియు తనకు బంధింపబడియున్నవాడును

439. మహామఖః : జన్మరాహిత్యమును చేకూర్చు సత్కర్మలన్నియు తననే ఉద్దేశించిచేయబడువాడును

440. నక్షత్రనేమిః : జ్యోతిశ్ చక్రమును ప్రవర్తింపజేయువాడును

441. నక్షత్రీ : తారాగణమున ప్రముఖుడైన చంద్రుడును

---

[1] అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములంచే.......

442. క్షమః : ప్రపంచములోని అజ్ఞానమును, అజ్ఞానజనితమైన కార్యములను అతిసహనముతో భరించువాడును

443. క్షామః : సర్వము నశించిన పిమ్మట మిగిలియుండువాడును

444. సమీహనః : సర్వదా సర్వభూతహితమునే కోరుచుండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

యజ్ఞ ఇజ్యో మహేజ్యశ్చ క్రతుః సత్త్రం సతాం గతిః,
సర్వదర్శీ విముక్తాత్మా సర్వజ్ఞో జ్ఞానముత్తమమ్. 48

445. యజ్ఞః : సర్వభూతహితమును కోరి సర్వార్పణ బుద్ధితో చేయబడు సత్కర్మల రూపమున నుండువాడును

446. ఇజ్యః : సర్వవిధ సత్కర్మలు తన అనుగ్రహము కొఱకే చేయబడువాడును

447. మహేజ్యః : మోక్షప్రదాతకావున, సర్వవిధ యజ్ఞములందు ఆవాహన చేయబడి ప్రధానముగ అర్చింపబడవలసిన వాడును

448. క్రతుః : యూపముతో కూడిన యజ్ఞ మగువాడును

449. సత్త్రం : సజ్జనులను సంరక్షించువాడును

450. సతాంగతిః : సత్పురుషులకు పరమాశ్రయుడైనవాడును

451. సర్వదర్శీ : ప్రాణుల మంచి చెడ్డ లన్నింటిని తెలుసుకొనగలవాడును

452. విముక్తాత్మా : మాయామయమైన ప్రపంచ విషయముల మీదికి పోని మనసుకలవాడును

453. సర్వజ్ఞః : సర్వము తనే కావున తనకు తెలియనిదేమియు లేనివాడును

454. జ్ఞానముత్తమం : సంపూర్ణమైన ఆత్మజ్ఞానము కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**సువ్రతః సుముఖః సూక్ష్మః సుఘోషః సుఖదః సుహృత్,**
**మనోహరో జితక్రోధో వీరబాహుర్ విదారణః. 49**

455. సువ్రతః : సర్వభూతములకు అభయమిచ్చుట యను పరమోత్కృష్ట మైన వ్రతము కలవాడును

456. సుముఖః : ఏ విధమైన భావవికారములు లేక సర్వదా ప్రసన్న వదనముతో ఒప్పారువాడును

457. సూక్ష్మః : సర్వత్రా 'ఉండి లేనట్లుందు'వాడును

458. సుఘోషః : మంగళప్రదమైన వేదరూపవాణి కలవాడును

459. సుఖదః : ధర్మమార్గమున చరించువారికి సుఖము చేకూర్చువాడును

460. సుహృత్ : ప్రతిఫలము నాసింపకయే ఉపకారము చేయువాడును

461. మనోహరః : భక్తుల హృదయముల నాకర్షించువాడును

462. జితక్రోధః : కోపము లేనివాడును

463. వీరబాహుః : ధర్మరక్షణకు అవసరమైన బాహుబలము కలవాడును

464. విదారణః : దుష్టచిత్తులను చీల్చి చెండాడువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**స్వాపనః స్వవశో వ్యాపీ నైకాత్మా నైకకర్మకృత్,**
**వత్సరో వత్సలో వత్సీ రత్నగర్భో ధనేశ్వరః. 50**

465. స్వాపనః : అజ్ఞానరూపమైన మాయను ప్రాణులమీద ప్రయోగించు వాడును

466. స్వవశః : సర్వ స్వతంత్రుడును

467. వ్యాపీ : సర్వదా సర్వత్ర ఉండువాడును

468. నైకాత్మా : వివిధ మూర్తులలో విరాజిల్లుచుండువాడును

469. నైకకర్మకృత్ : విశిష్టమైన వివిధ కర్మ లొనర్చుచుండువాడును

470. వత్సరః : శ్రీకృష్ణుడుగా గోవత్సములను బృందావనము చేర్చిన వాడును

471. వత్సలః : భక్తులను ప్రేమతో చూచుకొనుచుండువాడును

472. వత్సీ : ప్రపంచరూపమున విశేష సంతానము కలవాడును

473. రత్నగర్భః : సముద్రమున రత్నములువలె తనయందు సర్వైశ్వర్య ములు కలవాడును

474. ధనేశ్వరః : ఆశ్రితులకు సర్వశ్రేయములు సత్వరముగ చేకూర్చు వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ధర్మగుబ్ ధర్మకృద్ ధర్మీ సదసత్ క్షర మక్షరమ్,
అవిజ్ఞాతా సహస్రాంశుర్ విధాతా కృతలక్షణః. 51

475. ధర్మగుప్ : ధర్మ సంరక్షకుడును

476. ధర్మకృత్ : ధర్మప్రకారమే నడచుకొనువాడును

477. ధర్మీ : సర్వధర్మములకు ఆధారభూతుడును

478. సత్ : త్రికాలములయందు మార్పులేక, నిత్యుడై యుండువాడును

479. అసత్ : అనిత్యమగు ప్రపంచరూపమున గోచరించువాడును

480. క్షరం : క్షణక్షణము మార్పుచెందుచుండు విశ్వమగువాడును

481. అక్షరం : మార్పు సహజలక్షణముగాగల ప్రపంచమున మార్పు నెరుగని 'సద్' వస్తువైనవాడును

482. అవిజ్ఞాతా : మాయాకల్పితమైన కర్తృత్వ భోక్తృత్వాది భావములు కలిగిన జీవుడుగా, నిజస్వరూపజ్ఞానము లేకుండువాడును

483. సహస్రాంశుః : సూర్యచంద్రాదుల రూపమున అనంతకిరణములు కలిగి యుండువాడును

484. విధాతా : నామరూపాత్మకమైన సర్వమునకు మూలాధారమైన వాడును

485. కృతలక్షణః : వేదశాస్త్రాదులను వెలువరించినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

గభస్తినేమిః సత్త్వస్థః సింహో భూతమహేశ్వరః,
ఆదిదేవో మహాదేవో దేవేశో దేవభృద్ గురుః. 52

486. గభస్తినేమిః : అన్ని దిక్కులా వెలుగులు జిమ్ముచుండువాడును

487. సత్త్వస్థః : స్వాత్మానుభూతి, ప్రశాంతి, తృప్తి, ఆనందము, పరమాత్మనిష్ఠ, ప్రసాదగుణము అనునవి ప్రధానముగ కలవాడును

488. సింహః : అకారణముగ యే ప్రాణినీ హింసింపనివాడును

489. భూతమహేశ్వరః : సర్వప్రాణులను శాసింపగలవాడును

490. ఆదిదేవః : ప్రపంచమునకు తొలి వెలుగు అయినవాడును

491. మహాదేవః : సర్వదా ఆత్మానందమున మునిగియుండు దైవతముగా ఆరాధింపబడువాడును

492. దేవేశః : దివ్యజీవులను పాలించుకొనుచుండువాడును

493. దేవభృద్గురుః : మహేంద్రునకు జ్ఞానోపదేశముచేసినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**ఉత్తరో గోపతిర్ గోప్తా జ్ఞానగమ్యః పురాతనః,**
**శరీరభూతభృద్ భోక్తా కపీంద్రో భూరిదక్షిణః. 53**

494. ఉత్తరః : ప్రాణులను సంసార సాగరమునుండి వెలికితీయువాడునూ

495. గోపతిః : వాగ్రూపమైన యజ్ఞము ద్వారా అర్చింపబడువాడును

496. గోప్తా : సర్వజీవులను సంరక్షించువాడును

497. జ్ఞానగమ్యః : ఆత్మజ్ఞానముద్వారామాత్రమే గ్రహింపనైనవాడును

498. పురాతనః : సృష్టికి పూర్వమే ఉన్నవాడును

499. శరీరభూతభృత్ : ఉపాధులకు మూలమైన పంచమహాభూతములకు[1] ప్రాణమైనవాడును

500. భోక్తా : జీవరూపమున సర్వకర్మల ఫలమును అనుభవించుచున్న ట్లుండువాడును

501. కపీంద్రః : శ్రీరామచంద్రుడుగా వానరులకు ప్రభుడైనవాడును

502. భూరిదక్షిణః : మనో బుద్ధ్యహంకారములను యజించినవారికి అమృతత్వమును ప్రసాదించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**సోమపో (అ)మృతపః సోమః పురుజిత్ పురుసత్తమః,**
**వినయో జయః సత్యసంధో దాశార్హః సాత్త్వతాంపతిః. 54**

503. సోమపః : యజ్ఞములందు ఆవాహన చేయబడిన దేవతలరూపమున సోమరసమును స్వీకరించువాడును

504. అమృతపః : ఆత్మజ్ఞానానందరూపమగు అమృతము ననుభవించు చుండువాడును

[1] పృథ్వి, జలము, తేజము, వాయువు, ఆకాశము అనువానికి.......

505. సోమః : మహేశ్వరుడుగా ఉమాసహితుడై యుండువాడును

506. పురుజిత్ : అనేకమంది ప్రత్యర్థుల నెదిర్చి విజయము సాధించిన వాడును

507. పురుసత్తమః : ఉత్కృష్ట లక్షణములు కలవారిలో ఉత్కృష్టుడును

508. వినయః : సాధకులను సత్యధర్మ మార్గములందు క్రమక్రమముగా పైకి తీసుకుపోవువాడును

509. జయః : ఎప్పుడో ఒక్కప్పుడు ఎల్లరను వశపరచుకొనువాడును

510. సత్యసంధః : పొల్లుపోని తలపులు పలుకులు చేతలు కలవాడును

511. దాశార్హః : దశార్హుల వంగడమున శ్రీకృష్ణుడై ఆవిర్భవించినవాడును

512. సాత్వతాం పతిః : శ్రీ మహావిష్ణువును పరమభక్తితో, యేకాగ్రచిత్తముతో ధ్యానించుకొను సాత్వతులకు ప్రభుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

జీవో వినయితా సాక్షీ ముకుందో (అ)మితవిక్రమః,
అంభోవిధి రనంతాత్మా మహోదధిశయో (అ)ంతకః. 55

513. జీవః : ఒక దేహమునుండి మఱొక దేహమున ప్రవేశించుచుండు వాడును

514. వినయితాసాక్షీ : జీవుల సత్ప్రవర్తనను పరిశీలించుచుండువాడును

515. ముకుందః : సర్వార్పణబుద్ధితో తన్ను సేవించుచుండువారికి మోక్షమును ప్రసాదించువాడును

516. అమితవిక్రమః : ఇంతింతనరాని పరాక్రమము కలవాడును

517. అంభోనిధిః : మానవులు, దేవతలు, పితరులు, అసురులు అను నాలుగు తెగల జీవులకు మూలాధారమైనవాడును

518. అనంతాత్మా : అంతులేని ఉపాధులయందు ఆత్ముడుగా ఉండు వాడును

519. మహోదధిశయః : ప్రళయసమయమున ఏర్పడు అపారజలరాశి యందు విశ్రమించియుండువాడును

520. అంతకః : నామ రూపాత్మకమగు ప్రపంచమును నశింపచేయు చుండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అజో మహార్హః స్వాభావ్యో జితామిత్రః ప్రమోదనః,
ఆనందో నందనో నందః సత్యధర్మా త్రివిక్రమః. 56

521. అజః : భగవానుడే అయిన శ్రీకృష్ణునకు ప్రద్యుమ్నుడుగా జన్మించిన మన్మథుడును

522. మహార్హః : మోక్షప్రదాత కావున ప్రశస్తముగా పూజింపదగినవాడును

523. స్వాభావ్యః : సర్వదా స్వస్వరూపజ్ఞానమున నుండువాడును

524. జితా (అ) మిత్రః : అంతఃశత్రువులను, బహిః శత్రువులను జయించినవాడును

525. ప్రమోదనః : పరమానందమున మునిగితేలుచుండువాడును

526. ఆనందః : పరిశుద్ధమైన ఆనందస్వరూపుడును

527. నందనః : ఆశ్రితులకు ఆనందము కలిగించుచుండువాడును

528. నందః : అల్పమైన విషయసుఖములతో యెట్టిసంబంధము లేని వాడును

529. సత్యధర్మా : ఆత్మదర్శనమే పరమధర్మముగా కలవాడును

530. త్రివిక్రమః : వామనుడై మూడడుగులతో ముల్లోకముల నాక్రమించిన వాడును

[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]

మహర్షిః కపిలాచార్యః కృతజ్ఞో మేదినీపతిః,
త్రిపదస్ త్రిదశాధ్యక్షో మహాశృంగః కృతాంతకృత్. 57

531. మహర్షిః కపిలాచార్యః : సర్వవేదవిదుడైన కపిలాచార్యుడుగా అవతరించినవాడును

532. కృతజ్ఞః : విశ్వము విశ్వాత్మయు తనే అయినవాడును

533. మేదినీపతిః : సృష్టికి ఆధారమైన భూమిని పోషించి పాలించుకొనుచుండువాడును

534. త్రిపదః : తమము, రజస్సు సత్త్వము అను మూడు గుణములను క్రమముగ అధిగమించి ముందుకుపోయినవారికి దర్శనీయుడును

535. త్రిదశాధ్యక్షః : ప్రాణు లనుభవించు జాగ్రత్ స్వప్న సుషుప్తులు అను మూడు దశలకు సాక్షీభూతుడుగా ఉండువాడును

536. మహాశృంగః : సామాన్యులకు అందుబాటులో ఉండని కొండశిఖరము వంటివాడును

537. కృతాంతకృత్ : భక్తులకు మృత్యుభీతిని తొలగించువాడును

[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]

మహావరాహో గోవిందః సుషేణః కనకాంగదీ,
గుహ్యో గభీరో గహనో గుప్తశ్ చక్రగదాధరః. 58

538. మహావరాహః : భూమిని ఉద్ధరించుటకు శ్వేతవరాహరూపము ధరించినవాడును

539. గోవిందః : ఉపనిషద్వాణి సహాయమున మాత్రమే గ్రహింపనైన వాడును

540. సుషేణః : పరమభక్తులు మహాజ్ఞానులు మహర్షులు మున్నగువారు అనుచర వర్గీయులుగా ఉండువాడును

541. కనకాంగదీ : సర్వదా ప్రకాశించుచుండు భుజకీర్తులు కలవాడును

542. గుహ్యః : ఎవరికివారు తమ హృదయాంతర్భాగమున మాత్రమే దర్శించుకొననైనవాడును

543. గభీరః : ఊహకందని జ్ఞాన ఐశ్వర్య బల వీర్యాదులు కలవాడును

544. గహనః : ఆత్మార్పణముద్వారాకాక అన్యమార్గముల గ్రహింపరాని వాడును

545. గుప్తః : వర్ణించుటకుగాని, ఊహించుటకుగాని అలవికానివాడును

546. చక్ర గదా ధరః : లోకసంరక్షణార్థము సుదర్శనమను చక్రమును, కౌమోదకీ అనుగదను ధరించియుండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**వేధాః స్వాంగో (అ)జితః కృష్ణో దృఢః సంకర్షణో (అ)చ్యుతః,**
**వరుణో వారుణో వృక్షః పుష్కరాక్షో మహామనాః.** 59

547. వేధాః : అనంతకోటి జీవులను సృష్టించువాడును

548. స్వాంగః : వేరు సాధనసామగ్రితో పనిలేకుండ సృష్టికార్యము నిర్వహించువాడును

549. అజితః : ఎప్పుడును ఎవరికిని తలయొగ్గనివాడును

550. కృష్ణః : శ్రీకృష్ణుడుగా నీలమేఘమువంటి శరీరచ్ఛాయతో శోభించు వాడును .

551. దృఢః : చలింపని స్వభావము కలవాడును

552. సంకర్షణో (అ)చ్యుతః : ప్రళయకాలమున విశ్వమునంతను తన లోనికి తీసుకుని కూడ, తన ప్రధానలక్షణమైన పరమానందమును కోలుపోనివాడును

553. వరుణః : సాయంసమయమున సూర్యుడు తన కిరణములను వలె ప్రళయకాలమున, తనే అయిన సర్వప్రపంచమును తనలోనికి తీసుకొనువాడును

554. వారుణః : మహిమాన్వితులైన వసిష్ఠ అగస్త్యులుగా వ్యక్తమైనవాడును

555. వృక్షః : ప్రపంచరూపమున శాఖోపశాఖలుగా విస్తరించినవాడును

556. పుష్కరాక్షః : అనుగ్రహవీక్షణములు కలవాడును

557. మహామనాః : అమితమైన ఔదార్యము కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**భగవాన్ భగహా (ఆ)నందీ వనమాలీ హలాయుధః,**
**ఆదిత్యో జ్యోతి రాదిత్యః సహిష్ణుర్ గతిసత్తమః.** 60

558. భగవాన్ : ఐశ్వర్యము, ధర్మము, యశము, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము అనునవి సమగ్రముగ కలవాడును

559. భగహా : విస్తరించిన తన ఐశ్వర్యాదులన్నిటిని ప్రళయకాలమున ఉపసంహరించుకొనువాడును

560. ఆనందీ : ఆశ్రితులకు ఆనందమును ప్రసాదించుచుండువాడును

561. వనమాలీ : 'వైజయంతి' యను వాడని పూలమాలను సర్వదా ధరించి యుండువాడును

562. హలాయుధః : నాగలి ఆయుధముగాగల బలభద్రుడును

563. ఆదిత్యః : అదితికి వామనుడై జనించినవాడును

564. జ్యోతిరాదిత్యః : సూర్యునియందు తేజోరూపమున నుండువాడును

565. సహిష్ణుః : సర్వవిధ ద్వంద్వములను ఓర్చుకొనువాడును

566. గతిసత్తమః : భక్తులకు పరమాశ్రయుడైనవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సుధన్వా ఖండపరశుర్ దారుణో ద్రవిణప్రదః,
దివః స్పృక్ సర్వదృగ్ వ్యాసో వాచస్పతి రయోనిజః. 61

567. సుధన్వా : శార్ఙ్గమను మహిమాన్వితమైన విల్లును ధరించియుండు వాడును

568. ఖండపరశుః : ధర్మపరులను హింసించువారిని నరకుటకుగాను గొడ్డలిని ధరించిన పరశురాముడును

569. దారుణః : అధర్మపరులపట్ల నిర్దాక్షిణ్యముతో వ్యవహరించువాడును

570. ద్రవిణప్రదః : భక్తులకు జ్ఞానధనమును ప్రసాదించువాడును

571. దివఃస్పృక్ : విశ్వరూపుడుగా ఆకసము నంటువాడును

572. సర్వదృగ్వ్యాసః : అవసరమునుబట్టి, ధర్మప్రబోధమునకుగాను సర్వజ్ఞులైన జ్ఞానమూర్తులను అప్పుడప్పుడు ప్రపంచమునకు పంపు చుండువాడును

573. వాచస్పతి రయోనిజః : వేదమంత్ర స్వరూపుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**త్రిసామా సామగః సామ నిర్వాణం భేషజం భిషక్,**
**సంన్యాసకృత్ శమః శాంతో నిష్ఠా శాంతిః పరాయణమ్.** 62

574. త్రిసామా : బృహత్ రథంతర వామదేవములని ప్రసిద్ధికెక్కిన మూడు సామ మంత్రములచే ప్రస్తుతింపబడువాడును

575. సామగః : సామగానము చేయు 'ఉద్గాత' యును

576. సామ : వేదచతుష్టయమునందు సామవేదమైనవాడును

577. నిర్వాణం : సర్వదుఃఖనివృత్తిలక్షణమైన పరమానంద స్వరూపుడును

578. భేషజం : జనన మరణ రూపమైన జాడ్యమును నివారించు దివ్యౌషధమును

579. భిషక్ : భవరోగమును నిర్మూలించు వైద్యుడును

580. సంన్యాసకృత్ : సర్వసంగపరిత్యాగరూపమైన ఉత్తమ వ్యవస్థ నేర్పరచినవాడును

581. శమః : ప్రశాంతచిత్తము, నిశ్చలమైన మనస్సు కలవాడును

582. శాంతః : విషయభోగాసక్తి లేనివాడును

583. నిష్ఠా : సర్వజీవులకు అంతిమనివాసస్థాన మగువాడును

584. శాంతిః : అవిద్యానిర్మూలనము ద్వారా పొందదగు ఉత్తమస్థితియును

585. పరాయణం : పునర్జన్మ లేని స్థానమును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**శుభాంగః శాంతిదః స్రష్టా కుముదః కువలేశయః,**
**గోహితో గోపతిర్ గోప్తా వృషభాక్షో వృషప్రియః.** 63

586. శుభాంగః : ధర్మస్వరూపుడు కావున మనోహరమైన మూర్తి కలవాడును

587. శాంతిదః : రాగద్వేషాదులనుండి విముక్తికలిగించి శాంతిని ప్రసాదించు వాడును

588. స్రష్టా : సృష్ట్యారంభమున సర్వభూతములను తననుండి సృజించు వాడును

589. కుముదః : తనదైన విచిత్రసృష్టిని చూసి ఆనందించుచుండువాడును

590. కువలేశయః : భూమిని చుట్టియుండు సముద్రమున విశ్రమించి యుండువాడును

591. గోహితః : విశ్వశ్రేయముకొరకే అవతరించుచుండువాడును

592. గోపతిః : సాంసారికజీవితమున తపించిపోవువారికి శాంతి చేకూర్చు వాడును

593. గోప్తా : తనదైన మాయాశక్తి ద్వారా మఱుగుపడియుండువాడును

594. వృషభాక్షః : సర్వదా ధర్మదృష్టినే కలిగియుండువాడును

595. వృషప్రియః : ధర్మస్వరూపులను ప్రేమించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను*

**అనివర్తీ నివృత్తాత్మా (అ)సంక్షేప్తా క్షేమకృత్ శివః,**
**శ్రీవత్సవక్షాః శ్రీవాసః శ్రీపతిః శ్రీమతాం వరః.** 64

596. అనివర్తీ : ధర్మమార్గమునుండి మరలనివాడును

597. నివృత్తాత్మా : విషయవాంఛా పరాన్ముఖుడును

598. అసంక్షేప్తా : భక్తుల నెన్నడు విడిచిపెట్టనివాడును

599. క్షేమకృత్ : ఆశ్రితులకు మేలు చేయువాడును

600. శివః : తన్ను స్మరించుకొనుచుండువారికి పవిత్రత చేకూర్చువాడును

601. శ్రీవత్సవక్షాః : పవిత్రమైన భృగు పాదచిహ్నము వక్షస్థలమున కలవాడును

602. శ్రీవాసః : సర్వైశ్వర్యములకు నిలయమైనవాడును

603. శ్రీపతిః : పరాశక్తి తన అధీనమునందున్నవాడును

604. శ్రీమతాం వరః : వేదవిద్యారూపమైన ఐశ్వర్యముకలవారిలో శ్రేష్ఠుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

శ్రీదః శ్రీశః శ్రీనివాసః శ్రీనిధిః శ్రీవిభావనః,
శ్రీధరః శ్రీకరః శ్రేయః శ్రీమాన్ లోకత్రయాశ్రయః. 65

605. శ్రీదః : నిశ్చలభక్తికలవారికి జ్ఞానసంపద నొసగువాడును

606. శ్రీశః : భక్తులలోని సద్గుణములు పెంపొందించు శ్రీమహాలక్ష్మికి నాథుడును

607. శ్రీనివాసః : పవిత్ర హృదయములలో సర్వదా ప్రకాశించువాడును

608. శ్రీనిధిః : నిఖిల సంపదలకు నిలయమైనవాడును

609. శ్రీవిభావనః : ఎవరి అర్హతకు తగిన ఐశ్వర్యమును వారికి అందజేయువాడును

610. శ్రీధరః : సర్వదా సర్వశక్తి సంపన్నుడు, పరిపూర్ణుడు అయిఉండువాడును

611. శ్రీకరః : నిరంతరము తన్ను సేవించుచుండువారికి సర్వ శ్రేయములు సమకూర్చువాడును

612. శ్రేయః : భక్తులనుభవించు పరమానందరూపమగు మోక్షమైనవాడును

613. శ్రీమాన్ : సర్వవిధములైన విశేషగుణములచే శోభించుచుండు వాడును

614. లోకత్రయ-ఆశ్రయః : ముల్లోకములకు మూలాధారమైనవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

స్వక్షః స్వంగః శతానందో నందిర్ జ్యోతిర్గణేశ్వరః,
విజితాత్మా విధేయాత్మా సత్కీర్తిః ఛిన్నసంశయః. 66

615. స్వక్షః : శుభ వీక్షణములు కలవాడును

616. స్వంగః : శోభాయమానమైన అంగములు కలవాడును

617. శతానందః : అనంతజీవులరూపమున అనంతవిధముల ఆనందించు చుండువాడును

618. నందిః : పరమానంద విగ్రహుడును

619. జ్యోతిర్ గణేశ్వరః : తేజోమూర్తులచే పరివేష్టింపబడియుండువాడును

620. విజితాత్మా : మనోవిజయము సాధించినవాడును

621. విధేయాత్మా : ప్రేమతో పిలిచిన భక్తులకు వెంటనే పలుకువాడును

622. సత్కీర్తిః : శాశ్వతముగ స్మరింప బడుచుండువాడును

623. ఛిన్నసంశయః : సంశయములన్నియు తీరిపోయిన పరిశుద్ధ జ్ఞాన మూర్తియును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఉదీర్ణః సర్వతశ్ చక్షు రనీశః శాశ్వతఃస్థిరః,
భూశయో భూషణో భూతిర్ విశోకః శోకనాశనః. 67

624. ఉదీర్ణః : జీవులందరిలోను సర్వవిధముల ఉత్కృష్టుడును

625. సర్వతశ్ చక్షుః : సర్వప్రాణులవైన నేత్రములద్వారా సర్వము తిలకించుచుండువాడును

626. అనీశః : తన్ను శాసించువారు లేనివాడును

627. శాశ్వత స్థిరః : సర్వకాల సర్వావస్థలయందు మార్పులేకుండువాడును

628. భూశయః : సర్వసంగ పరిత్యాగిగా భూతలమున శయనించువాడును

629. భూషణః : మనోహర రూపముతో, దివ్యగుణములతో, మహాద్భుత చర్యలతో విశ్వము నలంకరించువాడును

630. భూతిః : సర్వైశ్వర్యములకు నిలయమైనవాడును

631. విశోకః : మనోబుద్ధ్యహంకారములకు అతీతుడుకావున నిర్వేదనము నెఱుగనివాడును

632. శోకనాశనః : భక్తుల దుఃఖములు తొలగించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అర్చిష్మా నర్చితః కుంభో విశుద్ధాత్మా విశోధనః,
అవిరుద్ధో (అ)ప్రతిరథః ప్రద్యుమ్నో (అ)మితవిక్రమః. 68

633. అర్చిష్మాన్ : సూర్యచంద్రాదులనుకూడ ప్రకాశింపజేయు తేజస్సు కలవాడును

634. అర్చితః : బ్రహ్మ రుద్రాదులచేకూడ పూజింపబడువాడును

635. కుంభః : కడవ తనలోని వస్తువులనువలె సర్వజగత్తును తనయందు ఇముడ్చుకొనువాడును

636. విశుద్ధాత్మా : త్రిగుణాతీతుడుకావున పరిశుద్ధుడును

637. విశోధనః : తన్ను స్మరించుకొనువారి హృదయమాలిన్యమును తొలగించువాడును

638. అనిరుద్ధః : ప్రద్యుమ్నుని కుమారుడైన అనిరుద్ధుడును

639. అప్రతిరథః : సంగ్రామమున తన్ను ప్రతిఘటించినిలువగల యోధు లెవరు లేనివాడును

640. ప్రద్యుమ్నః : లక్ష్మీపతి కావున, భక్తులకు పరమాద్భుతమైన ఐశ్వర్యమును ప్రసాదింపగలవాడును

641. అమిత విక్రమః : మూడడుగులతో ముల్లోకముల నధిగమించిన వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

కాలనేమినిహా వీరః శౌరిః శూరజనేశ్వరః,
త్రిలోకాత్మా త్రిలోకేశః కేశవః కేశిహా హరిః. 69

642. కాలనేమినిహా : క్షీరసాగరమథన సమయమున కాలనేమియను మహాసురుని సంహరించినవాడును

643. వీరః : ఎల్లప్పుడు విజయమునే సాధించుకొనువాడును

644. శౌరిః : శూరకులోద్భవుడైన శ్రీకృష్ణుడును

645. శూరజనేశ్వరః : శూరులలో శ్రేష్ఠుడును

646. త్రిలోకాత్మా : ముల్లోకములకు 'ఆత్మ' అయినవాడును

647. త్రిలోకేశః : ముజ్జగములకు ప్రాణమును

648. కేశవః : త్రిమూర్త్యాత్మక స్వరూపుడును

649. కేశిహా : కేశి యను అశ్వరూప రాక్షసుని సంహరించినవాడును

650. హరిః : అజ్ఞానవశమున జీవులు కల్పించుకొను సంసార దుఃఖమును నిర్మూలించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**కామదేవః కామపాలః కామీ కాంతః కృతాగమః,**
**అనిర్దేశ్యవపుర్ విష్ణుర్ వీరో (అ)నంతో ధనంజయః.** 70

651. కామదేవః : పురుషార్థములను కోరువారిచే ప్రేమింపబడి పూజింపబడువాడును

652. కామపాలః : భక్తులు తననుండి పొందిన ఈప్సితార్థములు సరిగా వినియోగమగునట్లు చూచుచుండువాడును

653. కామీ : యుగారంభమున విశ్వసృష్టికి సంకల్పించువాడును

654. కాంతః : ప్రేమించి ప్రేమింపబడువాడును

655. కృతాగమః : శ్రుతులు స్మృతులు మున్నగువానిని వెలువరించినవాడును

656. అనిర్దేశ్య వపుః : 'ఇట్టి వా'డని చెప్పుటకు వీలులేనివాడును

657. విష్ణుః : భూమ్యాకాశములు నిండిన తేజము కలవాడును

658. వీరః : సాధు హింసకు పూనుకొనినవారిని శిక్షించువాడును

659. అనంతః : అంతటా అన్నిటా అన్ని కాలములందు ఉండువాడును

660. ధనంజయః : దిగ్విజయమొనర్చి అమిత ధనము నార్జించిన పాండవ మధ్యముడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**బ్రహ్మణ్యో బ్రహ్మకృద్ బ్రహ్మా బ్రహ్మ బ్రహ్మ వివర్ధనః,**
**బ్రహ్మవిద్ బ్రాహ్మణో బ్రహ్మీ బ్రహ్మజ్ఞో బ్రాహ్మణప్రియః.** 71

661. బ్రహ్మణ్యః : తపోధ్యానాదులను వేదశాస్త్రాదులను వ్రత నియమాదులను అభిమానించువాడును

662. బ్రహ్మకృత్ : సర్వదా తపోధ్యానాదులయందు సత్యనిష్ఠయందు ఉండువాడును

663. బ్రహ్మ : చతుర్ముఖుడుగా ప్రపంచమును సృష్టించువాడును

664. బ్రహ్మ : సర్వధా సర్వోత్కృష్టుడైన పరమాత్మయును

665. బ్రహ్మవివర్ధనః : ఆత్మజ్ఞానమును వివిధమార్గముల వృద్ధిచేయువాడును

666. బ్రహ్మవిత్ : వేదసారమును కూలంకషముగ గ్రహించినవాడును

667. బ్రాహ్మణః : బ్రహ్మజ్ఞాన ప్రపూర్ణుడై ఆ జ్ఞానమును నిస్స్వార్థముగా ప్రపంచమునకు బోధించువాడును

668. బ్రహ్మీ : తపస్సు వేదాధ్యయనము ఆత్మజ్ఞానము సత్యము మున్నగునవి అంగములుగా కలవాడును

669. బ్రహ్మజ్ఞః : స్వ స్వరూపజ్ఞానము కలవాడును

670. బ్రాహ్మణప్రియః : బ్రహ్మజ్ఞాన సంపన్నులను ప్రేమించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

మహాక్రమో మహాకర్మా మహాతేజా మహోరగః,
మహాక్రతుర్ మహాయజ్వా మహాయజ్ఞో మహాహవిః. 72

671. మహాక్రమః : సత్యనిష్ఠ, సత్కర్మాచరణము, సర్వసమత్వము, సంపూర్ణ విశ్వాసము, సమ్యక్ జ్ఞానము, సద్భక్తి, స్వాత్మార్పణము మున్నగు వానిద్వారా ఆశ్రితులకు క్రమాభ్యున్నతి కలిగించువాడును

672. మహాకర్మా : మహాపురుషుల రూపమున ధర్మప్రచారము చేయుచుండువాడును

673. మహాతేజాః : అజ్ఞానమను గాఢాంధకారమున మునిగియున్నవారిని కూడ తనదైన జ్ఞానతేజముచే ప్రకాశింపజేయువాడును

674. మహోరగః : శివుని వేలిఉంగరముగా ఉండువాడయ్యును, క్షీర సాగర మథన సమయమున కవ్వమునకు చుట్టబడిన త్రాడుగా వ్యవహరించిన వాసుకియును

675. మహాక్రతుః : సమ్రాట్టులు మాత్రమే నిర్వహింపగల అశ్వమేధయాగ రూపమున నుండువాడును

676. మహాయజ్వా : మహాత్ములరూపమున విశ్వశ్రేయమునకనుకూలించు పెక్కు నిస్వార్థకర్మలు చేయువాడును

677. మహాయజ్ఞః : యజ్ఞములలో మహోత్కృష్టమైన జపయజ్ఞరూపమున నుందు వాడును

678. మహాహవిః : జ్ఞానయజ్ఞరూపమున స్వాత్మార్పణమును హవిస్సుగా స్వీకరించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

స్తవ్యః స్తవప్రియః స్తోత్రం స్తుతిః స్తోతా రణప్రియః,
పూర్ణః పూరయితా పుణ్యః పుణ్యకీర్తి రనామయః. 73

679. స్తవ్యః : సర్వజీవులచేతను స్తుతింపబడవలసినవాడును

680. స్తవప్రియః : స్తుతింపబడి సంతోషించువాడును

681. స్తోత్రం : స్తుతిరూపమున నుందువాడును

682. స్తుతిః : స్తవనక్రియ తనే అయినవాడును

683. స్తోతా : స్తుతించు ప్రాణియును

684. రణప్రియః : ఆధ్యాత్మిక వికాసమునకు జీవులలో అనవరతము జరుగుచుండు పోరును అభినందించుచుండువాడును

685. పూర్ణః : సృష్టిరూపమున సర్వము తననుండి బాహిరిల్లుచున్నను తన సర్వసంపన్నత్వమునకు కొరత కలుగనివాడును

686. పూరయితా : భక్తులకు ఏవిధమైనలోపము లేకుండ చూచుకొను వాడును

687. పుణ్యః : స్మరణమాత్రముననే భక్తుల హృదయములను పరిశుద్ధ మొనర్చువాడును

688. పుణ్యకీర్తిః : తన్ను స్తుతించువారికి పుణ్యము చేకూర్చి ప్రఖ్యాతి పొందువాడును

689. అనామయః : కర్మరహితుడుకావున శారీరక బాధలుగాని మనోవ్యధలు గాని లేనివాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

మనోజవస్ తీర్థకరో వసురేతా వసుప్రదః,
వసుప్రదో వాసుదేవో వసుర్ వసుమనా హవిః. 74

690. మనోజవః : ఆర్తితో పిలుచు భక్తులను ఆ క్షణమందే ఆదుకొను వాడును

691. తీర్థకరః : తనరూపములే అయిన మహాత్ములు సందర్శించుట ద్వారా స్నానాదికములు సలుపుటద్వారా గంగాది నదులకు పవిత్రత కల్పించినవాడును

692. వసురేతాః : తన దివ్యతేజమునుండి మహాద్భుతమైన బ్రహ్మాండము నంతను సృజించినవాడును

693. వసుప్రదః : తన్ను ఆశ్రయించినవారికి ధనధాన్యాది సమృద్ధి కలిగించువాడును

వసుప్రదః : తను కోరినవారికి మోక్షరూపమైన విశిష్టసంపదను ప్రసాదించువాడును

695. వాసుదేవః : జీవరూపమున సర్వోపాధులయందు యథేచ్ఛా విహార మొనర్చువాడును

696. వసుః : సర్వప్రాణులకు శరణ్యమైనవాడును

697. వసుమనాః : మంచి మనస్సు కలవాడును

698. హవిః : తనకు అర్పణచేయబడు ఆహుతి తనే అయినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సద్గతిః సత్కృతిః సత్తా సద్భూతిః సత్ పరాయణః,
శూరసేనో యదుశ్రేష్ఠః సన్నివాసః సుయామునః. 75

699. సద్ గతిః : సత్పురుషులకు పరమలక్ష్యమైనవాడును

700. సత్కృతిః : విశ్వశాంతికొఱకు సర్వకార్యములు నిర్వహించుచుండు వాడును

701. సత్తా : సత్పురుషులకు వెన్నెముకవంటివాడును

702. సద్భూతిః : భక్తులకు సర్వము తనే అయినవాడును

703. సత్ పరాయణః : సజ్జనులకు గమ్యస్థానమగువాడును

704. శూరసేనః : అద్భుత బల పరాక్రమములుకల మేటిసేన కలవాడును

705. యదుశ్రేష్ఠః : యాదవులలో ప్రముఖుడైన శ్రీకృష్ణుడును

706. సన్నివాసః : ఆత్మజ్ఞానము కలవారికి ఆశ్రయుడును

707. సుయామునః : యమునాతీరవాసులైన గోపకులచే పరివేష్టింపబడి యుండు శ్రీకృష్ణుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

భూతావాసో వాసుదేవః సర్వాసునిలయో (అ)నలః,
దర్పహా దర్పదో దృప్తో దుర్ధరో (అ)థా (అ)పరాజితః. 76

708. భూతావాసః : పంచమహాభూతములకు ఉనికిపట్టయినవాడును

709. వాసు దేవః : తన మాయాశక్తిచే సర్వమును ఆవరించియుండు వాడును

710. సర్వాసు నిలయః : సర్వజీవుల ప్రాణములకు ప్రాణమైనవాడును

711. అనలః : అనంతమైన దివ్యవిభూతులు కలవాడును

712. దర్పహా : దుష్టచిత్తుల గర్వమును హరించువాడును

713. దర్పదః : ధర్మమార్గావలంబులలో వారి ఉన్నతికి అవసరమైన గర్వమును కలిగించువాడును

714. దృప్తః : స్వాత్మానందానుభూతితో సర్వదా సంతుష్టుడైయుండు వాడును

715. దుర్ధరః : ధ్యానావస్థయందు అతికష్టముమీదగాని మనసున నిలుపరాని వాడును

716. అపరాజితః : అంతః శత్రువులచేగాని, బహిః శత్రువులచేగాని యెన్నడు జయింపబడనివాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

విశ్వమూర్తిర్ మహామూర్తిర్ దీప్తమూర్తి రమూర్తిమాన్,
అనేకమూర్తి రవ్యక్తః శతమూర్తిః శతాననః. 77

717. విశ్వమూర్తిః : ప్రపంచమంతయు తన రూపమే అయినవాడును

718. మహామూర్తిః : సృష్టికర్తయు అతని సృష్టియు తన విరాడ్రూపమున నొక అంశమాత్రమే అయినవాడును

719. దీప్తమూర్తిః : పరిపూర్ణ జ్ఞానముతో వైరాగ్యముతో ప్రకాశించు చుండువాడును

720. అమూర్తిమాన్ : పూర్వకర్మల ఫలముగా కలుగు పాంచభౌతికమూ పరిమితమూ అయిన మూర్తి కానివాడును

721. అనేకమూర్తిః : విశ్వకల్యాణముకొఱకు తనకు తానై వివిధరూపములు ధరించువాడును

722. అవ్యక్తః : మనసులోనే ఉన్నను మనకు గోచరింపనివాడును

723. శతమూర్తిః : అనంతరూపముల భాసించుచుండువాడును

724. శతాననః : విశ్వమూర్తిగా అనంతముఖములు కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఏకో నైకః సవః కః కిం యత్ తత్ పదమనుత్తమమ్,
లోకబంధుర్ లోకనాథో మాధవో భక్తవత్సలః. 78

725. ఏకః : తనంతవాడు తా నొకడే అయినవాడును

726. నైకః : ఒకేఒకడయ్యు తన మాయాప్రభావముచే అనంతకోటి జీవులుగా గోచరించువాడును

727. సవః : సోమయాగరూపమున నుండువాడును

728. కః : పరమ సుఖ స్వరూపుడును

729. కిం : జిజ్ఞాసువులచే 'అత డెట్టివాడు' అని విచారింపబడవలసిన వాడును

730. యత్ : ఏనాడో తనకు తానై ఆవిర్భవించియున్న 'సత్య వస్తువు' యేదో అదియును

731. తత్ : శ్రవణ మనన నిధి ధ్యాసనములద్వారా మాత్రమే అవగాహన చేసుకొనవలసిన 'సత్' పదార్థమేదో అదియును

732. పదం - అనుత్తమం : ముముక్షువులు కోరు పరమపదమును

733. లోకబంధుః : ప్రపంచమంతటికి మార్గదర్శియు శ్రేయః ప్రదాతయు అయినవాడును

734. లోకనాథః : సహాయముకొఱకు ప్రాణికోటిచే అర్థింపబడువాడును

735. మాధవః : మధువంశమున శ్రీకృష్ణుడై అవతరించినవాడును

736. భక్తవత్సలః : భక్తులపట్ల అమితానురాగము కలిగియుండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సువర్ణవర్ణో హేమాంగో వరాంగశ్ చందనాంగదీ,
వీరహా విషమః శూన్యో ఘృతాశీ రచలశ్ చలః. 79

737. సువర్ణవర్ణః : బంగారమువలె మెఱయుచుండువాడును

738. హేమాంగః : భక్తుల హృదయముల నాకర్షించుకొను మూర్తియును

739. వరాంగః : దివ్యమంగళ విగ్రహుదును

740. చందనాంగదీ : దివ్యచందనము మైపూతగా కలిగియుండువాడును

741. వీరహా : సాధకులను తీవ్రముగ ప్రతిఘటించు రాగద్వేషాదులను నిర్మూలించువాడును

742. విషమః : ఎందును తనకు సముడు లేనివాడును

743. శూన్యః : 'అత డిట్టివాడు' అని వివరించి చెప్పుటకు తగిన లక్షణము లేవియు లేనివాడును

744. ఘృతాశీః : కోరిక లన్నియు వదలిపోయినవాడును

745. అచలః : తను లేనిచోటు లేదుకావున కదలిక లేనివాడును

746. చలః : ఆత్మగా కదలిక లేనివాడయ్యు ఉపాధిగతుడుగా కదలుచున్నట్లు కనిపించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అమానీ మానదో మాన్యో లోకస్వామీ త్రిలోకధృక్,
సుమేధా మేధజో ధన్యః సత్యమేధా ధరాధరః. 80

747. అమానీ : తన గౌరవము చూచుకొననివాడును

748. మానదః : భక్తులకు గౌరవము చేకూర్చువాడును

749. మాన్యః : సర్వులకు పూజనీయుడును

750. లోకస్వామీ : చతుర్దశ భువనములకు ప్రభుడును

751. త్రిలోకధృక్ : ముల్లోకములకు ఆధారభూతుడును

752. సుమేధాః : ప్రజ్ఞానిధియును

753. మేధజః : స్వాత్మార్పణము జరిగినప్పుడు సాక్షాత్కరించువాడును

754. ధన్యః : మహత్తరకార్యములు నిర్వహించుట ద్వారా సర్వదా సంతుష్టుడై యుండువాడును

755. సత్యమేధః : స్వస్వరూపజ్ఞానము కలిగియుండువాడును

756. ధరాధరః : మందర గోవర్ధన పర్వతములు మోసినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

తేజో వృషో ద్యుతిధరః సర్వశస్త్రభృతాంవరః,
ప్రగ్రహో నిగ్రహో వ్యగ్రో నైకశృంగో గదాగ్రజః. 81

757. తేజోవృషః : ధర్మ పరాయణులకు దీప్తిని కలిగించువాడును

758. ద్యుతిధరః : అమిత తేజస్సంపన్నుడును

759. సర్వశస్త్ర భృతాం వరః : ధర్మదృష్టితోమాత్రమే ఆయుధములు ప్రయోగించువాడును

760. ప్రగ్రహః : భక్తితో యెవ రేమిచ్చినను సంతోషముతో స్వీకరించువాడును

761. నిగ్రహః : ప్రాణులలోని అహంకారమును హరించి, వారిని తన అధీనమునందుంచు కొనువాడును

762. వ్యగ్రః : భక్తులను సంతృప్తిపరచుటయందు అమితాసక్తి కలిగియుండువాడును

763. నైకశృంగః : అన్ని రంగములయందు అత్యున్నతస్థితిలో ఉండువాడును

764. గదాగ్రజః : రోహిణీవసుదేవులకు పుట్టిన గదునకు అన్నయై ఆవిర్భవించిన శ్రీకృష్ణుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

చతుర్ మూర్తిశ్ చతుర్బాహుశ్ చతుర్వ్యూహశ్ చతుర్గతిః,
చతురాత్మా చతుర్భావశ్ చతుర్వేదవి దేకపాత్. 82

765. చతుర్మూర్తిః : యాదవ వంశమున, బలభద్ర వాసుదేవ ప్రద్యుమ్నానిరుద్ధరూపముల నావిర్భవించినవాడును

766. చతుర్ బాహుః : మనోబుద్ధి చిత్తాహంకారములు అను ఉపకరణముల ద్వారా ప్రపంచ వ్యవహారమును నిర్వహించుచుండువాడును

767. చతుర్వ్యూహః : శరీరపురుషుడు ఛందోపురుషుడు వేదపురుషుడు మహాపురుషుడు అను నాలుగురూపముల వ్యక్తమైనవాడును

768. చతుర్ గతిః : బ్రహ్మచర్య గార్హస్థ్య వానప్రస్థ సంన్యాసములను నాలుగు ఆశ్రమములవారికి పరమలక్ష్యమైనవాడును

769. చతురాత్మా : అహంభావ జన్యములగు రాగద్వేషాదులులేని పరిశుద్ధాత్ముడును

770. చతుర్ భావః : ధర్మ అర్థ కామ మోక్షములు అను నాలుగు పురుషార్థములకు మూలమైనవాడును

771. చతుర్ వేదవిత్ : నాలుగువేదముల సారము క్షుణ్ణముగా తెలిసిన వాడును

772. ఏకపాత్ : ప్రపంచమంతయు తనలో ఒక భాగము మాత్రమే అయినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సమావర్తో (అ) నివృత్తాత్మా దుర్జయో దురతిక్రమః,
దుర్లభో దుర్గమో దుర్గో దురావాసో దురారిహా. 83

773. సమావర్తః : జననమరణాత్మకమైన సంసారచక్రమును సమర్థతతో త్రిప్పుచుండువాడును

774. అనివృత్తాత్మా : సర్వము తానేకావున దేనినుండియు విడివడని మనస్సు కలవాడును

775. దుర్జయః : పశు ప్రవృత్తికి లొంగనివాడును

776. దురతిక్రమః : అతిక్రమింపరాని విధమున శాసించువాడును

777. దుర్లభః : అనేక జన్మలలో చేసిన సాధనల ఫలితముగ మాత్రమే పొందనైనవాడును

778. దుర్గమః : అమిత కష్టముల నోర్చినగాని తెలియరానివాడును

779. దుర్గః : సులభముగా పట్టుపడనివాడును

780. దురావాసః : యోగులకు కూడ మనసున నిలుపుకొనుట కష్టమే అయినవాడును

781. దురారిహా : దుర్మార్గులైన శత్రువుల నేదో ఒక విధమున సంహరించు వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

**శుభాంగో లోకసారంగః సుతంతుస్ తంతువర్ధనః,**
**ఇంద్రకర్మా మహాకర్మా కృతకర్మా కృతాగమః.** 84

782. శుభాంగః : శాంతిస్వరూపుడుగా మంగళప్రదుడుగా సౌందర్యరాశిగా ధ్యానింపబడువాడును

783. లోకసారంగః : తుమ్మెద, పూలలోని తేనెనువలె, విశ్వమునందలి మంచినంతను గ్రహించుచుండువాడును

784. సుతంతుః : ప్రపంచరూపమైన పరమాద్భుత సంతానము కలవాడును

785. తంతువర్ధనః : మాయారూపమైన సంసారమును వృద్ధిపొందించు చుండువాడును

786. ఇంద్రకర్మా : పరమమంగళ ప్రదమైన పనులనే చేయుచుండువాడును

787. మహాకర్మా : సృష్టి స్థితి లయములు అను అద్భుతకర్మల నాచరించు చుండువాడును

788. కృతకర్మా : నిర్వర్తింపవలసిన సర్వకార్యములు నిర్వర్తించిన వాడును

789. కృతాగమః : ధర్మప్రబోధకములైన వేదవేదాంగముల నావిర్భవింప జేసిన వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఉద్భవః సుందరః సుందో రత్ననాభః సులోచనః,
అర్కో వాజసనః శృంగీ జయంతః సర్వవిజ్జయీ. 85

790. ఉద్భవః : సర్వప్రాణులను సంరక్షించుటకుగాను స్వేచ్ఛానుసారము అవతరించుచుండువాడును

791. సుందరః : అసురులను కూడ మోహింపజేయు ఆకృతి కలవాడును

792. సుందః : శరణాగతులైన పాపాత్ములను కూడ కరుణించువాడును

793. రత్ననాభః : సృష్టికర్తకు జన్మస్థానమై, రత్నమువలె శోభించు నాభి కలవాడును

794. సులోచనః : ముల్లోకములు చల్లగా ఉండునట్లు చూచుకొనువాడును

795. అర్కః : బ్రహ్మాదులచేకూడ పూజింపబడు సూర్యుడును

796. వాజసనః : ప్రపంచమునకు పుష్టికరమైన ఆహారమును ప్రసాదించువాడును

797. శృంగీ : కొమ్ము కలిగిన మత్స్య వరాహ రూపములు ధరించినవాడును

798. జయంతః : సర్వవిధ విజయములకు మూలమైనవాడును

799. సర్వవిజ్జయీ : మహాజ్ఞానులకుసైతము మౌనమే శరణ్యముగా చేయువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సువర్ణబిందు రక్షోభ్యః సర్వవాగీశ్వరేశ్వరః,
మహాహ్రదో మహాగర్తో మహాభూతో మహానిధిః. 86

800. సువర్ణబిందుః : మహా మహిమాన్వితమైన అనుస్వారము కల 'ఓమ్' అను మంత్ర స్వరూపుడును

801. అక్షోభ్యః : బాహ్యాంతర పరిస్థితులమూలమున కలవరపడని వాడును

802. సర్వవాగీశ్వరేశ్వరః : వాక్పతులైన బ్రహ్మాదులకు కూడ ప్రభుడైన వాడును

803. మహాహ్రదః : తాపోపశమనార్థము భక్తులు ప్రవేశింపనైన విశిష్ట జలాశయము వంటివాడును

804. మహాగర్తః : సామాన్యులకు తరింపరాని అగాధమైన లోయవంటి మాయకలవాడును

805. మహాభూతః : భూమి జలము తేజము వాయువు ఆకాశము అనువానికి మూలమైనవాడును

806. మహానిధిః : తఱుగు నెఱుగని మహదైశ్వర్యమునకు నిలయమును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

కుముదః కుందరః కుందః పర్జన్యః పావనో (అ) నిలః,
అమృతాశో (అ) మృతవపుః సర్వజ్ఞః సర్వతోముఖః. 87

807. కుముదః : భారమునుతొలగించి భూమికిసంతోషము కలిగించు వాడును

808. కుందరః : హిరణ్యాక్షుని సంహరించుటకుగాను వరాహరూపమున భూమిని చీల్చుకుపోయిన వాడును

809. కుందః : పరశురాముడుగా కశ్యపునకు భూమినంతను దానము చేసినవాడును

810. పర్జన్యః : తపించిపోయిన భూమికి, వర్షించు మేఘమువలె, భక్తుల తాపములు తొలగించువాడును

811. పావనః : భక్తులకు స్మరణమాత్రముననే పవిత్రత చేకూర్చువాడును

812. అనిలః : భక్తులకు సులభముగా పట్టుబడువాడును

813. అమృతాశః : అమరత్వము కోరువాడును

814. అమృతవపుః : మధురాతిమధురమైన స్వరూపస్వభావాదులు కల వాడును

815. సర్వజ్ఞః : సర్వప్రాణుల మనోభావములు కూలంకషముగ గ్రహించు చుండువాడును

816. సర్వతోముఖః : దశదిశల జరుగు వ్యవహారములను యేకకాలమున పర్యవేక్షింపగలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సులభః సువ్రతః సిద్ధః శత్రుజిత్ శత్రుతాపనః,
న్యగ్రోధో (ఉ) దుంబరో (అ) శ్వత్థశ్
చాణూరాంధ్ర నిషూదనః. 88

817. సులభః : అనన్యచిత్తముతో నిరంతరము తన్ను స్మరించుకొనుచుండు వారికి అనాయాసముగ గ్రహింపనైన వాడును

818. సువ్రతః : శరణాగతరక్షణమను ప్రశస్తమైన నియమము కలవాడును

819. సిద్ధః : ధర్మము జ్ఞానము మున్నగు సహజ లక్షణములు కలవాడును

820. శత్రుజిత్ : దేహాభిమానము, తద్వారా సంక్రమించు దోషములు, మున్నగు శత్రువులను జయించినవాడును

821. శత్రుతాపనః : శరణాగతులలోని అంతః శత్రువులను తపింపజేయు వాడును

822. న్యగ్రోధః : తన మాయతో సర్వ ప్రాణులను ఆవరించియుండు వాడును

823. ఉదుంబరః : సర్వప్రాణులకు యథోచితమైన ఆహారమునిచ్చి పుష్టి జేకూర్చువాడును

824. అశ్వత్థః : క్షణక్షణము మారుచుండు విశ్వవృక్షమైనవాడును

825. చాణూ రాంధ్ర నిషూదనః : చాణూరుడను ముష్టియుద్ధ విశారదుని సంహరించినవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సహస్రార్చిః సప్తజిహ్వః సప్తైధాః సప్తవాహనః,
అమూర్తి రనఘో (అ) చింత్యో భయకృద్ భయనాశనః. 89

826. సహస్ర - అర్చిః : ఇంతింతనరాని తేజస్సు కలవాడును

827. సప్తజిహ్వః : తనకు ఆహుతుల నందించు ఏడు నాలుకలు[1] కల అగ్నిదేవుడును

828. సప్తైధాః : యజ్ఞములందు ఏడురకముల సమిధల ద్వారా ప్రజ్వలింప చేయబడు అగ్నియును

829. సప్తవాహనః : సూర్యుడుగా, ఏడు గుఱ్ఱములచే లాగబడు రథము కలవాడును

830. అమూర్తిః : ఆకాశమువలె, ఆవరణము లేనివాడును

831. అనఘః : పాపచింత లేనివాడును

832. అచింత్యః : సర్వమునకు ఆధారభూతుడయ్యు, 'ఇట్టివాడ'ని ఊహింప రాని వాడును

833. భయకృత్ : దుష్టచిత్తులకు భీతిగొలుపువాడును

---

[1] కాళీ, కరాళీ, మనోజవా, సులోహితా, సుధూమ్రవర్ణా, స్ఫులింగినీ, విశ్వరుచీ, అనునవి.

834. భయనాశనః : ఆశ్రితులకు ఆత్మజ్ఞానము కలిగించి వారిలోని మృత్యుభీతిని తొలగించువాడును

[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]

అణుర్ బృహత్ కృశః స్థూలో గుణభృన్ నిర్గుణో మహాన్,
అధృతః స్వధృతః స్వాస్యః ప్రాగ్వంశో వంశవర్ధనః. 90

835. అణుః : సూక్ష్మాతిసూక్ష్మరూపమున నుండువాడును

836. బృహత్ : సర్వత్రా నిండియుండువాడును

837. కృశః : ఉండి లేనట్లుండువాడును

838. స్థూలః : ప్రపంచరూపమున విస్తరించినవాడును

839. గుణభృత్ : సత్త్వ రజస్ తమో గుణములకు ఆధారమైనవాడును

840. నిర్గుణః : త్రిగుణములకు అతీతుడును

841. మహాన్ : పంచమహాభూతములకు గాని, దేశ కాలాదులకు గాని కట్టుబడని వాడును

842. అధృతః : తనకు ఆధారమైన దేదియు లేనివాడును

843. స్వధృతః : తన మహిమయే తనకు ఆధారమైనవాడును

844. స్వాస్యః : విశ్వశ్రేయము కొఱకు, ధర్మమార్గోపదేశకములైన వేదములను వెలువరించిన వాడును

845. ప్రాగ్ వంశః : వివిధ వంశములుగా విస్తరించిన సృష్టికి మూలకారణమైన వాడును

846. వంశ వర్ధనః : తన్ను ఆశ్రయించిన వారి వంశములను వృద్ధిచేయు వాడును

[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]

భారభృత్ కథితో యోగీ యోగీశః సర్వకామదః,
ఆశ్రమః శ్రమణః క్షామః సుపర్ణో వాయువాహనః. 91

847. భారభృత్ : భక్తులు తనమీద మోపిన భారమునంతను సంతోషముతో ధరించువాడును

848. కథితః : వేదశాస్త్రాదులలో ప్రధానముగా స్తుతింపబడిన వాడును

849. యోగీ : మాయను అధిగమించి, సర్వదా స్వస్వరూప జ్ఞానమున నుండువాడును

850. యోగీశః : స్వస్వరూప జ్ఞానము ద్వారా పరబ్రహ్మమే అయినవాడును

851. సర్వకామదః : ఆశ్రితులు యేది కోరిన అది ఇచ్చువాడును

852. ఆశ్రమః : సంసారమను ఘోరారణ్యమున తిరిగి అలసిపోయిన వారికి విశ్రమస్థాన మగువాడును

853. శ్రమణః : వివేక శూన్యులను బాధింజేయువాడును

854. క్షామః : కాలక్రమమున ప్రాణుల బహిర్దృష్టిని క్షీణింపజేయువాడును

855. సుపర్ణః : తనే అయిన విశ్వవృక్షమునకు వేదములు అను విశిష్ట పత్రములు కలవాడును

856. వాయువాహనః : ఆర్తుల నాదుకొనుటకు, గాలిమీదవలె, శీఘ్రముగ పోవువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ధనుర్ధరో ధనుర్వేదో దండో దమయితా దమః,
అపరాజితః సర్వసహో నియంతా
(అ) నియమో (అ) యమః. 92

857. ధనుర్ధరః : శ్రీరాముడై కోదండమును ధరించినవాడును

858. ధమర్వేదః : ఆత్మజ్ఞానముకొఱకు ప్రణవమంత్రోపాసనను ప్రవర్తింప చేసినవాడును

859. దండః : దుష్టులపట్ల శిక్షారూపమున నుండువాడును

860. దమయితా : ప్రభుడుగా, యముడుగా దుర్మార్గులను శిక్షించు వాడును

861. దమః : శిక్షానుభవముద్వారా లభించు పవిత్రత అగువాడును

862. అపరాజితః : అహంభావాదులకు దాసుడు కానివాడును

863. సర్వసహః : జీవరూపమున బాధలన్నిటిని భరించుచున్నట్లుండు వాడును

864. నియంతా : అతిక్రమించుటకు వీలులేనివిధమున ఆయువు ఐశ్వర్యము అనుభవము మున్నగువాటిని నిర్ణయించువాడును

865. అనియమః : తనకు తోచినట్లు ప్రవర్తింపగలవాడును

866. అయమః : మృత్యుభీతి లేనివాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సత్త్వవాన్ సాత్త్వికః సత్యః సత్యధర్మ పరాయణః,
అభిప్రాయః ప్రియార్హో (అ) ర్హః ప్రియకృత్ ప్రీతివర్ధనః. 93

867. సత్త్వవాన్ : బలపరాక్రమములు ధైర్యస్థైర్యములు మిక్కుటముగా కలవాడును

868. సాత్త్వికః : నిశ్చలత్వము అవికలత్వము శాంతి మున్నగు లక్షణములు కలవాడును

869. సత్యః : సజ్జనులపట్ల సాధుభావముతో మెలగుచుండువాడును

870. సత్యధర్మ పరాయణః : త్రికరణశుద్ధిగా సత్యమును పాలించుట యందు, విధినిషేధముల నెఱిగి ప్రవర్తించుటయందు, సర్వదా నిమగ్నుడైయుండు వాడును

871. అభిప్రాయః : ముముక్షువుల మనోభావరూపమున నుండువాడును

872. ప్రియార్హః : భక్తుల ప్రేమకు పాత్రుడును

873. అర్హః : సర్వార్పణబుద్ధితో అర్పింపదగిన వాడును

874. ప్రియకృత్ : భక్తులకు ఏది శ్రేయోదాయకమైనదో దానినే ఆచరించు వాడును

875. ప్రీతివర్ధనః : అతిశయించిన ప్రేమవలన కలుగు ఆనందమును వృద్ధిచేయు చుండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

విహాయసగతిర్ జ్యోతిః సురుచిర్ హుతభుగ్ విభుః,
రవిర్ విరోచనః సూర్యః సవితా రవిలోచనః. 94

876. విహాయసగతిః : ఉన్నతమైన భావములు కలవాడును

877. జ్యోతిః : తన వెలుగుచే సర్వమును ప్రకాశింపజేయువాడును

878. సురుచిః : శుభప్రదమైన సంకల్పములు కలవాడును

879. హుతభుక్ : యజ్ఞములయందు ఆవాహనచేయబడిన దేవతల రూపమున హవిస్సులను స్వీకరించువాడును

880. విభుః : విశ్వరక్షణ భారమును వహించినవాడును

881. రవిః : తను అనుగ్రహింపదలచిన వారినుండి జీవితముపట్ల వారికిగల వ్యామోహమును తొలగించువాడును

882. విరోచనః : వివిధమూర్తులలో భిన్న భిన్న రూపముల ప్రకాశించుచుండువాడును

883. సూర్యః : జీవకోటికి ప్రాణశక్తిని ప్రసాదించు సూర్యుడును

884. సవితా : చరాచర భూతజాలమునంతను తననుండి బాహిర్లిల్లజేయువాడును

885. రవిలోచనః : సర్వసాక్షియగు సూర్యుని ద్వారా ప్రపంచ వ్యవహారములన్నిటిని యెప్పటికప్పుడు గ్రహించుచుండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అనంతో హుతభుగ్ భోక్తా సుఖదో నైకజో (అ) గ్రజః,
అనిర్విణ్ణః సదామర్షీ లోకాధిష్ఠాన మద్భుతః. 95

886. అనంతః : అపరిమితమైన మహిమాదులు కలవాడును

887. హుతభుక్ : హవిస్సుల నారగించు ఇంద్రుడును

888. భోక్తా : జీవరూపమున ప్రకృతిలోని సర్వమును అనుభవించువాడును

889. సుఖదః : భక్తులకు సంతోషము కలిగించువాడును

890. నైకజః : ధర్మసంరక్షణార్థము వివిధరూపములలో పలుమార్లు అవతరించువాడును

891. అగ్రజః : సృష్టి ప్రారంభమునకు ముందే ఆవిర్భవించినవాడును

892. అనిర్విణ్ణః : పొందదలచినదిగాని, పొందనిదిగాని లేనివాడుకావున నిరాశనెఱుగనివాడును

893. సదామర్షీ : భక్తుల దోషములను సర్వదా క్షమించుచుండు స్వభావము కలవాడును

894. లోకాధిష్ఠానం : ప్రపంచమంతటికిని ఆధారభూతుడైనవాడును

895. అద్భుతః : అందరకు ఆశ్చర్యము కలిగించు స్వరూపము, శక్తి సామర్థ్యములు, క్రియాకలాపములు కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

సనాత్ సనాతనతమః కపిలః కపి రవ్యయః,
స్వస్తిదః స్వస్తికృత్ స్వస్తి స్వస్తిభుక్ స్వస్తి దక్షిణః. 96

896. సనాత్ : తన అస్తిత్వమునకు ఆది యనునది లేనివాడును

897. సనాతన తమః : సృష్టికర్తకు కూడ పూర్వమందున్న వాడును

898. కపిలః : గోరోజనమువంటి రంగు కలవాడును

899. కపిః : కిరణముల ద్వారా జలమును గ్రహించు సూర్యుడును

900. అవ్యయః : ప్రళయకాలమందు లోకములన్నిటికి విశ్రమస్థాన మగు వాడును

901. స్వస్తిదః : పరమ భక్తులకు సర్వశ్రేయములు చేకూర్చువాడును

902. స్వస్తికృత్ : భక్తిదూరగుల శ్రేయమును హరించువాడును

903. స్వస్తి : సర్వమంగళ స్వరూపుడును

904. స్వస్తిభుక్ : భక్తులు అనుభవించు ఆనందము తనదిగా భావించు వాడును

905. స్వస్తి దక్షిణః : స్మరణ మాత్రముననే సర్వశుభములు సమకూర్చు వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అరౌద్రః కుండలీ చక్రీ విక్ర మ్యూర్జితశాసనః,
శబ్దాతిగః శబ్దసహః శిశిరః శర్వరీకరః. 97

906. అరౌద్రః : ఉద్రేకపూరితమైన రాగముగాని, భయంకరమైన కోపము గాని, భీకర కర్మాచరణముగాని లేనివాడును

907. కుండలీ : మకరకుండలములతో భాసించువాడును

908. చక్రీ : సుదర్శనమనుచక్రమును సర్వదా ధరించియుండువాడును

909. విక్రమీ : గరుడవాహనుడై పయనించువాడును

910. ఊర్జిత శాసనః : ఉల్లంఘించుటకువీలులేని శ్రుతి స్మృతి రూప శాసనములు కలవాడును

911. శబ్దాతిగః : వాగ్రూపమున వివరింపరానివాడును

912. శబ్దసహః : ప్రేమతో, తన నామము నెవ రేవిధముగ ఉచ్చరించినను తప్పుపట్టు కొననివాడును

913. శిశిరః : సంసారదుఃఖసంతప్తులకు శాంతి చేకూర్చువాడును

914. శర్వరీకరః : జ్ఞానులకు అసత్ పదార్థము, అజ్ఞానులకు సత్ పదార్థము కనబడనీయుని వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అక్రూరః పేశలో దక్షో దక్షిణః క్షమిణాం వరః,
విద్వత్తమో వీతభయః పుణ్యశ్రవణ కీర్తనః. 98

915. అక్రూరః : క్రూరత్వమునకు తనలో తావు లేనివాడును

916. పేశలః : మృదువైన మనో వాక్కాయ కర్మలు కలవాడును

917. దక్షః : భక్తుల మొఱలాలకించి వెంటనే వారిని అదుకొనువాడును

918. దక్షిణః : అమితమైన ఔదార్యముతో ప్రతిఫలము నొసగువాడును

919. క్షమిణాం వరః : అధర్మపరులపట్లకూడ అమితమైన సహనము చూపువాడును

920. విద్వత్తమః : సర్వజ్ఞత్వముతో సర్వదా వ్యవహరించుచుండువాడును

921. వీతభయః : ముక్తజీవుడుగా సంసారరూపభయము లేనివాడును

922. పుణ్యశ్రవణ కీర్తనః : తన దివ్య నామములు స్మరించుచుండువారికి, తన లీలావిశేషములు వినుచుండువారికి, పవిత్రత చేకూర్చువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఉత్తారణో దుష్కృతిహా పుణ్యో దుఃస్వప్ననాశనః,
వీరహా రక్షణః సంతో జీవనః పర్యవస్థితః. 99

923. ఉత్తారణః : సంసారసాగరము నుండి ప్రాణులను వెలికితీయువాడును

924. దుష్కృతిహా : సాధకులలోని వాసనారూపమైన పాపకృత్యములను నిర్మూలించువాడును

925. పుణ్యః : ప్రాణులకు పవిత్రత చేకూర్చువాడును

926. దుఃస్వప్న నాశనః : ఆశ్రితులకు, అనిత్యమగు సంసారముపట్ల మమకారము లేకుండ చేయువాడును

వీరహా : ప్రాణులకు ముముక్షుత్వము కలిగించి, వారి మనసు వివిధ ˙ార్గముల పోకుండ చూచువాడును

సత్త్వగుణము ద్వారా ముల్లోకములను సంరక్షించుకొను

929. సంతః : పరమ పవిత్రులు జ్ఞానులు సన్మార్గవర్తనులు అయిన ప్రాణుల రూపమున నుండువాడును

930. జీవనః : సర్వభూతముల యందు ప్రాణశక్తిగా ఉండువాడును

931. పర్యవస్థితః : సర్వత్రా సర్వభూతముల యందు వ్యాపించియుండు వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అనంతరూపో (అ)నంతశ్రీర్ జితమన్యుర్ భయాపహః,
చతురశ్రో గభీరాత్మా విదిశో వ్యాదిశో దిశః. 100

932. అనంతరూపః : అంతులేనన్ని మూర్తులుగ విశ్వమంతటా గోచరించు వాడును

933. అనంతశ్రీః : ఇచ్ఛాశక్తి క్రియాశక్తి, జ్ఞానశక్తి అనునవి అమితముగా కలవాడును

934. జితమన్యుః : తీఱని కోరికలు లేనివాడుకావున కోపమనునది యెఱుగని వాడును

935. భయాపహః : భక్తులకు సంసారభయము పోగొట్టువాడును

936. చతురశ్రః : కర్మఫలమును పంచుటలో సర్వప్రాణులను సమదృష్టితో చూచుకొనువాడును

937. గభీరాత్మా : గ్రహింపరాని స్వభావము కలవాడును

938. విదిశః : ఎవరి కర్మకు తగిన ఫలమును వారికి పంచి యిచ్చుటలో ప్రత్యేకత కలవాడును

939. వ్యాదిశః : బ్రహ్మాదులను కూడ, వారి అర్హతలు గమనించి ఆజ్ఞాపించు వాడును

940. దిశః : శ్రుతుల రూపమున మానవులకు ఆత్మజ్ఞానము ప్రసాదించు వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

అనాదిర్ భూర్భువో లక్ష్మీః సువీరో రుచిరాంగదః,
జననో జనజన్మాదిర్ భీమో భీమపరాక్రమః. 101

941. అనాదిః : తన ఆవిర్భావమునకు ఆధారమేద్దియు లేనివాడును

942. భూర్భువః : సర్వభూతములకు ఆధారమైన భూమికి ఆధారమైన వాడును

943. లక్ష్మీః : ఆత్మవిద్యా స్వరూపుడును

944. సువీరః : మహిమాసమన్వితములైన వివిధ మార్గముల చరించు వాడును

945. రుచిరాంగదః : దేబ్బతిని మెఱుగని భుజకీర్తులు కలవాడును

946. జననః : సర్వప్రాణులను సృజించువాడును

947. జనజన్మాదిః : చరాచరము లన్నిటిలోను ప్రప్రథమముగా ఆవిర్భవించిన వాడును

948. భీమః : ధర్మాతిక్రమణము సలుపువారికి భయహేతువగువాడును

949. భీమపరాక్రమః : విరోధులకు భయముగొలుపు పరాక్రమము కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను].*

ఆధారనిలయో (అ)ధాతా పుష్పహాసః ప్రజాగరః,
ఊర్ధ్వగః సత్పథాచారః ప్రాణదః ప్రణవః పణః. 102

950. ఆధారనిలయః : సృష్టికి ఆధారభూతమైన పృథివ్యాది పంచమహాభూతములకు [1] ఆధారమైనవాడును

951. అధాతా : తన్ను ఆదుకొనవలసినవారు ఎవరును లేనివాడును

952. పుష్పహాసః : పువ్వువలె ప్రపంచరూపమున వికసించినవాడును

953. ప్రజాగరః : సర్వవేళలా, జ్ఞానరూపమైన మెలకువగలిగియుండువాడును

954. ఊర్ధ్వగః : తన సాధనయందు క్షణక్షణము పైపైకి పోవుచుండువాడును

955. సత్పథాచారః : సత్పురుషులు చూపిన మార్గమున పోవువాడును

956. ప్రాణదః : ఇతరుల శ్రేయముకొఱకు తనప్రాణమును సైతము సమర్పించుకొనువాడును

957. ప్రణవః : సర్వప్రాణులను తనకు పాదాక్రాంతులగునట్లు చేసుకొనువాడును

958. పణః : ప్రపంచ వ్యవహారములన్నిటిని యథాక్రమముగ నిర్వహించువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ప్రమాణం ప్రాణనిలయః ప్రాణభృత్ ప్రాణజీవనః,
తత్త్వం తత్త్వవి దేకాత్మా జన్మమృత్యుజరాతిగః. 103

959. ప్రమాణం : తన అస్తిత్వమును నిరూపించు వేదములరూపమున నుండు వాడును

[1] పృథ్వి, జలము, తేజము, వాయువు, ఆకాశము అనువాటికి.

960. ప్రాణనిలయః : సర్వప్రాణులకు చరమనివాసస్థానమగువాడును

961. ప్రాణభృత్ : సర్వప్రాణులను పెంచిపోషించువాడును

962. ప్రాణజీవనః : ప్రాణమున కాధారమైన వాయువులకు పరమాశ్రయుడైన వాడును

963. తత్త్వం : జీవాత్మ - పరమాత్మల అభేదజ్ఞానమును

964. తత్త్వవిత్ : స్వ స్వరూపజ్ఞానము కలవాడును

965. ఏకాత్మా : సర్వభూతములలో ఉన్నదియు తానొక్కడే అయినవాడును

966. జన్మమృత్యు జరాతిగః : పుట్టుట, పెరుగుట, కృశించుట, నశించుట అను అవస్థలకు అతీతుడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

భూర్భువః స్వస్తరుస్ తారః సవితా ప్రపితామహః,
యజ్ఞో యజ్ఞపతిర్ యజ్వా యజ్ఞాంగో యజ్ఞవాహనః. 104

967. భూర్ భువః స్వస్ తరుః : ముల్లోకముల రూపమున విస్తరించిన సంసార వృక్షమైనవాడును

968. తారః : భక్తి విశ్వాసములు కలవారిని సంసారసాగరమునుండి ఒడ్డుకు చేర్చువాడును

969. సవితా : ముల్లోకములకు తండ్రియును

970. ప్రపితామహః : సృష్టికర్తను సృష్టించినవాడును

971. యజ్ఞః : విశ్వశ్రేయమునకు సర్వార్పణబుద్ధితో చేయబడు కర్మయును

972. యజ్ఞపతిః : యజ్ఞాధిష్ఠాన దేవతయును

973. యజ్వా : యజ్ఞ నిర్వాహకుడును

974. యజ్ఞాంగః : యజ్ఞమున ఉపయోగింపబడు వేదమంత్రములు, యూపము, అగ్ని, దర్భలు, ఆజ్యము, హవిస్సు ఇత్యాదులు తన రూపములే అయినవాడును

975. యజ్ఞవాహనః : వేదచోదిత విధానమున జరుగు యజ్ఞములు ఫలప్రదమగునట్లు చూచువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

యజ్ఞభృద్ యజ్ఞకృద్ యజ్ఞీ యజ్ఞభుగ్ యజ్ఞసాధనః,
యజ్ఞాంతకృద్ యజ్ఞగుహ్య మన్న మన్నాద ఏవ చ. 105

976. యజ్ఞభృత్ : ప్రపంచక్షేమమునకు, నిస్స్వార్థబుద్ధితో చేయబడు సత్కర్మలన్నిటిని సంరక్షించు చుండువాడును

977. యజ్ఞకృత్ : సృష్టి - సంహారము అను మహా యజ్ఞములను నిర్వహించు చుండువాడును

978. యజ్ఞీ : సర్వవిధ యజ్ఞములందు ప్రధానముగ అర్చింపబడువాడును

979. యజ్ఞభుక్ : సర్వవిధ సత్కర్మలు తన పరముగనే చేయబడువాడును

980. యజ్ఞసాధనః : సత్కర్మలే తన్ను చేరుటకు సాధనములైనవాడును

981. యజ్ఞాంతకృత్ : సర్వవిధ సత్కర్మలకు తగిన ఫలము లొసగువాడును

982. యజ్ఞగుహ్యః : ఫలాసక్తిలేని సత్కర్మాచరణముద్వారా పొందనైన యథార్థజ్ఞానమగు వాడును

983. అన్నం : ఆధ్యాత్మికాహార రూపమున నుండువాడును

984. అన్నాదః : ఎల్లప్పుడు ఆత్మోన్నతికి అవసరమైన ఆధ్యాత్మికచింతన చేయుచుండువాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

ఆత్మయోనిః స్వయంజాతో వైఖానః సామగాయనః,
దేవకీనందనః స్రష్టా క్షితీశః పాపనాశనః. 106

985. ఆత్మయోనిః : తననుండియే [1] తను ఉద్భవించిన వాడును

986. స్వయంజాతః : తన ఆవిర్భావమునకు ఇతర సహాయ[2] మేదియు లేనివాడును

987. వైఖానః : హిరణ్యాక్షుని సంహరించుటకు ఆది వరాహ రూపమున భూమిని త్రవ్వినవాడును

988. సామగాయనః : ముక్తజీవుల రూపమున సామమంత్రములు గానము చేయుచుండువాడును

989. దేవకీనందనః : శ్రీకృష్ణుడుగా దేవకీదేవికి సంతోషము చేకూర్చిన వాడును

990. స్రష్టా : విశ్వ నిర్మాతయును

991. క్షితీశః : సర్వప్రపంచమును పోషించి పాలించి రక్షించి ఆనందించు చుండు వాడును

992. పాపనాశనః : తన్ను స్మరించుకొనువారి పాపములను భస్మీకరించు వాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

శంఖభృన్ నందకీ చక్రీ శార్‌ఙ్గధన్వా గదాధరః,
రథాంగపాణి రక్షోభ్యః సర్వప్రహరణాయుధః. 107

993. శంఖభృత్ : పాంచజన్య మను శంఖమును ధరించి యుండువాడును

[1] మట్టినుండి కుండవలె
[2] కుండ తయారగుటకు చక్రమువలె.

994. నందకీ : నందక మను ఖడ్గమును ధరించి యుండువాడును

995. చక్రీ : సుదర్శనమను చక్రమును ధరించియుండువాడును

996. శార్ఙ్గధన్వా : శార్ఙ్గమను ధనుస్సును ధరించి యుండువాడును

997. గదాధరః : కౌమోదకీ అను గదను ధరించియుండువాడును

998. రథాంగపాణిః : 'ఉపాధులు' అను రథముల పగ్గములను తన చేతులలో ఉంచుకున్నవాడును

999. అక్షోభ్యః : ఎట్టి పరిస్థితియందును కలవరపడనట్టి వాడును

1000. సర్వప్రహరణాయుధః : ఎట్టి శత్రువునైనను యెదుర్కొనుటకు తగిన సర్వవిధాయుధములు కలవాడును

*[అగు శ్రీమన్నారాయణునకు శిరసా నమస్కరించుచున్నాను]*

శ్రీ సర్వప్రహరణాయుధః ఓమ్ నమః ఇతి : ఎట్టి శత్రువునైనను యెదుర్కొనుటకు తగిన సర్వవిధాయుధములు కల శ్రీమన్నారాయణునకు పునః పునః ప్రణామము లర్పించుకొనుచున్నాను.

వనమాలీ గదీ శార్ఙ్గీ శంఖీ చక్రీ చ నందకీ,
శ్రీమన్నారాయణో విష్ణుర్ వాసుదేవో (అ)భిరక్షతు. 108

వనమాలను, గదను, శార్ఙ్గమును, శంఖమును, చక్రమును, నందకమును ధరించియుండువాడును, శ్రీ మహావిష్ణువు, వాసుదేవుడు అని పేర్కొనబడువాడును అగు శ్రీమన్నారాయణుడు మాకు అభయము నొసగి రక్షించుగాక.

ఓమ్ శాంతిః శాంతిః శాంతిః

* * *